thechurakalu@gmail.com
www.churakalu.com
editor@churakalu.com

RNI. NO. TEL TEL/2006/16536
Postal Regd. No. H/KAR/90/06-08

# చురకలు

సాయంకాల దినపత్రిక

Published from Karimnagar, Hyderabad, Adilabad, Warangal

సంపుటి - 20 సంచిక - 282 | కరీంనగర్ శుక్రవారం, 19 డిసెంబర్ 2025 | ఎడిటర్ - మొహ్మద్ ఇమ్రాన్ | పేజీలు - 12 + 8 జిల్లా అనుబంధం | వెల - 1.00

## ఆస్ట్రేలియా విద్యార్థి వీసా నిబంధనలు కఠినతరం

న్యూఢిల్లీ : వివిధ దేశాల్లో విదేశీ విద్యార్థులకు నిర్దేశించిన నిబంధనల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ఆయా దేశాల్లో వివిధ విశ్వవిద్యాలయాల క్యాంప్‌సల ఎంపికను ఈ మార్పులు ప్రభావితం చేస్తాయి. ఈ మధ్య కాలంలో ఆస్ట్రేలియాను ఎంపిక చేసుకొనే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. 2004లో 1,18,109 మంది విద్యార్థులు ఆస్ట్రేలియాలోని పలు విశ్వవిద్యాలయాలను ఎంపిక చేసుకొన్నారు. తమ విద్యార్థి వీసా నిబంధనల్లో పేర్కొనదగ్గ మార్పులను చేయనున్నట్లు గత ఏడాది ఆస్ట్రేలియా ప్రకటించింది. ఇప్పటి వరకూ ఆ దేశానికి వెళ్లే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి లేదు. తాజాగా పరిమితి విధించాలని నిర్ణయించినట్లు సమాచారం.



## ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలి...

### కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలి: కేటీఆర్

భువనగిరి: 'సర్పంచి ఫలితాలు స్ఫూర్తి కావాలి. ఎన్నిక ఏదైనా కారు గుర్తు గెలవాలి. పార్టీ శ్రేణులు మనస్పర్థలు వీడి.. సంఘటితంగా పని చేయాలి. కేసీఆర్‌ను సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేయాలి. అందుకు అందరం కంకణ బద్దులు కావాలి" అని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యానివాహక అధ్యక్షుడు కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన భారత రాష్ట్ర సమితి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జనవరిలో కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక దురాగతాలకు పాల్పడిందని, అయినా చెప్పుకోదగ్గ స్థానాల్లో గెలవలేకపోయారని విమర్శించారు. యాదాద్రి జిల్లాలో వచ్చిన ఫలితాల స్ఫూర్తితో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరు నిలిచినా.. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రేవంత్ సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి సర్పంచ్‌లను వేధింపులకు గురిచేసినా.. అక్రమంగా తొలగించినా.. వారి తరపున న్యాయపోరాటం చేయడానికి జిల్లా కేంద్రాలలో లీగల్ సెల్ ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కర్నే ప్రభాకర్ బూడిద బిక్షమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కొత్త సర్పంచులతో సీఎం మీటింగ్

### ఈ నెల 22 తర్వాత ఆత్మీయ సమ్మేళనానికి ప్లాన్

### కాంగ్రెస్ మద్దతుతో గెలిచినోళ్ల జాబితా రెడీ చేయాలని ఎమ్మెల్యేలకు ఆదేశాలు

హైదరాబాద్ : కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచులతో భారీ మీటింగ్ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. నిన్నటితో పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఈ నెల 22న సర్పంచుల ప్రమాణ స్వీకారం ఉంటుంది. ఆ వెంటనే హైదరాబాద్ వేదికగా సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. ఈ క్రమంలో నియోజకవర్గాల వారీగా కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచుల జాబితాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం నుంచి ఆదేశాలు వెళ్లినట్టు తెలుస్తున్నది. సర్పంచులకు భరోసా కల్పించడంతో పాటు సర్కారు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం, సంస్థాగతంగా కాంగ్రెస్ క్యాడర్‌ను బలోపేతం చేయడం ఈ మీటింగ్ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తున్నది.

**జాబితాలు రెడీ చేస్తున్న ఎమ్మెల్యేలు..** సీఎం ఆదేశాలతో జిల్లా ఇన్-చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల వారీగా కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచుల లెక్క తీస్తున్నారు. చాలాచోట్ల కాంగ్రెస్ రెబల్స్ కూడా గెలుపొందారు. స్వతంత్రంగా బరిలోకి దిగి గెలిచిన పలువురు అభివృద్ధి కోణంలో ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. వీరిలో చాలామంది కాంగ్రెస్ రెబల్స్ కూడా ఉన్నారు. వీరితో పాటు వివిధ పార్టీల మద్దతుతో గెలిచి అధికార పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నవారూ ఉన్నారు. ఇలా పార్టీ మద్దతుతో గెలిచినవారితోపాటు కలిసివచ్చే సర్పంచుల పూర్తి వివరాలతో ఎమ్మెల్యేలు లిస్టులు రెడీ చేస్తున్నారు. ఈ జాబితాలు అందగానే వాటి ఆధారంగా హైదరాబాద్ మీటింగ్‌కు సర్పంచులందరికీ ఆహ్వానాలు పంపుతామని కాంగ్రెస్?ముఖ్య నేత ఒకరు తెలిపారు.



## రూ.15వేల కోట్ల విలువైన భూమి తెలంగాణ ప్రభుత్వానిదే: సుప్రీంకోర్టు కీలక తీర్పు

దిల్లీ: తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. రూ. 15వేల కోట్ల విలువ చేసే భూములకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూ వివాదం కొనసాగుతోంది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిపై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది.



## 2029లో కూడా ఇదే రిపీట్


### పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత ఫలితాలు : సీఎం రేవంత్

హైదరాబాద్ : తెలంగాణలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. ఈ భారీ విజయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాలు ప్రజాస్వామ్యానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన తరుణంలో ప్రజలు కాంగ్రెస్ పాలనపై పూర్తి నమ్మకాన్ని ఉంచారని ఈ తీర్పు స్పష్టం చేస్తోంది. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు పునరావృతమవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,702 పంచాయతీల్లో ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగాయి. మొత్తం ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 7,527 స్థానాలను కైవసం చేసుకోగా, మరో 808 చోట్ల పార్టీ రెబల్ అభ్యర్థులు గెలుపొందారు. వెరసి 8,335 పంచాయతీల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. అంటే సుమారు 66 శాతం గ్రామాల్లో అధికార పార్టీ మద్దతుదారులు విజేతలుగా నిలిచారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలే ఈ విజయానికి అసలు కారకులని ముఖ్యమంత్రి కొనియాడారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలైన భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. అయినప్పటికీ ఈ కూటమికి ప్రజల నుండి ఆశించిన ఆదరణ లభించలేదు. బీఆర్ఎస్ 3,511 స్థానాలకు పరిమితం కాగా, భాజపా కేవలం 710 చోట్ల మాత్రమే విజయం సాధించింది. మొత్తంగా ఈ కూటమి వాటా 33 శాతానికే పరిమితమైంది. ఇతర పార్టీలైన సీపీఐ, సీపీఎం సహా స్వతంత్రులు ఒక శాతం స్థానాలను గెలుచుకున్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగితే ఏకంగా 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా ఆధిక్యం ప్రదర్శించడం విశేషం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పేదల పట్ల చూపిస్తున్న నిబద్ధతే ఈ గెలుపునకు ప్రధాన కారణమని రేవంత్‌రెడ్డి వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే సూత్రాన్ని తాము పాటిస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రతిపక్షాలకు మాత్రం పరాజయాలు ఎదురవుతున్నా అహంకారం తగ్గలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా వారు ప్రజా తీర్పును గౌరవించి ప్రభుత్వ అభివృద్ధి పనులకు సహకరించాలని హితవు పలికారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ మొదటి ప్రాధాన్యత అని, పల్లె ప్రజలు ఇచ్చిన ఈ తీర్పుతో బాధ్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే 2029 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెండు బై మూడు (2/3) వంతుల మెజార్టీతో తిరిగి అధికారాన్ని చేపడుతుందని ముఖ్యమంత్రి జోస్యం చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడమే కష్టమని ఈ ఫలితాలు హెచ్చరిస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుత ఫలితాలను అద్భుతం అని అభివర్ణిస్తున్న విపక్ష నేతలు 2029లో కూడా ఇటువంటి అద్భుతాన్ని చూడటం ఖాయమని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి కొత్తగా ఎన్నికైన అభ్యర్థులు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని భరోసా ఇచ్చారు.

## అట్లుంటది మోదీ తోనీ...

### ట్రంప్ బెదిరింపుల మధ్య, బ్రిక్స్ బాధ్యతలు చేపట్టబోతున్న భారత్..

### అమెరికాకు నిద్రలేమి రాత్రులే..!









అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు, ప్రపంచ వాణిజ్యంపై పెరుగుతున్న ఒత్తిళ్ల మధ్య, బ్రిక్స్ అధ్యక్ష పదవి ఇప్పుడు భారతదేశానికి దక్కింది. బ్రెజిల్ నుండి భారతదేశానికి ఈ బాధ్యత బదిలీ అయ్యింది. ఇది కేవలం అధికారిక పరివర్తన మాత్రమే కాదు, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో బలమైన రాజకీయ, వ్యూహాత్మక సంకేతం కూడా. జనవరి 1న భారతదేశం అధికారికంగా బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపట్టనుంది. బ్రిక్స్ అధ్యక్ష పదవి బదిలీ చిహ్నాల ద్వారా బలమైన సందేశాన్ని అందించింది. 2024లో రష్యా నుండి అందుకున్న ఉక్కు సుత్తి తర్వాత, బ్రెజిల్ అమెజాన్ రెయిన్‌ఫారెస్ట్ నుండి రీసైకిల్ చేసిన కలపతో తయారు చేసిన సుత్తిని భారతదేశానికి బహూకరించింది. బ్రెజిల్‌కు చెందిన బ్రిక్స్ ప్రతినిధి మౌరిసియో లిరియో మాట్లాడుతూ, ఈ చిహ్నం స్థిరమైన అభివృద్ధి, భాగస్వామ్యాల బలం, భారతదేశ నాయకత్వంపై విశ్వాసాన్ని సూచిస్తుందని అన్నారు. డిసెంబర్ 11-12 తేదీలలో బ్రెసిలియాలో జరిగిన బ్రిక్స్ షెర్పాస్ సమావేశం, కేవలం ప్రతీకాత్మక అంశాలపై కాకుండా, నిర్దిష్ట పురోగతిని సమీక్షించడంపై దృష్టి సారించింది. 2025 వరకు బ్రెజిల్ అధ్యక్ష పదవిలో సాధించిన విజయాలను 11 సభ్య దేశాల ప్రతినిధులు సమీక్ష నిర్వహించారు. బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియెరా మాట్లాడుతూ, బ్రిక్స్ ఔచిత్యాన్ని ఇకపై కేవలం దౌత్య ప్రకటనల ద్వారా కొలవలేమని, సాధారణ ప్రజల జీవితాలపై దాని నిజమైన ప్రభావం ద్వారా ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ బృందం నిర్దిష్ట ఫలితాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. బ్రెజిల్ తన అధ్యక్ష పదవిలో బ్రిక్స్ స్థిరమైన అభివృద్ధి, సమ్మిళిత వృద్ధిపై దృష్టి సారించింది. జూలైలో జరిగిన రియో డి జనీరో సమ్మిట్‌లో మూడు కీలక కార్యక్రమాలపై ప్రధాన దృష్టి సారించారు. కృత్రిమ మేధస్సు కోసం పాలనా చట్రంపై ఒప్పందం, వాతావరణ మార్పులు, సామాజికంగా సంక్రమించే వ్యాధుల నిర్మూలనకు భాగస్వామ్య దేశాలు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. బ్రిక్స్ రంగానికి వ్యతిరేకంగా సుంకాల బెదిరింపుల మధ్య బ్రెజిల్ అధ్యక్ష పదవి వచ్చింది. ట్రంప్ యంత్రాంగం... డాలర్‌ను బలహీనపరుస్తోందని ఆరోపించింది. సభ్య దేశాలపై 100 శాతం వరకు సుంకాలను విధిస్తామని బెదిరించింది. భారతదేశం, బ్రెజిల్ రెండూ ట్రంప్ దూకుడు వాణిజ్య విధానాలకు లక్ష్యంగా ఉన్నాయి. ట్రంప్ రెండవ పదవీకాలం ప్రపంచ వాణిజ్యం, దౌత్యంలో అనిశ్చితిని పెంచిన సమయంలో భారతదేశ 2026 అధ్యక్ష పదవి ఇప్పుడు ప్రారంభమవుతుంది. భారతదేశం తన బ్రిక్స్ అధ్యక్ష పదవి వశ్యత, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వం వంటి ప్రధాన సూత్రాలపై ఆధారపడి ఉంటుందని సూచించింది. మరీ ముఖ్యంగా వాతావరణం మార్పులు, కృత్రిమ మేధస్సు, శాస్త్రీయ సహకారం, అభివృద్ధి ఆర్థిక సహాయం వంటి అంశాలపై భారతదేశం ఇప్పటికే ప్రారంభించిన చొరవలను ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. ఈ రంగాలలో భారతదేశం పాత్ర బ్రిక్స్‌కు మాత్రమే కాకుండా మారుతున్న అమెరికా విధానాల మధ్య ప్రపంచ సమతుల్యతను కాపాడుకోవడంలో కూడా కీలకమైనదిగా పరిగణించబడుతుంది. ట్రంప్ ఒత్తిడి, సుంకాల బెదిరింపుల మధ్య, బ్రిక్స్ అమెరికా వ్యతిరేక కూటమిగా ఎదగకుండా నిరోధించడం భారతదేశానికి అతిపెద్ద సవాలు. బహుపాక్షిక సహకారం, అభివృద్ధి, సంభాషణలకు సానుకూల ప్రత్యామ్నాయంగా సమూహాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కృషి చేస్తుంది. రాబోయే కాలం భారతదేశానికి దౌత్యపరమైన అగ్ని పరీక్షగా నిరూపించవచ్చు.

చురకలు






## పత్తి చేనులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు.. 30 మందికి గాయాలు

కెరమెరి: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ ఆర్టీసీ బస్సు పత్తిచేనులోకి దూసుకెళ్లింది. కెరమెరి మండలం పరందోలి వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో 30 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఆదిలాబాద్ వైపు వెళ్తుండగా పరందోలి ఘాట్ వద్ద బస్సు అదుపుతప్పి పత్తిచేనులోకి వెళ్లింది. గమనించిన స్థానికులు క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. ముగ్గురు మావోయిస్టుల మృతి



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మృతులను మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీకి చెందినవారిగా గుర్తించారు. మృతి చెందిన వారిలో మడ్వి జోగ, సోది బండి, నుప్పో భజ్జీ ఉన్నారు. ఎస్పీ కిరణ్ చవాన్ ఈ ఘటనను ధ్రువీకరించారు. గొల్లపల్లి ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే సమాచారం ఆధారంగా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. అటవీ పర్వత ప్రాంతాన్ని డీఆర్‌జీ సిబ్బంది చుట్టుముట్టారు. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు, అనేకమంది మావోయిస్టులు గాయపడినట్లు సమాచారం.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ నేడు రాష్ట్రానికి రాక




హైదరాబాద్, డిసెంబర్ 18: భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రేపు (డిసెంబర్ 19)న హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తారు. సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీశైలానికి బయలుదేరి వెళతారు. డిసెంబర్ 20న ఉదయం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా ఆరతి కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్శనలో హైదరాబాద్‌లోని చారిత్రక ప్రదేశాలైన గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం వంటివి కూడా సందర్శించే అవకాశం ఉంది. అనంతరం డిసెంబర్ 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ల (%దీూా%లు)తో సమావేశమై.. జ్ఞానేష్ కుమార్ ఎన్నికల ప్రక్రియపై మార్గదర్శకాలు, దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సమావేశం ఎన్నికల విధానాలను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని చెబుతున్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ సందర్శన రాష్ట్ర ఎన్నికల యంత్రాంగానికి మరింత ఊతమివ్వనుందని భావిస్తున్నారు.

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ టూర్ షెడ్యూల్:** డిసెంబర్ 19 (శుక్రవారం):మధ్యాహ్నం 12:00 గంటలకు హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం/సాయంత్రం: అధికారులతో సమావేశాలు లేదా విశ్రాంతి. సాయంత్రం: హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వెళ్తారు. రాత్రి: శ్రీశైలంలో బస. డిసెంబర్ 20 (శనివారం): ఉదయం ఆలయ దర్శన, మహా హారతి కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శిస్తారు. ఉదయం/మధ్యాహ్నం: శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు తిరిగి రాక. మధ్యాహ్నం/సాయంత్రం: హైదరాబాద్‌లో చారిత్రక ప్రదేశాల సందర్శన.. గోల్కొండ కోట, చార్మినార్, హుస్సేన్ సాగర్ లేక్, సాలార్ జంగ్ మ్యూజియం మొదలైనవి. డిసెంబర్ 21 (ఆదివారం):ఉదయం/మధ్యాహ్నం: హైదరాబాద్‌లో మిగిలిన చారిత్రక ప్రదేశాల సందర్శన సాయంత్రం: రవీంద్రభారతిలో తెలంగాణ బూత్ లెవల్ ఆఫీసర్ల (%దీూా%లు)తో ఇంటరాక్షన్. సాయంత్రం/రాత్రి: హైదరాబాద్ నుంచి ఢిల్లీకి పయనం

## హైటెన్షన్.. బీజేపీ, కాంగ్రెస్ కార్యాలయాల వద్ద భారీగా పోలీసులు

హైదరాబాద్ : జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును మోదీ ప్రభుత్వం మారుస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా బీజేపీ ఆఫీసుల ఎదుట భారీ ధర్నా చేపట్టాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది. అలాగే, నేషనల్ హెరాల్డ్ కేసు నేపథ్యంలో బీజేపీ ఆఫీసుల ఎదుట ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా ధర్నా నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నిర్ణయించారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బీజేపీ ఆఫీసుల వద్ద డీసీసీల నేతృత్వంలో ధర్నాలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో గాంధీ భవన్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలను బీజేపీ ప్రభుత్వం వేధిస్తోందని కాంగ్రెస్ అగ్రనేతలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ కేసులను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తప్పు పట్టిందని ప్రస్తావించారు. బీజేపీ చేసిన అరాచకాలపై డీసీసీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరపాలని మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ అనుబంధ సంఘాలు సీరియస్‌గా తీసుకొని ధర్నాను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయం ఎదుట భారీగా పోలీసులు మోహరించారు. బీజేపీ కార్యాలయాల ముట్టడికి కాంగ్రెస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ




నేపథ్యంలోనే బీజేపీ కార్యాలయాల ముట్టడికి కాంగ్రెస్ పిలుపునివ్వడంతో బీజేపీ శ్రేణులు కూడా అలర్ట్ అయ్యారు. ఇప్పటికే కాంగ్రెస్ ముట్టడిపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తమ కార్యాలయాలు ముట్టడిస్తామంటే ఊరుకునేది లేదని, ప్రతిఘటిస్తాం, తాటా తీస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేశారు. కార్యాలయాల ముట్టడులు, ధ్వంసం చేయడాలు మంచి సంస్కృతి కాదని మందలించారు. విచారణ సంస్థలకు, బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏం జరిగిందన్నది విచారణ సంస్థలు, కోర్టులు చూసుకుంటాయని స్పష్టం చేశారు. బీజేపీపై నెపం వేసి, రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ చూస్తోందని ధ్వజమెత్తారు రామచంద్రరావు.

## ఐ బొమ్మ రవికి మరోసారి పోలీస్ కస్టడీ.. కీలక అంశాలపై ఫోకస్

హైదరాబాద్, డిసెంబరు18 : ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మంది రవిని మరోసారి హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. ఈ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. నాలుగు కేసుల్లో 12 రోజుల పాటు కస్టడీకి అనుమతి ఇచ్చింది నాంపల్లి కోర్టు. ఈరోజు(గురువారం) నుంచి రవిని విచారించనున్నారు పోలీసులు. ఒక్కో కేసులో మూడు రోజుల పాటు విచారించాలని నాంపల్లి కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చంచల్‌గూడా జైల్లో ఉన్న రవిని ఈరోజు 10 గంటలకు కస్టడీలోకి తీసుకొనున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు. రవిని ఇప్పటికే 8 రోజులపాటు రెండుసార్లు కస్టడీలో విచారించారు సైబర్ క్రైమ్ పోలీసులు. రవిపై మొత్తం ఐదు కేసులు నమోదు చేశారు సైబర్ క్రైమ్ పోలీసులు.







## రోడ్డు దాటాలంటే భయం.. హైదరాబాద్-విజయవాడ హైవేపై నిత్యం ప్రమాదాలు

బైక్, కారు, బస్సు, రైలు, విమానం.. ఇలా ఏ ఎందులో ప్రయాణించినా ప్రమాదాలు తప్పడం లేదు. ఆఖరికి రోడ్డు దాటుతున్నా ఏదో ఒక వాహన రూపంలో మృత్యువు వెంటాడుతోంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి %బీఎం% 65పై వైద్య విద్యార్థి, ఇంజనీరింగ్ స్టూడెంట్, పాఠశాల పిల్లలు ఇలా నెల రోజుల వ్యవధిలో ఐదుగురు మృత్యువాత పడటమే ఇందుకు కారణం. ఏటా ఇదే పరిస్థితి. పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతుండగా వందల మందికి గాయాలు అవుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పరిష్కారం మార్గం చూపి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయడం లేదు. అసలు ఈ రహదారిపైనే ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి? రోడ్డు నిర్మాణంలో లోపమా? లేక సరైన నిర్వహణ లేకపోవడమా?

## తెలంగాణ విద్యుత్ రంగంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 18: తెలంగాణ విద్యుత్ రంగం ఆర్థికంగా సంక్షోభంలో ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గత, ప్రస్తుత ప్రభుత్వాల అప్పులు తడిసి మోపెడయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని రకాలుగా సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థల.. అప్పుల బాటలో, నష్టాల ఊబిలో పేరుకు పోయాయని.. వేలకోట్ల రూపాయల అప్పుల భారాన్ని మోయలేక నడ్డి విరుగుతోందని అన్నారు. విద్యుత్ సంస్థలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేసిందని.. రూ.30 వేల కోట్లకు పైగా అప్పు ఉందని చెప్పారని కేంద్రమంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కంపెనీకి 47 వేల కోట్ల రూపాయలు అప్పు ఉందన్నారు. విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోందని.. విద్యుత్ సంస్థల అప్పుల పరిస్థితి కూడా పెరుగుతోందని తెలిపారు. ఒకపూట వర్షాలు, గాలులు వస్తే హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోతుందన్నారు. కంపెనీలను ఆహ్వానిస్తున్న తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ లేకపోతే కంపెనీలు రావన్నారు. పాత బకాయిల విషయంలోనూ ఎటువంటి ఆలోచన చెయ్యడం లేదని విమర్శించారు. నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. గ్లోబల్ హబ్‌గా మారాలంటే విద్యుత్ చాలా కీలకమని చెప్పుకొచ్చారు. కొత్త డిస్కంల ఏర్పాటుపై కాకుండా.. విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలన్నారు. మనిషి మనుగడ, వ్యవస్థ మనుగడకు విద్యుత్ అత్యంత కీలకమని చెప్పుకొచ్చారు. విద్యుత్ ప్రాథమిక అవసరంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. 74 శాతం విద్యుత్ థర్మల్‌తోనే జరుగుతోందని అన్నారు. గతంలో ఏపీ, తెలంగాణలో విద్యుత్ కోతలు ఉండేవని గుర్తుచేశారు. మోదీ పీఎం కాకముందే విద్యుత్ కోసం ఆందోళనలు జరిగాయన్నారు. ఇపుడు 24/7 విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. ఇప్పుడు వన్ నేషన్ - వన్ గ్రిడ్‌తో అనుసంధానం జరిగిందని చెప్పారు. తెలంగాణలో విద్యుత్ కేబుల్స్ వ్యవస్థ బలోపేతం కోసం కొత్త టెక్నాలజీ అందించామన్నారు. కేంద్రం తెలంగాణాకు అనేక రకాలుగా సహకారం అందించిందని తెలిపారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 4 వేల మెగావాట్ల పవర్ జనరేషన్ చెయ్యాలని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. సింగరేణి కంపెనీ డీఎమ్ఎఫ్ కింద నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని కేంద్రమంత్రిపేర్కొన్నారు.

**ఎమ్మెల్యేల అనర్హత అంశంపై..** ఎమ్మెల్యేల విషయంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం దురదృష్టకరమని కేంద్రమంత్రి అన్నారు. ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇచ్చిన తీర్పును పునరాలోచన చేయాలని కోరారు. పార్టీలు మారినట్టు ఎమ్మెల్యేలు, పత్రికలు ప్రకటించాయని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేశారన్నారు. రాజ్యాంగంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గౌరవం లేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే పని చేస్తోందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గతం కంటే బీజేపీకి చాలా బలం పెరిగిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.

## నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు.. పోలీసులు అలర్ట్..




హైదరాబాద్, డిసెంబరు18 : హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు గుర్తుతెలియని వ్యక్తి పంపిన బాంబు బెదిరింపు మెయిల్ తీవ్ర కలకలం రేపింది. మధ్యాహ్నం 2 గంటలకు కోర్టు పేలిపోతుందని మెయిల్‌లో పేర్కొనడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, భద్రతా సిబ్బంది అలర్ట్ అయ్యి కోర్టు ప్రాంగణానికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని బాంబ్ స్క్వాడ్‌ను హుటాహుటిన అక్కడికి పంపించారు. న్యాయస్థానం చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు ప్రారంభించారు. భద్రతా చర్యలలో భాగంగా కోర్టు పరిసరాల్లో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను బయటకు తరలించారు. కోర్టు ప్రాంగణం మొత్తం ఖాళీ చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ఘటనతో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అనుమానాస్పద వస్తువుల కోసం ప్రతి మూలను పరిశీలిస్తూ బాంబ్ స్క్వాడ్ తనిఖీలు కొనసాగిస్తోంది. పోలీసు అధికారులు మెయిల్ పంపిన వ్యక్తి వివరాలు గుర్తించేందుకు సైబర్ నిపుణులతో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, భద్రతా చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇటీవల వరుసగా బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనలను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులు ఎవరు, ఎక్కడి నుంచి ఈ కాల్స్ , మెయిల్స్ పంపిస్తున్నారనే అంశాలపై సైబర్ నిపుణుల సహకారంతో సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఒకే తరహాలో వరుసగా జరుగుతున్న ఇలాంటి బెదిరింపు ఘటనలు ప్రజల్లో తీవ్ర భయాందోళనకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా న్యాయస్థానాలు, విమానాశ్రయాల వంటి కీలక ప్రాంతాలు లక్ష్యంగా మారడంతో భద్రతాపరమైన ఆందోళనలు మరింత పెరిగాయి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఏదైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తూ, ఇలాంటి బెదిరింపులకు చెక్ పెట్టేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పోలీసులు వెల్లడించారు.

## భాగ్యనగరంలో భారీ అగ్ని ప్రమాదం.. ఏమైందంటే..

హైదరాబాద్, డిసెంబరు18: లింగంపల్లిలో ఇవాళ (గురువారం) భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఓ నిర్మాణ సంస్థకు చెందిన కూలీలు ఏర్పాటు చేసుకున్న షెడ్‌లలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ ఘటనను గమనించిన వెంటనే స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందజేశారు. సమాచారం అందగానే ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు పోలీసులు సహాయక చర్యలు చేపట్టి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదం నేపథ్యంలో కూలీలు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు స్థానికులను ఘటన స్థలం నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## ఛీ మీరసలు మనుషులేనా.. గండిపేట చెరువులో పాడు పనికి యత్నం..

మనుషుల్లో స్వార్థం పెరిగిపోయింది. ప్రాణాలు నిలుపుతున్న ప్రకృతినే పాడు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దారుణమైన పనులకు తెగబడుతున్నారు. పట్టణాలలోని కొంతమంది చేస్తున్న పనులు చూస్తే ... 'వీళ్లసలు మనుషులేనా?' అనిపించకమానదు. పర్యావరణాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాట్లుగా ప్రవర్తిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటన ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. గండిపేట వాసుల దప్పిక తీరుస్తున్న గండిపేట్ చెరువులో ఓ వ్యక్తి సెప్టిక్ ట్యాంకర్ ద్వారా మలమూత్ర వ్యర్థాలను వదిలే ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు వాటర్ బోర్డు అధికారులు ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. నిన్న(బుధవారం) సింగరేణి కాలనీ, సైదాబాద్‌కి చెందిన శివ అనే వ్యక్తి గండిపేట్ చెరువులో సెప్టిక్ ట్యాంకర్ ద్వారా మలమూత్ర వ్యర్థాలను వదిలే ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు వాటర్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లారు. ఓ సెప్టిక్ ట్యాంకర్ హిమాయత్ నగర్ గ్రామంలోని ఎఫ్టీఎల్ పాయింట్ నెంబర్ 428 వద్ద ఉన్న ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్‌లో మలమూత్ర వ్యర్థాలను పోస్తూ కనిపించింది. పోలీసులు శివను పట్టుకుని విచారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# విలక్షణ నటుడు రంగనాథ్ - డిసెంబర్ 19. రంగనాథ్ వర్ధంతి



ఒక విలక్షణమైన నటునిగా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, కవిగా రచయితగా దర్శకుడిగా తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందారు రంగనాథ్ గా సుపరిచితులయిన తిరుమల సుందర శ్రీరంగనాథ్. అవకాశం చేతులోకి వచ్చి, సమయాను కూలంగా లేక రెండు సినిమాలలో హీరోగా నటించే అవకాశం కోల్పోవడం, రెండు చిత్రాలలో నటించిన ఇరువురు హీరోలుగా దూసుకు వెళ్ళిన సంఘటనలను రంగనాథ్ పలు సందరాలేలో వెల్లడించే వారు. రంగనాథ్ కుటుంబంలో ఎవరు సినీ నేపథ్యం ఉన్న వారు కారు. తాతగారి ఇంట్లో ఆయన పెరిగిన%అ %వాతావరణం ఆయనను కళాకారుడిగా మారేలా చేసింది. తాతగారి ఇంట్లో అందరూ గాయకులు కావడంతో రంగనాథ్ కూడా ఏదో ఒక కళలో రాణించాలి అనే భావించ గా, చిన్నతనంలో నాటకరంగం వైపు దృషి నిలిపి, అనేక నాటకాలలో వివిధ పాత్రలను వేసారు. అక్కడినుంచి సినీరంగం వైపు రావాలనే ఆకాంక్ష మొదలైంది. తల్లి ప్రోత్సాహం కూడా తోడైంది. రంగనాథ్ తల్లి జానకి గాయని కావాలనుకునే వారట. అదే టైమ్‌లో ఎస్.జానకి కూడా గాయని అయ్యారు. కొన్ని కారణాల వల్ల ఆవిడ కోరిక నెరవేరక పోవడంతో కొడుకు అయినా ఆర్టిస్టు కావాలనుకుంది. దక్షిణాది సినీ రాజధానిగా ఉన్న చెన్నై నగరంలో 1949లో టి.ఆర్.సుందరరాజన్, జానకీదేవి దంపతులకు జన్మించిన రంగనాథ్, 1969లో బుద్ధిమంతుడు సినిమాతో తొలిసారి వెండితెరపై కనిపించారు. చందన (1974) చిత్రంలో హీరోగా ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈయన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి డిగ్రీ చేశాడు. రైల్వేశాఖలో టికెట్ కలెక్టర్‌గా కొంతకాలం పనిచేశాడు. బాపు తీసిన అందాలరాముడులో రాముని వేషానికి అయాచితంగా , అనూహ్యంగా అవకాశం తలుపు తట్టింది. అదే సమయంలో గిరిబాబు ఆయనను హీరోగా పెట్టి సినిమా తీయాలని అనుకున్నారు. దానిలో నటిస్తున్న సమయాన హీరో అవకాశాలు తప్పిపోయాయి. రెండు సినిమాలు చేజారి పోయాయి. 'ఇద్దరూ ఇద్దరే'లో క ృష?ంరాజు, నటించి పైకొచ్చారు. 'భారతంలో అమ్మాయి'లో మురళీమోహన్ హీరోగా చేసి క్లిక్ అయ్యారని రంగనాథ్ పలు సందరాలేలో చెపుతుండే వారు. అలా 1969లో బుద్ధిమంతుడు సినిమాతో వెండితెరకు పరిచయమై సుమారు 300 సినిమాలలో నటించాడు. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా సినిమా ప్రేక్షకులను మెప్పించాడు. మొగుడ్స్ పెళ్లామ్స్ చిత్రానికి దర్శకత్వం వహించాడు. కొన్ని టీ.వీ.సీరియళ్లలో కూడా నటించాడు. ఎక్కువగా కుటుంబ కథా చిత్రాల్లో నటించటం ఆయనను మహిళ ప్రేక్షకులకు దగ్గర చేసింది. కానీ సినీ రంగంలో వచ్చిన మార్పులు కారణంగా కెరీర్ స్టార్టింగ్ లోనే ఒడిదుడుకులు వచ్చాయి. దీంతో మరో మార్గం లేక విలన్ గా మారారు. 'గువ్వల జంట' సినిమాతో తొలి సారిగా ప్రతి నాయక పాత్రలో అలరించారు. ఆ తరువాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గాను మెప్పించారు. వెండితెర మీదే కాదు.. బుల్లి తెర మీద కూడా తన నటనతో ఆకట్టుకున్నారు. రంగనాథ్ పౌరాణిక నేపథ్యంతో తెరకెక్కిన భాగవతం సీరియల్ తో పాటు, రాఘవేంద్రరావుగారి దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన శాంతినివాసం సీరియల్ లోనూ కీలక పాత్రలో నటించారు. రంగనాథ్ నటుడే కాదు మంచి కవి, రచయిత కూడా. వీరు రచించిన కవితా సుదర్శనం, అంతరంగ మథనం, ఈ చీకటి తొలగాలి, పదపరిమళం, అక్షర సాక్ష్యం, రంగనాథ్ కథలు, రంగనాథ్ నడత పుస్తకాలు అచ్చయ్యాయి. సినీరంగంతో అనుబందాన్ని కొనసాగిస్తున్న ఆయన అర్థాంతరంగా . డిసెంబరు 19, 2015 న హైదరాబాదు లోని తన స్వగ ృహంలో ఆత్మ హత్యకు పాల్పడి లోకాన్ని వదిలి వెళ్లారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

# భారతీయ గ్రంథాలు కీర్తి సంకేతాలు

## గ్రంథం సరస్వతి స్వరూపం - భాగ్య నగర పుస్తక మేళా సందరరేగా...



"అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక" అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంత మైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా ద ృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళ యితే, గ్రంధ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంధ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వ హించే ఆచారం కొనసాగుతున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషే యాలని భావించే వేదాలు మొదలుకుని, 2300ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్ధశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి', పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాధా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథానికి మ ృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర?య మవుతుంది. తాళపత్ర, బూర్జపత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి శిథిలా లైతే, తిరిగి ప్రతి లేఖనాలవుతాయి. మనిషి అజ్ఞానంతోనో , తెలియకో, విలువ స్వార్ధపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదు కదా. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంధాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందరరేగా ఆయన గురువైన ఆరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యాన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులైనాయి, చైనా, టిబెట్, ఆఫ్ఘనిస్టాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రౌతం లిఖితం కావడం మానవ సంస్క ృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మ ృతి గ్రంధాలు, భారతీయ కథా సాహిత్యం, గ్రంథ రూపం సంతరించుకున్నాక, ప్రపం చంలో ఏ జాతీ, ఏ దేశం, భారత దేశానికి సాటి రావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంధాలు నలంద, తక్షశిల తదితర విశ్వ విద్యాల యాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహుకష్టంతో కూడుకునేది. గురువుకు ప్రాధాన్యత ఉండడం వల్లే గురు: బ్రహ్మ, గురుర్విష? అన్న సూక్తి పుట్టుకొచ్చింది. దానిని ప్రసుతం గ్రంథానికి వర్తింప చేయవచ్చు. గ్రంథాలయం అందుబాటు వల్ల దూరవిద్యా విధానం కూడా అమలు లోనికి వచ్చింది. ముద్రణా యంత్రాల ఆధునీకరణ జరిగింది. మరీ ముఖ్యంగా డిజిటలైజేషన్ వల్ల ముద్రణ నాణ్యమైన, అందమైన ముద్రణలతో పాటుగా నేడు "ఈ గ్రంథాలు" ఉపయోగ పడుతున్నాయి. అయినా ముద్రిత గ్రంథ ఉపయోగం ఇంకా తగ్గు ముఖం పట్టలేదు. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్త ృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, స ృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మి కాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటేమిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథం లోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ముద్రణ వల్ల గ్రంథానికి విలువ ఏర్పడింది కనుక, డిమాండును బట్టి, వ్యాపారాత్మకత కారణంగా అధిక ధరల ప్రపంచం ఏర్పడుతున్నది. తొలి హైదరాబాద్ బుక్ ఫెయిర్ 1985లో హైదరాబాద్ లోని అశోక్ నగర్ సిటీ సెంట్రల్ లైబ్రరీలో జరిగింది. అనంతరం నిజాం కాలేజీ గ్రౌండ్స్, పబ్లిక్ గార్డెన్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కేశవ్ మెమోరియల్ హైస్కూల్ గ్రౌండ్స్ తదితర ప్రాంతాల్లో బుక్ ఫెయిర్లు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ కళా భారతి (ఎన్టీఆర్ గ్రౌండ్స్)లో పుస్తక ప్రదర్శన నిరంతరం కొనసాగుతోంది. ప్రతి ఏటా హైదరాబాద్? వాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే హైదరాబాద్ బుక్?ఫెయిర్ ఈ నెల 19 నుంచి అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఇందిరాపార్క్? సమీపంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 19 నుంచి 29 వరకు 38వ జాతీయ పుస్తక ప్రదర్శన జరగుతున్నది. 19న సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదగా ప్రారంభమవుతుందని బుక్ ఫెయిర్ సొసైటీ అధ్యక్షుడు కవి యాకూబ్ తెలిపారు. పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు కావాల్సిన పుస్తకాలు, రచయితలకూ, వారు అక్కడే ఉండి పుస్తకాలు అమ్ముకునే సదుపాయం గల ప్రత్యేక స్టాల్, రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 గంటల వరకు, శని, ఆదివారాలు, సెలవు రోజుల్లో సైతం బుక్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు. 300కు పైగా స్టాళ్లు, విభిన్న భాషల పుస్తకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక సమీక్షలు ఉంటాయి. బహు భాషలు, రచయితలు, గ్రంథాలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొక విజ్ఞాన విశ్వమే కదా. అందుకే చాలామందికి ప్రీతిపాత్రం గ్రంథాల జాతరా. దేవున్ని జారతలో కొలిచినట్లే, గ్రంథాలను పరమ పవిత్రంగా భావించే సంస్కృతి భారతీయులది. కొనే వారు, చదివే వారు, సంరంభాన్ని కన్నుల పండువగా తిలకించే వారు, కౌటుంబిక, స్నేహ, ప్రేమికుల, విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీ కారుల బ ృందాలు ఒక్క చోట కలిసి పండుగ చేసుకునే భాగ్యనగర పుస్తక మేళాకు వెళ్ళిన వారికి మరచిపోలేని అనుభూతులను మిగులు స్తుంది అనేది నూటికి నూరు పాళ్ళు నిజం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**




అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది.

ఈ మేరకు ఏపీ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. "చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ, సంస్కరణాత్మక పాలనకు సీఎం స్ఫూర్తిగా నిలుస్తున్నారు" అని లోకేశ్ పేర్కొన్నారు.

# ఇంట గెలిచాం కాబట్టే.. రచ్చ గెలుస్తున్నాం: వెంకయ్యనాయుడు



గుడివాడ: ఎవరి కర్తవ్యాన్ని వారు నిర్వర్తిస్తే మన దేశం మరింత ముందుకు వెళ్తుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఇప్పటికే గణనీయమైన అభివృద్ధిని సాధించిందని చెప్పారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. "ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత్ అని ఐఎంఎఫ్ నివేదిక ఇచ్చింది. అమెరికాలోని ప్రముఖ వైద్యుల్లో సగం మంది భారతీయులే. ఇంట గెలిచాం.. కాబట్టే రచ్చ గెలుస్తున్నాం. సవాళ్లను గుర్తించి ముందుకెళ్లాలి. సంపద, సంక్షేమం అందరికీ అందాలి. 18 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు.. వారిని ఆదుకోవాలి. ఆర్థికంగా, సామాజికంగా, దౌత్యపరంగా దేశం నూతన శకాన్ని ఆవిష్కరిస్తోంది. 9 ఏళ్ల క్రితం 15 శాతానికే పరిమితమైన డిజిటల్ వినియోగం.. నేడు 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంతో 48 శాతానికి చేరింది. విద్యార్థులు దీనిపై మరింత దృష్టిపెట్టాలి" అని వెంకయ్యనాయుడు అన్నారు.

# సీఎం చంద్రబాబుకి పురస్కారం రాష్ట్రానికి గర్వ కారణం: పవన్ కళ్యాణ్



అమరావతి: సీఎం చంద్రబాబుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుంది" అని పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీ ఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబును వరించింది.

మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల మంత్రులు, అధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ అవార్డు తనకు లభించడంపట్ల సహచర మంత్రులు, అధికారులు, కలెక్టర్ల సమష్టి కృషి అని సీఎం చంద్రబాబు అన్నారు.

# నకిలీ మద్యం కేసు.. జోగి రమేశ్ సోదరులకు దక్కని ఊరట

అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ సోదరులకు ఊరట దక్కలేదు. ఏ2 జగన్‌మోహన్‌రావు, ఏ18 జోగి రమేశ్, ఏ19 జోగి రాము బెయిల్ పిటిషన్లను విజయవాడలోని ఎక్సైజ్ కోర్టు తిరస్కరించింది. కొంతమంది నిందితులకు బెయిల్ మంజూరు చేసింది. నేటితో రిమాండ్ ముగియనుండటంతో జోగి రమేశ్, జోగి రాము సహా 13 మంది నిందితులను అధికారులు కోర్టుకు తీసుకొచ్చారు. ఈనెల 31 వరకు నిందితులకు న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది.






# రామ్మోహన్‌కు బర్త్ డే విషెస్ తెలిపిన ప్రధాని, సీఎం

అమరావతి : కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. విమానయాన రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరు చాలా బాగుందని ప్రశంసించారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పౌర విమానయాన రంగాన్ని సంస్కరించడానికి విస్తృతంగా కృషి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. రామ్మోహన్ దీర్ఘాయుష్షుతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**రామ్మోహన్‌కు సీఎం చంద్రబాబు బర్త్ డే విషెస్..** కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రామ్మోహన్‌కు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ఉండాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**రామ్మోహన్ మరిన్ని విజయాలు సాధించాలి: ల మంత్రి నారా లోకేశ్...** నా ప్రియమైన సోదరుడు, కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'మీ నిబద్ధత, పని తనం, మీ దృఢ సంకల్పాన్ని దగ్గరగా చూశాను.

మీరు భారతదేశ పౌర విమానయాన రంగాన్ని రూపొందిస్తున్న తీరు మాకు గర్వంగా ఉంది. మీకు మంచి ఆరోగ్యం, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను' అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# చురకలు


## సంపాదకీయం

## ఒకటి పక్కన 12 సున్నాలు.. మస్క్ ఆ డబ్బంతా ఏం చేస్తాడు?

చరిత్రలో ఏ సీఈఓకు లేనంత జీతం ప్యాకేజీతో ఎలాన్ మస్క్ రికార్డు పుస్తకాల్లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. టెస్లా వాటాదారుల సమావేశంలో.. మస్క్ కు $1 ట్రిలియన్ వేతన ప్యాకేజీని ఆమోదించారు. దీంతో ఎలాన్ మస్క్ సంపద టాపిక్ మరోసారి ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో మస్క్ ఇంత డబ్బును ఏమి చేస్తారు.. ఎలా ఖర్చు పెట్టుకుంటారనేది ఆసక్తిగా మారింది. అవును... ఇప్పటికే ఈ భూగ్రహంపై అత్యంత ధనవంతుడిగా నిలిచిన ఎలాన్ మస్క్ కు ఒకటి పక్కన 12 సున్నాలు పెడితే ఎంతవుతుందో అంత డబ్బుతో ఏమి చేస్తాడు, ఎలా ఖర్చు పెడతాడు అనేది ఇప్పుడు నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఆ డబ్బుతో ఈ ప్రపంచ అకలిని అంతం చేయవచ్చు. అయితే ఎలాన్ మస్క్ డబ్బు ఖర్చు చేసే విషయంలో రెండు రకాల వెర్షన్స్ వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా... మస్క్ చాలా సింపుల్ లైఫ్ అనుభవిస్తారాని, ఉన్నవాటితో సర్దుకుపోతారే తప్ప భారీ లగ్జరీని పెద్దగా ప్రిఫర్ చేయడని చెబుతుంటారు కొంతమంది. మరోవైపు పలు అంతర్జాతీయ మీడియాల్లో వచ్చిన కథనాల్లో.. మస్క్ దగ్గర అద్భుతమైన లగ్జరీ లైఫ్ కి సంబంధించిన సౌకర్యాలు ఉన్నాయని చెబుతారు. అయితే వాటిలో కొన్నింటిపై అధికారిక ధృవీకరణ రాని పరిస్థితి. ఎలాన్ మస్క్ అసలు బిలియనీర్లా జీవించడు సరికదా.. కొన్ని సార్లు దారిద్ర్యరేఖకు దిగువన కూడా జీవిస్తుంటాడంటూ అతని మాజీ పార్టనర్ గ్రిమ్స్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. 2022లో వానిటీ ఫెయిర్ లో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. ఇదే సమయంలో. ఆమె ఎటువంటి భద్రా లేకుండా $40,000 ఇంటిలో నివసించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు! మరోవైపు మస్క్ లో ఉన్న ఈ జాగ్రత్త, పొదుపు చర్యలు, కాస్త పిసినారితనాన్ని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గుర్తించారని.. అందుకే ఆయనకు అత్యంత ప్రతిష్టాత్మకమైన డిపార్ట్ మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) విభాగ నాయకత్వ బాధ్యతలు అప్పగించి ఉంటారని చెబుతారు. ఇదే సమయంలో... తనకు డబ్బుపై ఉన్న వ్యామోహం, అవసరం గురించి గతంలో మస్క్ చేసిన ట్వీట్ ను పలువురు ఈ సందర్భంగా కోట్ చేస్తున్నారు. ఇందులో భాగంగా.... తనకు డబ్బు అవసరం లేదని.. తనను తాను అంగారక గ్రహం, భూమికి అంకితం చేసుకుంటున్నానని.. ఆస్తిపాస్తులు మిమ్మల్ని బరువుగా చేస్తాయని ఎలాన్ మస్క్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

**నాణానికి మరో వైపు!:** పైన చెప్పుకున్న పొదుపు, జాగ్రత్త, సింపుల్ సిటీ, పిసినారి అనే వెర్షన్స్ అలా ఉంటే... మరోవైపు మస్క్ దగ్గర అత్యంత విలువైన ఆస్తులతో పాటు లగ్జరీ సౌకర్యాలు ఉన్నాయని చెబుతుంటారు. ఇందులో భాగంగా... తన 11 మంది పిల్లలు, ముగ్గురు మాజీ భాగస్వాములను ఉంచడానికి టెక్సాస్ లో 14,400 చదరపు అడుగుల కాంపౌండ్ ను $35 మిలియన్లకు ట్రంప్ రహస్యంగా కొనుగోలు చేసినట్లు చెబుతుంటారు. ఇదే సమయంలో... అతని వద్ద జలాంతర్గామిగా మారగల ఒక కారు కూడా ఉందని.. పది లక్షల డాలర్ల విలువైన అనేక గల్ఫ్ స్ట్రీమ్ మోడల్ లతో సహా ప్రైవేట్ జెట్ కలక్షన్ కూడా ఉందని అంతర్జాతీయ మీడియాలో కథనాలొచ్చాయి! వీటితో పాటు ఆయన వద్ద ఉన్న వాహనాల్లో 20వ శతాబ్దపు తొలి భారీ ఉత్పత్తి ఫోర్డ్ మోడల్ టీ కూడా ఉందని.. దీంతోపాటు 1967 జాగ్వార్ ఈ-టైప్ రోడ్ స్టర్, మొదటి టెస్లా మోడల్ టెస్లా రోడ్ స్టర్ కూడా ఉన్నాయని అంటారు. వీటిలో.. అత్యంత ప్రత్యేకమైన వాటిలో.. 1977 జేమ్స్ బాండ్ చిత్రం 'ది స్పై హూ లవ్డ్ మీ'లో ప్రదర్శించబడిన 1976 మోడల్ లోటస్ ఎస్ప్రిట్ ఒకటని అంటారు. ఈ సినిమాలో వెట్ నెల్లీ అనే మారుపేరుతో ఉన్న ఈ కారు జలాంతర్గామిగా రూపాంతరం చెందగలదు. మస్క్ ఈ కారును వేలంలో దాదాపు %వి%1 మిలియన్లకు కొనుగోలు చేసినట్లు చెబుతారు!

## అమరజీవి ఆత్మార్పణ... ఆంధ్ర రాష్ట్ర అవతరణ 1952 డిసెంబర్ 19...ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు గురించి ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటించిన దినం




ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు విషయం ప్రస్తావనకు వస్తే, అమరజీవిగా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష గుర్తుకు రాక మానదు. 1952 డిసెంబర్ 19న భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు గురించి పార్లమెంట్ లో ప్రకటన చేశారు. ఈ విషయం గురించి మననం చేసు కోవాలంటే పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం అనివార్యం. మహాత్మా గాంధీ వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలి, జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. ఆ లేఖకు శ్రీరాములు స్పందిస్తూ, ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది అని ఒక తీర్మానం కూడా ఆ సందరరేగా ఆమోదించ బడింది. ఆయన దీక్షను చేపట్టాక, విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు...1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగంలోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. శ్రీరాములు ఒక సందరరేలో.. "నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు" అన్నారని (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952)లో పేర్కొన బడింది. ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 11 జిల్లాలు, బళ్ళారి జిల్లాలోని 3 తాలూకాలు ఇందులో భాగంగా ఉంటాయని ప్రకటించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృషా?, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలతో పాటు, బళ్ళారి జిల్లాలోని రాయదుర్గం, ఆదోని, ఆలూరు తాలుకాలను కలుపుకుని 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. బళ్ళారి జిల్లాలోని బళ్ళారి తాలూకాను ఎల్.ఎస్ మిశ్రా సంఘం నివేదిక ననుసరించి మైసూరు రాష్ట్రంలో కలిపేసారు. 1937 నాటి శ్రీబాగ్ ఒడంబడిక ననుసరించి కొత్త రాష్ట్రానికి కర్నూలు ముఖ్యపట్టణం అయింది. టంగుటూరి ప్రకాశం ముఖ్యమంత్రి అయ్యారు. సి.ఎం. త్రివేది గవర్నరు అయ్యారు. నెహ్రూ చేతుల మీదుగా జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో ఆంధ్రుల చిరకాల స్వప్నం ఫలించింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

## నాటక రంగానికి సర్వస్వం ధార వోసిన వనారస గోవిందరావు - డిసెంబర్ 19 నాటక రంగ పితామహుని వర్ధంతి

తెలుగు నాటకరంగ ఘనత ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పే దిశగా అనేకమంది నటులు నాటకాలను ప్రదర్శించారు, నాటక సంస్థలను పోషించారు. అయితే పలు నాటక సంస్థలను స్థాపించి, కుటుంబాల సహితంగా ప్రదర్శనలు ఇచ్చి, నటులను ప్రోత్సహించి, ఇప్పటికీ నాటకాలకు ఆదరణ కొనసాగ డానికి కారణ భూతులై, నాటకాలే జీవిత పరమార్థం గా భావించి, అందుకు కృషి సల్పిన వనారస గోవిందరావుకు అకుంఠిత దీక్ష, అంకిత భావం కారణం. మనోవినోదిని, సురభి, ఆంధ్ర నాటక పరిషత్తు సంస్థలను స్థాపించి, ఆంధ్ర నాటక కళోద్ధారక బిరుదు నొంది, నాటక రంగ పితామహునిగా చరిత్రలో చిర స్థాయిగా నిలిచి పోయారు గోవింద రావు. గోవిందరావు 1867లో గంపరామన్న, పకీరమ్మ దంపతులకు జన్మించారు. అయన పెంపుడు తలిదండ్రులు సుంకమ్మ, వెంకోజీరావులు. గోవిందరావు అసలు పేరు పకీరప్ప. పెంపుడు తలిదండ్రులు పెట్టిన పేరు గోవిందప్ప. అదే గోవిందరావుగా మారింది. వెంకప్ప, గోవిందప్పకు, సంగీత, గాత్ర, పాట ఫిడేలు వాయించుట నేర్పుతు, చెన్నపురి, బొంబాయి, హైదరాబాదు మొదలగు పట్టణములకు తీసుకొనిపోయి నాటకములను చూపించే వాడు. చెన్న పురిలో అరవ నాటకములు, సారంగధర, వస్త్రాప హరణం, భువనేంద్ర సభ చూశారు. ఒక రోజున ఎవరికి చెప్పక నంద్యాల పారిపోయి, తాను తల్లిదండ్రులు లేని వాడనియు బీదవాడనియు జెప్పి అక్కడ జ్యోతి సుబ్బయ్యగారి నాటక సంఘములో పనిచేయుటకు చేరాడు. వారి దగ్గిర పాటలు తదితరాలు చాటుగా నేర్చుకొని, హరిశ్చంద్రలో విశ్వామిత్రుని పాత్ర నేర్చుకొని వేశాడు. సురభి గ్రామంలో కీచక వధ ప్రదర్శిస్తే, అందులో గోవిందరావు నకులుడి పాత్ర ధరించారు. 1895 లో సురభి గ్రామంలో రామి రెడ్డి చెన్నా రెడ్డి యింట్లో వివాహములు సంధరరేగా, వీధి నాటకం ఆడేందుకు, తన వారికి నేర్పించి తాను సేకరించిన పాటలు నేర్పి తెచ్చిన పరికరముల నుపయోగించి, చెన్నా రెడ్డి ఇంట్లోని చీరలు, దుస్తులు నగల సహా యముతో కీచక వధ ప్రదర్శించారు. తరువాత 'శ్రీ శారదా మనో వినోదినీ సభ' అనే నాటక సమాజాన్ని స్థాపించి, స్టేజి నాటకాలు వేయడం ప్రారంభించారు. ఆ సభే సురభి కంపెనీలకు మాతృసంస్థ. ఈ సమాజ వ్యవస్థా పకుడు వనారస గోవిందరావు. కాగా వనారస సోదరులు వనారస గోవిందరావు, వనారస చిన్నరామయ్య కలిసి కడప జిల్లా చక్రాయపేట మండలములోని సురభిరెడ్డివారి పల్లెలో శ్రీ శారదా వినోదిని నాటక సభను ప్రారంభించారు. సురభిలో ప్రారంభమైన ఈ నాటక సభ కాలక్రమేణా సురభి నాటక సంఘంగా ప్రసిద్ధి చెందినది. రంగస్థలముపై స్త్రీ పాత్రలను స్త్రీలచే ధరింపచేసిన తొలి నాటక బృందం ఏదంటే అది కేవలం సురభి నాటక సమాజమే. స్త్రీలు నాటకాలలో నటించ కూడదని అంటున్న కాలంలో తన భార్యా బిడ్డలను నాటకాలలో నటింపజేసి, సురభి నాటక సమాజాన్ని నాట్యశాస్త్ర విహిత సమాజంగా తీర్చిదిద్దారు. నాటకంలోని పాత్రధారులందరూ ఒకే కుటుంబములోని సభ్యులవడం చేత స్త్రీలకు చెడ్డపేరు వస్తుందనే భయము ఉండేది కాదు. నాటక కళనే వృత్తిగా పెట్టుకొని జీవింప వాంఛగల ఇతర కుటుంబముల, తమలో చేర్చుకొన్నారు. బృందములోని సభ్యులకు రంగస్థలమే జీవితముగా సాగేది. ఊరూరూ తిరుగుతూ...పల్లె పల్లెనా నాటకాలతో జనాలను రంజింప జేసేవారు. విశ్వామిత్రుడు, నకులుడు, ఆంజనేయుడు, దొంగ, అర్జునుడు (సుభద్ర), రాజరాజ నరేంద్రుడు, హరిశ్చంద్రుడు, అనిరుద్ధుడు, రావణుడు, శ్రీరాముడు (సంపూర? రామాయణం), విక్రమార్కుడు, బిల్వ మంగళుడు, జగన్మోహనుడు, హిరణ్యకశిపుడు, రుక్మాంగదుడు తదితర విభిన్న పాత్రలు పోషించారు. ఇలా 6సంవత్సరములు ఆంధ్ర దేశము, నైజాం, బర్మా తదితర ప్రాంతాల్లో సంచార మొసర్చి, కుటుంబములు ఎక్కువ అయినందున, సదరు కుటుంబాల అన్నదమ్ములు వేరు వేరు సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. 1908 వ సంవత్సరమునుండి 16 సంవత్సరములు గోవింద రావు ఇతరుల సహాయము లేక తన భార్య పిల్లలతోకనే స్వయముగా సంఘమును అభివృద్ధికి తెచ్చారు. తరువాత కంపెనీని సంచాల నాటక రంగంగా రూపొందించి, సంచారానికి పనికివచ్చే రేకులు, విద్యుత్ దీపాలు, వైర్ వర్క్ సామాగ్రి సంపాదించి పెద్దఎత్తున్న వివిధ ప్రాంతాలలో నాటక ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. రంగూన్ లో కూడా ప్రదర్శనలు ఇచ్చారు. 1917లో భీమవరంలో అంకాదహనం నాటకంలో ఆంజనేయ పాత్రలో నటిస్తుండగా గోవిందరావు ధరించిన దుస్తులకు నిప్పంటుకొని శరీరం కాలింది. నాటకాలలో నటించడానికి పనికిరాని పరిస్థితి ఏర్పడింది. అయినా కానీ నాటక సమాజాన్ని అయన వదిలి పెట్టలేదు. కాంతామణి నాటకంలో దొంగవేషం వేసి అదుతంగా నటించేవారు. అందుకే నాటక ప్రదర్శన కరపత్రాలలో 'కంపెనీ ప్రొప్రెయిటర్ చే దొంగవేషం ధరింపబడును' అని అచ్చు వేసేవారంటే అయన నటన ఎంత గొప్ప పేరు పొందిందో అర్థం అవుతుంది. 1929నాటికే ఆంధ్రదేశంలో నాటక కళ క్షీణదశ ప్రారంభమైందని గ్రహించి దానిని సరైన మార్గంలో పెట్టడానికి పెద్దలతో కలిసి ఆంధ్ర నాటక కళా పరిషత్తు స్థాపించారు. ఆ




సమయంలోనే ఆ పరిషత్తు ఆయనకు 'ఆంధ్రనాటక కళోద్ధారక' బిరుదుతో సన్మానించింది. సురభి' నాటక కంపెనీ పితామహుడుగా అప్పటికే పేరొందిన వనారస గోవిందరావు ఆరు నెలల పాటు కష్టపడి, రాష్ట్రంలోని ప్రముఖులను కూడగట్టి, ఎంతో వ్యయానికి ఓర్చి, 'ఆంధ్ర నాటక కళా పరిషత్' ఆవిరాహేనికి దోహద పడ్డారు. సంస్థ ఆవిరావే సభలు 1929 జూన్ 19, 20, 21 తేదీల్లో తెనాలిలో వైభవంగా నిర్వహించారు. జీవిత చరమాంకంలో ఏలూరు దగ్గర పొలసనపల్లిలో స్థిరనివాసం ఏర్పరుచుకొని దానధర్మాలు చేశారు. ఆయన శిలా విగ్రహాన్ని కళాకారులు ఏలారులో ప్రతిషి'ంచారు. జీవితాన్ని నాటకరంగానికి, నాటకోద్ధరణ కోసం ధారపోసిన వనారస 1953, డిసెంబర్ 19న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

## హైదరాబాద్ తొలి మేయర్ మాస్టర్ ప్లానర్ కొర్వి కృష్ణ స్వామి - డిసెంబర్ 19..కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ వర్ధంతి

కొర్వి కృష?స్వామి ముదిరాజ్. ఈ పేరు చాలామంది విని ఉండక పోవచ్చు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయనకు సంబంధించి ఒక రంగం గురించి చెప్పి, మిగిలిన వాటిని చులకన చేస్తే అది ఆత్మ ఆత్మ ద్రోహము అవుతుంది. ఆయన స్పృశించని అంశం లేదు. కాలూనని రంగం లేదు. ఏ అంశంలో లోతుగా అధ్య యనం చేసినా, అది పి. హెచ్. డి. సంపాదించి పెడుతుంది. రాజకీయ నాయకునిగా, హైదరాబాద్ మేయర్ గా, సిటీ మాస్టర్ ప్లానర్ గా, బి.సి. సంఘాల స్థాపకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా, ముదిరాజ్ కుల బాంధవునిగా, పాఠశాలల స్థాపకునిగా, హిందీ భాష ప్రోత్సాహకునిగా, యాదగిరి దేవస్థాన ధర్మకర్తగా, నిజాం రాష్ట్ర విద్యా సహాదారు బోర్డు సభ్యునిగా, ఇలా ఒక్కటేమిటి అడుగిడిన ప్రతి చోటా తనదయిన ముద్ర వేసి, ఆయన అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయ మైనవి. ఆయనే కొర్వి కృష?స్వామి ముదిరాజ్ (ఆగష్టు 25, 1893 - డిసెంబర్ 19, 1967). స్వాతంత్ర్య సమర యోధుడిగా, రచయితగా, విద్యావేత్తగా, ప్రభుత్వోద్యోగిగా హైదారాబాద్ మేయర్‌గా, ఆంధ్ర మహాసభ నిర్వాహకులుగా, ముదిరాజ్ మహాసభ నిర్మాతగా, బహుజన వైతాళికులుగా, పరిపాలనా దక్షులుగా ప్రజల మన్నన లందు కున్న బహుముఖ ప్రజ్ఞాశాలి కృష?స్వామి. తెలంగాణ ఖ్యాతిని ముఖ్యంగా హైదరాబాద్ ఉన్నతిని, ప్రాము ఖ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కృష?స్వామి ముదిరాజ్ హైదరాబాద్‌లో సామాజిక, రాజకీయ ఉద్యమాలకు ఒకనాడు కేంద్ర బిందువుగా ఉన్నారు. దేశ 'స్వాతంత్ర్యోద్యమ చరిత్ర' రాసే ప్యానెల్‌లో కృష?స్వామి కూడా సభ్యుడిగా ఉన్నారు. 25 ఏళ్ళకు పైగా కౌన్సిలర్‌గా, మేయర్‌గా హైదరాబాద్ రాజకీయాలలో రాణించారు. 1955లో డిప్యుటి మేయర్‌గా ఎన్నికయ్యారు. ఈ హెూదాలో అనేక కమిటీకు సహాదారుగా పని చేశారు. 1957లో మేయర్‌గా ఎన్నికై, స్వాతంత్ర్యానంతర హైద్రాబాద్‌కు మొదటి మేయర్ గా పని చేశారు. 1957లో హైదరాబాద్ నాలుగో మేయర్‌గా ఎన్నికైన తర్వాత రాబోయే 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నగరాభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేసిన దీర దృష్టి ఆయనది. 1950లో కొత్తగా హై దరాబాద్ మున్సిపల్ చట్టాన్ని రూపొందించడంలో కృష?స్వామి కీలక పాత్ర పోషించారు. 1957లో ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ సభ్యుడిగా కూడా ఆయన పనిచేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొంది, స్వయంగా 'చంద్రకాంత ప్రెస్'ను నెలకొల్పి, 'దక్కన్ స్టార్' అనే ఆంగ్ల వార పత్రికను స్థాపిం చడమే గాకుండా సమర్థ స్వీయ సంపాదకత్వంలలో నడిపించారు. కొద్ది కాంలోనే దక్షిణ భారత ప్రెస్ లల్లో ప్రముఖ ప్రెస్‌గా పేరు సంపా దించింది. అయన 'సంపాద కత్వంలో వెలువడిన 'దక్కన్ స్టార్', ఆర్య సమాజ్ పత్రిక 'మసావత్', 'న్యూ ఎరా' పత్రికు కూడా చంద్ర కాంత ప్రెస్‌లోనే ముద్రించే బాధ్యత తీసుకున్నారు. 1939లో 'మసా వత్' అనే ఉర్దూ వార పత్రికకు కూడా సంపాదకులుగా ఉన్నారు. హైద్రాబాద్‌లో మత సామరస్యం కాపాడడానికి ఆయన చేసిన కృషి కి, నాటి ముస్లిం నేతలు కృష్ణ స్వామిని 'ఎంబడిమెంట్ ఆఫ్ సెక్యురిజం' అని కొనియాడే వారు. కె.కృష?స్వామి, ఆర్.కేశమ్ సంయుక్త కృషితో 30.9.1922న 'ముదిరాజ్ (ముక్తరాజ) మహా సంఘము, దక్షిణ హైద్రాబాద్' అనే పేరుతో ముదిరాజ్ సంఘం స్థాపించ బడగా, 1941లో తుల్జా భవన్‌లో జరిగిన ముదిరాజ్ మహా సమ్మేళనంలో కె.కృష?స్వామి ముది రాజ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకో బడ్డారు. అప్పటి నుండి 1961 వరకు నిర్విరామంగా ఈ సంఘానికి అధ్యక్షులుగా పని చేశారు. 1954లో కృష?స్వామి అఖిల భారత ముది రాజ్ మహాసభకు అధ్యక్షునిగా ఎన్నుకో బడ్డారు. దీని తర్వాతనే ముదిరాజ్ సంఘం 'ముదిరాజ్ మహాసభ'గా మార్చ బడినట్లు చెపుతారు. సంపాదనపై ఆశ లేక, ప్రజాసేవే పరమార్థంగా, ఉన్న ఇల్లును కూడా అమ్ముకొని, ప్రజా జీవితంలో మచ్చ లేని జీవితం గడిపారు. హైద్రాబాద్ నగర నిర్మాణ చరిత్ర, గోవా రాష్ట్ర స్వాతంత్ర్య




ఉద్యమం, ముది రాజు జాతి చరిత్ర, హైద్రాబాద్ రాష్ట్ర 30 సంవత్సరా రాజకీయ పోరాటం, హైద్రాబాద్ మున్సిపల్ పరిపాన వ్యవస్థ చరిత్ర (1280 ఫసలి / క్రీ.శ. 1871 నుండి), నవాబ్ దీన్ దయాల్ జంగ్ బహదూర్ జీవిత చరిత్ర, పిక్టోరి యల్ హైద్రాబాద్ (హైద్రాబాద్ రాజవంశ, నవాఎళీళీ, జాగిర్దారు చరిత్ర) తదితరాలను వివిధ భాషల్లో రాశారు. ఆయన రాసిన చరిత్ర గ్రంథాల్లో ఒక్కొక్కటి ఒక్కో పిహెచ్.డి.పట్టా పొందే అర్హాత కలిగి ఉన్నాయి. ఆయన పట్టా లేని పరిశోధకునిగా మిగిలి పోయారు.. **రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

## పర్యవేక్షణ కరవు.. మొక్కలు కనిపించవు..

నిర్మల్ : నిర్మల్‌లోని కంచరోని కట్టపై ఒక వైపు భాగంలో పచ్చదనం పెంపునకు రక్షణగా జాలీలు అమర్చి అందమైన మొక్కలు నాటారు. మొక్కలు తొలగించి, రక్షణ కంచె నామరూపాల్లేకుండా చేసి కొందరు తమకు సంబంధించిన ఇసుక, కంకర నిల్వ చేసి వ్యాపారం చేస్తున్నారు. వాహనాలు అక్కడే పార్కింగ్ చేస్తున్నారు.
నిర్మల్- భైంసా ప్రధాన రహదారి మంజులాపూర్ శివారులో రెండేళ్ల క్రితం ఇరువైపులా మొక్కలు నాటారు. రక్షణగా కంచె ఏర్పాటు చేశారు. వాటిని పట్టించుకునే వారు లేక, నీళ్లు లేక మోడు వారి ఎండిపోయాయి. వన మహోత్సవంలో ఈ ఏడాది మరోసారి చదును చేసి మళ్లీ నాటారు. పర్యవేక్షణ లేక మళ్లీ పరిస్థితి మొదటికొచ్చింది.
పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం వెల్లివిరియాలన్న ఉద్దేశంతో గత సర్కారు హరితహారం, ప్రస్తుత ప్రభుత్వం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. నర్సరీల్లో పెంచి ఆయా చోట్లలో నాటారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పెద్ద మొత్తంలో మొక్కలు నాటాలని



నిర?యించారు. కొన్నిచోట్ల నాటారు. ప్రస్తుతం ఎక్కడా వాటి జాడే లేకుండా పోయింది.జిల్లా కేంద్రంలో రెండేళ్లలో 75 వేలకుపైగా మొక్కలు రహదారుల పక్కన, విభాగినుల మధ్య నాటారు. ఒక్కో మొక్కకు వ్యయం రూ.25 వరకు అవుతుంది. వాటి పర్యవేక్షణ, నిర్వహణను పట్టించుకునే వారే లేకపోవడంతో మోడువారుతున్నాయి. కొన్ని చోట్ల ఏకంగా మైదానాలనే తలపిస్తున్నాయి. కొందరు మొక్కలు, జాలీలు తొలగించి మరీ స్థలాలను తమ వ్యాపారాలకు అనువుగా మార్చుకున్నారు. నిర్మల్- భైంసా మార్గంలోని విభాగిని మధ్యలోని మొక్కల పాదులు సైతం తీసిన దాఖలాలు లేకపోగా నీళ్లు ఇంకని పరిస్థితి. నీళ్లు లేక ఎండిపోతున్నాయి. నటరాజ్‌మిల్ ఎదుట ఇరువైపులా మొక్కలు చాలా బాగా పెరిగినా నీళ్లు లేక కొన్ని ఎండిపోతున్నాయి. కింది భాగంలో శుభ్రత లేక కళావిహీనంగా మారుతున్నాయి.
ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌ను సంప్రదించగా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. కంచరోని చెరువు కట్టపై సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. మొక్కలకు నీళ్లు పట్టించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

## తండాలకు వెళ్లాలంటే తండ్లాట

సంగారెడ్డి : ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా కంగ్టి నుంచి పొట్‌పల్లి తండా మీదుగా సిర్గాపూర్‌కు వెళ్లే మార్గాన్ని తారు రోడ్డుగా మార్చేందుకు 2021-22లో రూ.4.37 కోట్ల నిధులు మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న గుత్తేదారు ఆ దారిపై కంకర పరిచి వదిలేశారు. ఇప్పటికీ తారు పనులు పూర్తి చేయలేదు. ఆ మార్గంలో వెళ్లే తండాలు, గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నాగల్‌గిద్ద నుంచి కరాస్‌గుత్తి మీదుగా కరా?టక సరిహద్దుకు చేరుకోవడానికి ఆ దారిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.6.20 కోట్ల నిధులు కేటాయించింది. పిల్లర్ల నిర్మాణం చేపట్టి పనులను అసంపూర్తిగా వదిలేశారు. చేపట్టిన పనులు నాణ్యతగా లేవని అధికారులు నిర్ధారించారు.
ఈ రెండు పనులే కాదు.. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా జిల్లాలో చేపట్టిన పలు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

రూ.106 కోట్ల నిధులు మంజూరు

మారుమూల తండాల నుంచి జిల్లా, మండల కేంద్రాలకు చేరుకునేలా రహదారుల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజలకు రవాణా మార్గం సాఫీగా సాగడానికి రూ.కోట్లలో నిధులు మంజూరు చేస్తోంది. పనులు దక్కించుకున్న గుత్తేదార్లు అసంపూర్తిగా వదిలేయడంతో.. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నప్పటికీ.. కొన్ని చోట్ల ఇంకా పనులు ఆరంభించలేదు. జిల్లాకు పీఎంజీఎస్‌వై ద్వారా 2021, 2022, 2023 సంవత్సరాల్లో 29 పనులు మంజూరు చేసి.. రూ.106 కోట్లు మంజూరు చేశారు. అందులో 16 చోట్ల మాత్రమే పూర్తి చేశారు. ఎనిమిది పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మిగిలిన ఐదు చోట్ల తట్టెడు మట్టి కూడా తీయలేదు. ఏళ్లుగా తాత్సారం సాగుతోంది. ఆయా పనులకు ఎప్పుడు మోక్షం లభిస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు. పనులను వేగవంతం చేస్తామని పీఆర్ ఈఈ యుగంధర్ తెలిపారు.
జిల్లాలో పీఎంజీఎస్‌వై పనులిలా..
మంజూరైనవి... 29
నిధుల అంచనా: రూ:106 కోట్లు
పూర్తయినవి: 16
ఇప్పటి వరకు వ్యయం: రూ.53.27 కోట్లు
ప్రగతిలో ఉన్నవి: 8
ఆరంభించనివి: 5

## యూరియా.. కొరత రాదయా!

ఆదిలాబాద్ : రైతులకు అవసరమయ్యే యూరియాను ముందుగా బుక్ చేసి తెచ్చుకునేలా వ్యవసాయ శాఖ కొత్త యాప్‌ను అందుబాటులోకి తెస్తోంది. వానాకాలంలో యూరియా కోసం రైతులు బారులుతీరి నిల్చోవడం.. పలు మండలాల్లో అవసరం మేరకు లభ్యం కాకపోవడంతో ఆందోళనలు జరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యాసంగి నుంచి అక్రమాలకు అడ్డుకట్టవేయడంతోపాటు రైతులకు సరిపడా లభించేలా కొత్తగా బుకింగ్ విధానం అమల్లోకి తీసుకొస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.. దీనిపై రాష్ట్ర స్థాయిలో శిక్షణ పూర్తికాగా, జిల్లాల వారీగా వ్యవసాయాధికారులతోపాటు డీలర్లు తదితరులకు యాప్‌పై అవగాహన కల్పించనున్నారు.ఉమ్మడి జిల్లాలో 17.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తారు.. రెండు సీజన్లు కలిపి 3.80 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, 1.46 మె.ట యూరియా అవసరం.. రైతులు ఒకేసారి తీసుకెళ్లడం, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరతో విక్రయించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం యాప్‌ను తీసుకొచ్చింది. పత్తి పంటను విక్రయించుకునేందుకు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్నట్లే.. రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. **విడతల వారీగా సరఫరా...** రైతులు ఒకేసారి కాకుండా విడతలవారీగా బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయిదెకరాల్లో భూమి ఉన్న రైతులు రెండు విడతల్లో, 5 నుంచి 20 ఎకరాల భూమి ఉన్న రైతులు మూడు విడతల్లో, అంతకంటే ఎక్కువ విస్తీర?ం ఉన్న భూమిలో రైతులు నాలుగు విడతల్లో యూరియా తీసుకెళ్లాల్సి ఉంటుంది. యూరియా బుకింగ్ యాప్‌లో పట్టాపాసుపుస్తకం నంబర్ నమోదు చేయగానే లింక్ చేసిన ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. అది నమోదు చేయగానే సదరు రైతుకు ఎన్ని ఎకరాలు ఉంది. ఏ పంట వేశారనే వివరాలతోపాటు ఆ పంటకు ఎంత యూరియా అవసరమనే సమాచారం,

## శివ శివా.. తుదిరూపు వచ్చేనా!



వేములవాడ : వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామివారి సన్నిధిలో ఏటా మహా శివరాత్రి సందరరేగా శివార్చన పేరుతో వందలాది మంది కళాకారులతో పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. అయితే రెండేళ్లుగా అసంపూర్తి వేదికపైనే శివార్చన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఏటా తాత్కాలిక వేదికకు రూ.లక్షల ఖర్చు చేసే బదులు శాశ్వత వేదిక నిర్మాణానికి రూపకల్పన చేశారు.

**రూ.90 లక్షలతో..**

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) నిధులు రూ.90 లక్షల నిధులతో నాలుగేళ్ల క్రితం నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ఈ నిర్మాణ పనుల్లో స్వల్ప మార్పులు చేసి పూర్తి చేసేందుకు ఆలయ అధికారులు కొత్తగా ప్రతిపాదనలు చేసినప్పటికి ఆలయ మాస్టర్ ప్లాన్‌తో వేదిక నిర్మాణంలో మార్పులు జరిగే అవకాశముంది. దీంతో పనులు నిలిపివేశారు.

**ఇదీ పరిస్థితి..**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో దేవస్థాన ప్రాంగణంలో ఎలాంటి ఉత్సవాలు జరపడానికి వీలులేదు. దీంతో ఇప్పుడు ఏ ఉత్సవాన్ని నిర్వహించాలన్నా ఆలయ పార్కింగ్ ప్రాంతంలోనే నిర్వహించాల్సి ఉంది. ప్రస్తుతం అసంపూర్తి శివార్చన వేదికలో కొంత మార్పు జరిగే అవకాశం ఉండటంతో ఈ వేదికను తాత్కాలికంగానే వినియోగించుకునేందుకు అధికారులు నిర?యించుకున్నట్లు తెలుస్తోంది.

**నిర్మాణం ఇలా..**

రాజన్న ఆలయ పార్కింగ్ ప్రాంతంలో శివార్చన వేదికను కళాత్మకంగా, సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు. శివార్చన వేదిక మొత్తం సిమెంట్ ఫ్లోరింగ్ చేసి వెనకభాగంలో కైలాస పర్వతం ఆకారంలో నిర్మించడం, వెనుక భాగంలో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా వసతి గదుల నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ వంటి పనులు మిగిలి ఉన్నాయి.

**మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేస్తాం**

ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆలయ మాస్టర్ ప్లాన్‌లో నిర్మాణాలు జరిగే క్రమంలో ఈ శివార్చన వేదికలో కొంత మార్పులు జరిగే అవకాశముంది. అప్పటివరకు ఈ వేదికను సాంస్కృతి కార్యక్రమాలకు, శివ కల్యాణం, శ్రీరామ కల్యాణం వంటి వేడుకల నిర్వహణకు తాత్కాలికంగా ఉపయోగించుకోవడం జరుగుతుంది. మిగిలిన పనులు పూర్తి చేస్తే నిధులు వృథా అయ్యే అవకాశముంది.
రాజేశ్, ఈఈ రాజన్న ఆలయం

## జామ పండు.. ఉపాధి మెండు!



అశ్వారావుపేట : ఇక్కడి నుంచి మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తమిళనాడు, కరా?టక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు, ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, గుంటూరు జిల్లాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒక్కో మొక్క నర్సరీల వద్ద రూ.9-10 చొప్పున లభిస్తే.. ఇతర రాష్ట్రాలకు వెళ్లే సరికి రూ.30-35 ధర పలుకుతోంది.
పేదింటి ఫలరాజుగా భావించే జామపండును రోజూ తినటం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందంటారు వైద్యులు. కాల్షియం, ఐరన్ కలగలసి ఉండి ఏడాదంతా లభ్యమయ్యే పండు జామ. ఐదు యాపిల్ కాయలు తింటే ఎన్ని పోషకాలు అందుతాయో ఒక జామపండు తింటే అన్ని పోషకాలుంటాయని పెద్దల మాట. జామ నర్సరీలకు అశ్వారావుపేట, దమ్మపేట మండలాలు ప్రసిద్ధి చెందాయి. మొక్క నాటిన ఏడాదికే కాపుకొచ్చే జామ నర్సరీలు ఇక్కడ విస్తారంగా ఉన్నాయి.

**ఏటా రూ.20 కోట్ల లావాదేవీలు**

తెలంగాణలో అత్యధిక జామ నర్సరీలు కలిగిన మండలాలు అశ్వారావుపేట, దమ్మపేట. వీటిలో ఏటా 2 కోట్ల మొక్కలు తయారవుతున్నాయి. రూ.20కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతాయి. మొక్కల ఎగుమతి, కూలీలు, ఛాంబర్ నిర్వాహకులు, లారీలకు ఉపాధి మార్గంగా మారిన ఈప్రాంతంలో అత్యధికంగా జామ క్లోన్స్ తయారు చేస్తున్నారు. 'అరెకరం విస్తీర?ంలో ఛాంబర్స్ ఏర్పాటుచేసి ఏటా పది లక్షల మొక్కలు తయారుచేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తాను. ఈ విధానం లాభదాయకంగా ఉంది' అని జామ నర్సరీ నిర్వాహకుడు కానూని మోహన్‌రావుకు తెలిపారు.

**మొక్కల తయారీ ఎలా..**

ఎంపిక చేసిన జామ చెట్ల లేత ఇగురు చివర్లు (క్లోన్స్) తెచ్చి చుట్టూ ఆకులు కత్తిరిస్తారు. లేత కొమ్మలను బావిస్టన్, ఐపీ, టాల్కం పౌడర్ నీళ్లలో శుద్ధి చేసిన తరువాత ప్లాస్టిక్ ట్రేలలో క్లోన్స్‌గా అమర్చుతారు. క్లోన్స్ ట్రేలో ఉంచి మిస్ట్ ఛాంబర్‌లో 35-40రోజులు పెంచుతారు. రోజూ పగటిపూట ప్రతి 15 నిమిషాలకు ఒకసారి నీళ్లను పైపుల ద్వారా అందిస్తారు. 40రోజుల తరువాత మొక్కలను బయటికి తీసుకొచ్చి మరో నెల రోజులు బెడ్లపై పెంచుతారు. ఆ తరువాత అమ్మకాలకు సిద్ధం చేస్తారు.రెండు లక్షల జామ మొక్కలను పెంచే నర్సరీలో ఏడాది పొడవునా ఏడుగురు, సీజన్‌లో 15 మంది చొప్పున అవసరమవుతారు. 20 మీటర్ల పొడవు, ఎనిమిది మీటర్ల వెడల్పు ఛాంబర్‌లో 50వేల మొక్కలు పెంచవచ్చు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో 30 ఛాంబర్లు (నర్సరీలు) ఉన్నాయి. లారీలకు కిరాయిలు, ఎగుమతి, దిగుమతి, పాలిథీన్ కవర్లు, కొబ్బరి పిట్, వర్మీక్లేట్, బావిస్టన్, ఐపీ పౌడర్, టాల్కం పౌడర్ అదనం. ఒక్కో మొక్క తయారీకి నర్సరీలో కనీసం రూ.6-7 ఖర్చవుతుంది. రైతులకు ఒక్కో మొక్కను రూ.9-10 చొప్పున విక్రయిస్తుంటారు.

## ఆలస్యమయ్యేకొద్దీ అవాంతరాలు..!



కొత్తగూడెం: ఆర్అండ్‌బీ రహదారులను ఆధునికీకరించి పటిష?ంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష?త్మకంగా తీసుకొచ్చిన 'హ్యామ్'(హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) పట్టాలెక్కటం లేదు. ఈ విధానం ద్వారా పనులు వేగంగా జరగటంతో పాటు నాణ్యత పెరుగుతుందని ప్రభుత్వం భావించినా. అవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో ఇప్పటికే దెబ్బతిన్న కొన్ని కీలక రహదారులకు ఈ విధానం కింద మరమ్మతులు చేపట్టాలని సర్కారు నిర?యించింది. నెలలు గడుస్తున్నా ఆచరణకు నోచుకోవటం లేదు. దీని ప్రభావం ఉభయ జిల్లాల్లోని లక్షలాది వాహనదారులపై పడుతోంది. గుంతలమయమైన రోడ్లపై ప్రయాణం ఇబ్బందికరంగా మారుతోంది.

**ఉభయ జిల్లాల్లో ఇదీ పరిస్థితి..**

భద్రాచలం-చర్ల, సారపాక-ఏటూరునాగారం, కొత్తగూడెం-తల్లాడ, ఖమ్మం-ఇల్లెందు, బోనకల్లు-ఖమ్మం, వైరా-జగ్గయ్యపేట, ఖమ్మం-వైరా వంటి ఆర్అండ్‌బీ రహదారులు ఇప్పటికే దెబ్బతిన్నాయి. అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నా.. వాహనాల రద్దీతో కొద్దిరోజులకే అధ్వానంగా తయారవుతున్నాయి. 'హ్యామ్' ద్వారా పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడితే వాహనదారుల కష్టాలు తొలగిపోతాయని భావించినా.. కార్యరూపం దాల్చకపోవటంతో ఉభయ జిల్లాల్లో దెబ్బతిన్న రహదారుల దుస్థితి అలాగే కొనసాగుతోంది.

**ఎందుకీ జాప్యం..**

'హ్యామ్'లో రహదారుల నిర్మాణాన్ని గుత్తేదారులు ముందు నుంచి వ్యతిరేకిస్తున్నారు. ఈ పద్ధతిలో భాగంగా 40శాతం ప్రభుత్వ వాటా అందిస్తే.. మిగతా 60శాతం నిధులను గుత్తేదారు సంస్థలు సమకూర్చుకోవాలి. బ్యాంకర్ల ద్వారా రుణాలు తీసుకోవటానికి, గుత్తేదారులకు గ్యారంటీ ఇవ్వటానికి సైతం ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని రహదారులు నిర్మించిన తరువాత సమయానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే తమ పరిస్థితి ఏంటనే అభిప్రాయాన్ని గుత్తేదారులు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. రహదారుల నిర్మాణానికి గుత్తేదారులు టెండర్లు దాఖలు చేయకపోవటం వల్ల 'హ్యామ్' ముందుకు సాగటం లేదని సమాచారం.

**వాహనదారులకు తప్పని కష్టాలు..**

రోడ్లపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతల కారణంగా వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్రవాహనాలు పడిపోవటం, వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరగటం నిత్యకృత్యమవుతున్నాయి. తరచూ గుంతల్లో పడటం వల్ల వాహన భాగాలు దెబ్బతింటున్నాయి. మరమ్మతులకు అదనంగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది. గమ్యస్థానాలకు చేరుకోవటానికి సాధారణం కంటే రెట్టింపు సమయం పడుతోంది. ఉద్యోగ, ఉపాధి రీత్యా వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు రూ.లక్షల్లో ఖర్చు చేసి తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నా.. భారీ వాహనాల రాకపోకలకు తట్టుకోలేక కొద్దిరోజులకే రహదారులు దెబ్బతింటున్నాయి.

## సర్పంచుల రాకతో తీరనున్న కష్టాలు

మంచిర్యాల : పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తుండటంతో రెండేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తీరనున్నాయి. గతంలోని సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. నిధులు మంజూరు కాకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులతోపాటు రాష్ట్రం అందించే నిధులు, పన్నుల ఆదాయాన్ని వినియోగించి అభివృద్ధి పనులు చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ క్రమంలో పంచాయతీల్లో నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టిన పక్షంలో పల్లెల్లో అభివృద్ధి వేగం పుంజుకుంటుందనే ఆశతో గ్రామీణులు ఎదురుచూస్తున్నారు.

**ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే అవకాశం**

పల్లెల్లో కొత్త పాలకవర్గాలు కొలువైతే తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, మురుగుకాలువల నిర్వహణ వంటి పనులు జరగనున్నాయి. నిధులు మంజూరుచేసేలా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పనులు చేసే అవకాశం ఉంటుంది. ఏటా ఆర్థిక సంఘం ద్వారా విడుదలయ్యే నిధులు వెంటనే అందుతాయి. వీటితోపాటు పంచాయతీలకు జనరల్ ఫండ్, ఇతర మార్గాల ద్వారా సంక్రమించే నిధులు, రాష్ట్ర ఆర్థిక మండలి ద్వారా పొందే నిధులు, సీనరేజి వంటి పలు



రకాల నిధులు పంచాయతీల ఖజానాలో చేరేందుకు సర్పంచులు కృషి చేస్తారు.

**పనులకు అవకాశం**

హాజీపూర్ మండలం చిన్నగోపాల్‌పూర్ గ్రామం పూర్తిగా మారుమూల ప్రాంతం. పునర్విభజన సమయంలో కొత్త పంచాయతీగా ఏర్పడింది. ఇందులో సుమారు 900కు పైగా జనాభా ఉన్నారు. ఈ పంచాయతీ ఖజానాలో ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్, రాష్ట్ర ఫైనాన్ కార్పొరేషన్ కింద రూ. 3 లక్షలు మంజూరయ్యే అవకాశం ఉంటుంది. పంచాయతీలో తాగునీటి పైపులైన్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు, మురుగుకాలువ నిర్వహణ వంటి పనులు చేసేందుకు వీలు కలుగుతుంది. గ్రామంలో పంచాయతీ కార్యాలయం అందుబాటులో లేకపోవడంతో ఎంపికైన పాలకవర్గం సభ్యులు సమావేశాల నిర్వహణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**జిల్లా వివరాలు ఇలా..**

మండలాలు : 16
మొత్తం పంచాయతీలు : 306
జనాభా : 4,44,921
జనరల్ ఫండ్, ఇతరత్రా నిధుల (సుమారు): రూ.10.10 కోట్లు
ఆర్థిక సంఘం ద్వారా అందే నిధులు(సుమారు): రూ.12 కోట్లు

## పెద్ద పంచాయతీలు.. తప్పని కష్టాలు

ముథోల్ : మూడో విడత ఎన్నికలు జరిగే పెద్ద పంచాయతీలైన ముథోల్, కుభీరు, బాసరలలో సమస్యలు నెలకొన్నాయి. ఇక్కడ పోటీచేసే అభ్యర్థుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. సర్పంచి స్థానానికి ముథోల్‌లో 10, కుభీరులో 7, బాసరలో 11మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అభ్యర్థులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ప్రచారం నిర్వహిస్తున్నారు. మేజర్ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలపై కథనం.

**మురుగు కాలువలు లేక.. నీరు రాక**



బాసర గ్రామ పంచాయతీలో 10 వేల మంది జనాభా 6232 మంది ఓటర్లు 18 వార్డులు ఉన్నాయి. అమ్మవారి క్షేత్రమైన బాసరలో ముఖ్యంగా గోదావరి నది వద్ద సరైన సౌకర్యాలు లేక స్నానాలకు వచ్చే భక్తులు ప్రమాదవశాత్తు జారి నదిలో పడి చాలా మంది మృత్యువాత పడ్డారు. వంతెన వద్ద పలువురు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు ఉన్నాయి. గ్రామంలో ప్రధాన రహదారులు, మురుగు కాలువలు సరిగా లేకపోవడం, మిషన్ భగీరథ పనులు పూర్తి కాకపోవడంతో నీరు రాక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.

**ముథోల్‌లో నిలిచిన ఆసుపత్రి నిర్మాణం**

ముథోల్ గ్రామ పంచాయతీలో 20 వేల జనాభా 10,832 మంది ఓటర్లు, 18 వార్డులు ఉన్నాయి. మార్కెట్‌యార్డు లేక పండించిన ధాన్యం మహారాష్ట్రలోని ధర్మాబాద్ మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆసుపత్రి నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. దాన్ని పూర్తి చేస్తే మండల వాసులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుతాయి. కోతుల వల్ల పలు కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. మిషన్ భగీరథ పథకం పూర్తిస్థాయిలో పనులు పూర్తికాక పలు కాలనీలకు నీరందక కష్టాలు తప్పడం లేదు.

**సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయరూ..**

కుభీరు గ్రామ పంచాయతీలో 12040 వేల జనాభా 5665 మంది ఓటర్లు 14 వార్డులు ఉన్నాయి. మండలంలో బీసీ కాలనీలో 11 కేవీ విద్యుత్తు తీగలు తొలగించాల్సి ఉంది. ఒడ్డెర కాలనీ నుంచి తిరుమల తిరుపతి కల్యాణ మండపం వరకు మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలి. బట్టి గల్లీ హనుమాన్ ఆలయం నుంచి కేజీబీవీ విద్యాలయం వరకు సీసీ రహదారి, స్వామి వివేకానంద విగ్రహం నుంచి అన్నాభావుసాఠె విగ్రహం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది.

చురకలు



# ప్రాణాలు పోతున్నా పట్టింపేది..?

హైదరాబాద్: ఇది హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి. ఆరు పలకలుగా నిర్మించడానికి మూడేళ్లనాడు ముహూర్తం పెట్టారు. గుత్తేదార, ఉప గుత్తేదారులు విభజించి చేపట్టిన పనులను సగంలోనే వదిలేయడంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. భాగ్యలత నుంచి లక్ష్మారెడ్డిపాలెం దాకా రహదారి ప్రమాదకరంగా ఉంది. 2 నెలల్లో నలుగురి ప్రాణాలు తీయడమే కాదు.. పదుల సంఖ్యలో క్షతగాత్రులుగా మారినా గుత్తేదారులు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు కిమ్మనడం లేదు. వీరి నిర్లక్ష్యంతో వైద్య విద్యార్థిని ఐశ్వర్య సోమవారం ప్రాణాలు కోల్పోయింది.



ఎన్నాళ్లిలా..: వానొస్తే వరదలతో రహదారి నిండిపోతోంది. లేకుంటే ప్రమాదాలతో రక్తమోడుతోంది.

పెద్దఅంబర్‌పేట్ ఓఆర్ఆర్ నుంచి లక్ష్మారెడ్డి పాలెం హనుమాన్ టెంపుల్ వరకు 2 వంతెనలు నిర్మించారు. లక్ష్మారెడ్డిపాలెం నుంచి హయత్‌నగర్ రేడియో స్టేషన్ వరకూ జాతీయ రహదారిలోకి ఎవరూ రాకుండా గ్రిల్స్ అమర్చారు. ఇక్కడే సర్వీసు రోడ్లు అభివృద్ధి చేయలేదు. వాహనాల వేగం పెరిగినా, సామాన్య ప్రజలు సజావుగా రాకపోకలు సాగించేలా ఏర్పాట్లు లేవు.

ఇబ్బందులు: ప్రజల రవాణాకు అనుకూలంగా ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోలేదు. వందల సంఖ్యలో కాలనీలు, వేలాది మంది వెళ్లడానికి వీలుగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు లేవు.

# రూ.30 కోట్ల సర్కారు భూమి కబ్జా

రాయదుర్గం : ఖాజాగూడ పరిధిలో ప్రభుత్వ స్థలాలు రోజుకొకటి కబ్జాకు గురవుతున్నాయి. తాజాగా ఖాజాగూడ సర్వే నంబరు-27లో ప్రభుత్వ స్థలంలో మట్టి పోసి చదును చేసి రోడ్డు వేశారు. ఇనుప రేకులతో కంచె నిర్మిస్తున్నారు. 20 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, నాలుగు రోజులుగా కంచె పనులు చేస్తున్నా, శేరిలింగంపల్లి



రెవెన్యూ అధికారులు అడ్డుకోవడం లేదు. కొన్ని నెలల క్రితమే హైడ్రా ఉన్నతాధికారులు ఈ స్థలాన్ని సందర్శించారు. అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా. చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆక్రమించిన స్థలం విలువ రూ.30 కోట్ల వరకు ఉంటుందని, పక్కనున్న వెంచర్ కోసమే ఇలా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఆర్ఐ చంద్రారెడ్డిని వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

# వెన్నులో వణుకు.. కంటికి లేదు కునుకు

నల్గొండ : నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాల్సి ఉంటుంది. పుర, పోలీసులు, స్వఛ్ఛంద సంస్థల సహకారంతో నిరాశ్రయులు ఎక్కడ కనిపించినా కేంద్రాలకు తరలించాలి. కానీ ఎక్కడా ఈ విధానం కొనసాగటం లేదు. మెప్మా ఆధ్వర్యంలో నిరాశ్రయుల గుర్తింపు చేపడుతున్నా.. వారికి ఆశ్రయం కల్పించడంలో విఫలమవుతున్నారు.

**జిల్లాలో ఎలా ఉందంటే ..**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 పురపాలికలు ఉన్నాయి. నల్గొండలో ఎనిమిది పురపాలికలు ఉండగా, ఒక్క నల్గొండలో మాత్రమే నిరాశ్రయుల కేంద్రం ఉంది. యాదాద్రి జిల్లాలో ఆరింటిలో భువనగిరిలోనే కేంద్రం నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు పురపాలికలు ఉండగా, సూర్యాపేటలో మాత్రమే కొనసాగుతోంది. మిగతా పురపాలికల్లో ఎక్కడా నిరాశ్రయుల కేంద్రాలు లేవు.

**వాతావరణ పరిస్థితి ఇలా..**

గత వారం రోజులుగా చలి తీవ్రత పెరిగింది. మరో రెండుమూడు రోజుల వరకు ఇలాగే ఉండనుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో నిరాశ్రయుల బాధ ఎవరికీ పట్టడం లేదు. కనీసం నేలపై పడుకొనేందుకు దుప్పట్లు, చాప లేకుండా గడుపుతున్నారు. కొందరైతే పట్టణాల్లో ఎవరైనా దానం చేసిన వాటిని వినియోగించుకుంటున్నారు.

**పురవాసుల కోరిక ఇలా..**

సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని నిరాశ్రయుల కేంద్రాలకు



తరలించి సౌకర్యాలు కల్పించాలి.

**అధికారి మాట**

చలితో ఇబ్బందులు పడుతున్న నిరాశ్రయులను వెంటనే గుర్తిస్తాం. బస్టాండ్లు, రోడ్ల వెంట రాత్రిపూట పర్యటించి వారిని కేంద్రానికి తరలిస్తాం. ఈ విషయంలో అధికారులు ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించేది లేదు. సూర్యాపేటలో కేంద్రం నిర్వహణ సాగుతుందని పుర కమిషనర్ హన్మంతరెడ్డి తెలిపారు.

రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది.. సాయంత్రం ఆరు గంటలకే జనం వణికిపోతున్నారు. అన్నీ ఉన్నవారు చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, దుప్పట్లు వినియోగించి ఉపశమనం పొందుతున్నారు. కానీ పట్టణాల్లో నిరాశ్రయుల పరిస్థితి దయనీయంగా మారింది. రోడ్లు, ఫ్లైఓవర్లు, బస్టాండ్లలో చలికి తలదాచుకుంటున్నారు.

# ఆధార్ అప్‌డేట్ చేసుకున్నారా..?




హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన యువతి కోఠి మహిళా కళాశాలలో చదువుతోంది. 2026లో జరిగే జేఈఈ పరీక్షకు దరఖాస్తు చేసేందుకు మీ- సేవకు వెళ్లగా.. ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఆధార్ కేంద్రానికి వెళ్లి అప్‌డేట్ చేయించుకొని దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది.

హయత్‌నగర్‌కు చెందిన యువకుడు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసేందుకు వెళ్లగా.. ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించారు. ఆధార్ అప్‌డేట్ చేయించుకొని అప్లై చేయాల్సి వచ్చింది.

ప్రభుత్వ పథకాలు, ధ్రువపత్రాలు, ఉపకారవేతనాలు ఇతరత్రా పొందాలంటే ఆధార్ కీలకమైంది. చిన్నప్పుడే ఆధార్ కార్డు తీసుకున్నా ప్రతి ఐదేళ్లకు, 15 ఏళ్లకు నవీకరణ చేసుకోవాలి. కొందరు చేసుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తున్నాయి. ఐదేళ్లు దాటి 15 సంవత్సరాలలోపు పిల్లల ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని ఉడాయ్ సూచించింది.

**అప్పుడే పుట్టిన శిశువుల నుంచి..**

అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకిచ్చే దాన్ని బాల ఆధార్ అంటారు. ఇందులో ఫొటో, పేరు, పుట్టిన తేదీ ఉంటాయి. పిల్లల వేలిముద్రలు, ఐరిస్ తీసుకోరు. తల్లిదండ్రుల వివరాలతోనే ఆధార్ జారీ చేస్తారు. ఐదేళ్ల తర్వాత ఫింగర్ ప్రింట్స్, ఐరిస్‌తో బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవాలని ఉడాయ్ సూచించింది.

**ఐదేళ్లు దాటిన తర్వాత..**

ఐదేళ్ల కన్నా తక్కువ వయసున్న పిల్లలకు ఆధార్ రిజిస్ట్రేషన్ చేసి ఉంటే.. ఐదేళ్లు దాటిన తర్వాత రీ రిజిస్ట్రేషన్ చేయించాలి. దీన్ని మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) అంటారు. ఇది మొదటి బయోమెట్రిక్ అప్‌డేట్. ఈ సమయంలో పూర్తి బయోడేటా సమర్పించాలి. ఇది కొత్తదే. కానీ పిల్లల ఆధార్ నంబరులో ఎలాంటి మార్పు ఉండదు. పిల్లల ఆధార్ తప్పనిసరి అని ఆధార్ రెగ్యులేషన్స్ 2016 చట్టం చెబుతోంది.

**నవీకరణ చేయకపోతే..**

పిల్లల ఆధార్ నవీకరణ చేయకపోతే నంబరు డీయాక్టివేట్ అవుతుంది. ఐదేళ్లు దాటిన చిన్నారుల ఆధార్ అప్‌డేట్ రెండేళ్లలోపు చేయించాలి. వారికి ఏడేళ్లు నిండేలోపు పూర్తి చేయాలి.

**ఏమేం కావాలి?**

పిల్లలకు తొలిసారి ఆధార్ తీసుకుంటున్నప్పుడు పుట్టినరోజు ధ్రువపత్రం, తల్లిదండ్రుల్లో ఒకరి ఆధార్ కార్డు అవసరం. ఐదేళ్లలోపు వారిని కేంద్రాలకు తీసుకెళ్లాల్సిన పనిలేదు. కానీ బయోమెట్రిక్ సమయంలో తప్పనిసరి. మళ్లీ 15 ఏళ్ల తర్వాత అప్‌డేట్ చేయించాలి. ప్రస్తుతం 17 ఏళ్ల లోపు పిల్లలు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.

# నోటిఫై చేస్తే కదా.. వేటు పడేది



హైదరాబాద్: జల వనరుల సంరక్షణ కోసం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) దాని పరిధిలోకి వచ్చే 11 జిల్లాల్లో బ్లూ అండ్ గ్రీన్ ప్రణాళికకు రూపకల్పన చేస్తోంది. త్వరలో హెచ్ఎండీఏకు కన్సల్టెంట్ సంస్థ ముసాయిదాను అందించనుంది. ఈ బ్లూ అండ్ గ్రీన్ ప్రణాళికలో భాగమైన చెరువుల పరిరక్షణకు అదే స్థాయిలో ప్రాధాన్యం లభించడం లేదు. కోర్టులు మొట్టికాయలు వేసినా కదలిక అంతంతే. చాలా చెరువులకు సంబంధించి పూర్తి నీటి నిల్వ స్థాయి(ఎఫ్‌టీఎల్) నిర్ధారణ అనుకున్నంత వేగంగా సాగడం లేదు. హెచ్ఎండీఏ పరిధిలో 3,500 వరకు చెరువులుండగా ఇప్పటివరకు 1,300 చెరువుల ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చారు. మహానగర పరిధిలో చాలా చెరువుల ఎఫ్‌టీఎల్‌లో 60 శాతం వరకు ఆక్రమణలున్నాయి. అధికారికంగా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ లేకుండా ఆక్రమణలు తొలగిస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. కోర్టులను ఆశ్రయించి స్టే తెచ్చుకుంటున్నారు. ఆ కేసులు తేలేవరకు వాటి జోలికి వెళ్లే పరిస్థితి లేదు. ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, హెచ్ఎండీఏ విభాగాల మధ్య సమన్వయం లోపమూ ఈ ప్రక్రియలో జాప్యానికి కారణమని చెబుతున్నారు. రెండు దశాబ్దాల నీటి నిల్వ, గ్రామ, రెవెన్యూ మ్యాపులను క్షుణ?ంగా పరిశీలించి ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తారు. తొలుత ప్రాథమిక ప్రకటన జారీ చేసి స్థానికుల అభ్యంతరాలు స్వీకరిస్తారు. తర్వాత హద్దులు నిర్ధారించి తుది నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఇప్పటికే చాలా చెరువులకు ప్రాథమికంగా నోటిఫై చేసినా తుది నోటిఫికేషన్ జారీ చేయలేదు.

**అవుటర్ లోపల ఆక్రమణల పర్వం**

అవుటర్ రింగ్‌రోడ్డు వరకు 222 దాకా చెరువులు హైడ్రా పరిధిలో ఉన్నాయి. 24 చెరువులకే తుది ప్రకటన పూర్తిచేశారు. చాలా చెరువుల్లో ఆక్రమణలు ఉన్నా తొలగింపు సాధ్యం కావడం లేదు. భారీ షెడ్లు వేసి వ్యాపారాలు చేస్తున్నారు. స్థానిక నాయకుల అనుచరులమని చెప్పుకొనే కొందరు శిఖం, ఎఫ్‌టీఎల్ భూముల్లో గుడిసెలు వేసి పేదలకు అద్దెకిస్తున్నారు. కొందరైతే విక్రయిస్తున్నారు. వీటిని తొలగించడానికి వెళ్తున్న అధికారులకు పేదల నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది.

హెచ్ఎండీఏ పరిధిలో తటాకాలు..

మొత్తం 3,500 అవుటర్ పరిధిలోనివి 222

# తటాకాలు.. కాలుష్య కాసారాలు



కోరుట్ల : కోరుట్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో చెరువులు మురుగు కాసారాలుగా మారాయి. కుంటలుగా మారుతున్నాయి. మండల పరిధిలోని 15 గ్రామాలు, పట్టణంతో కలిపి మొత్తం 60 చెరువులున్నాయి. ఇందులో ఎక్కువ తటకాల్లో నీరు కలుషితమవుతోంది. గ్రామాల్లోని ఇళ్ల నుంచి వెలువడే మురుగు నేరుగా చెరువులోకే చేరుతోంది. దీంతో పాటు కొట్టుకొచ్చే వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు చేరి దుర్గంధం వెదజల్లుతున్నాయి. కోళ్ల వ్యర్థాలను, చెత్తను చెరువుల్లో పడేస్తుండటంతో నీరు కలుషితమై చేపల పెంపకానికి తీవ్ర ఇబ్బందికరంగా మారిందని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు.

**సమస్య తీవ్రత ఇక్కడే..**యూసుఫ్‌నగర్ గ్రామాన్ని ఆనుకొని ఉన్న పెద్దచెరువులో ఇళ్ల నుంచి వెలువడే చెత్తను పడేస్తుండటంతో డంపింగ్‌యార్డును తలపిస్తోంది. అయిలాపూర్ కుమ్మరికుంటలో కోళ్ల వ్యర్థాలు, కల్యాణ మంటపాల్లోని ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, వ్యర్థాలను పడేస్తున్నారు. ఇక్కడి పెద్దచెరువులో యూసుఫ్‌నగర్, అయిలాపూర్ గ్రామాల మురుగు చేరుతోంది. గుంలాపూర్ గ్రామంలో ఇళ్ల నుంచి మురుగు కాలువలను నేరుగా చెరువుకు అనుసంధానించడంతో వ్యర్థ జలం కలుస్తోంది.

కోరుట్ల పట్టణంలోని మద్దుల చెరువు(మినీ ట్యాంక్‌బండ్)కు ఎగువనున్న పలు కాలనీలను అనుసంధానించడంతో చెరువంతా మురుగుతో నిండిపోతోంది. నీరు కలుషితమై ఏటా వేసవిలో వేల చేపలు మృత్యువాత పడుతున్నాయి.మద్దుల చెరువులో పాత ఇళ్లను కూల్చిన వ్యర్థాలను, మట్టిని, చెట్ల కొమ్మలను పడేసి పూడ్చటంతో చెరువు విస్తీరం అంతకంతకూ కుంచించుకుపోతోంది. ఎగువ నుంచి వ్యర్థాలు, మురుగు వచ్చి చేరుతున్నాయి.కోరుట్ల పట్టణానికి దిగువన కింది ప్రాంతంలో ఫుల్‌వాగు ఉంటుంది. పట్టణంలోని మురుగు వాగులో చేరుతోంది. ఈ వాగు ద్వారా దిగువన ఉన్న కల్లూరులోని పెద్దచెరువులో చేరుతోంది. చిత్రంలో కనిపిస్తోంది జోగినపల్లి గ్రామాన్ని ఆనుకొని ఉన్న పోతనికుం ట. ఊరిలోని మురుగు.. కాలువల ద్వారా వచ్చి ఈ తటాకంలో చేరుతోంది. మురుగుతో పాటు వ్యర్థాలు, ప్లాస్టిక్ గ్లాసులు, కవర్‌లు చేరడంతో కుంటలా తయారై దుర్గంధం వెదజల్లుతోంది.

# సంఘంలో చేరేలా.. పథకాలు దరిచేరేలా

సూర్యాపేట : మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వారికి పలు పథకాలు వర్తింపజేస్తుంది. స్త్రీనిధి రుణాలు అందించడంతో పాటు మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థికంగా చేయూతనిస్తోంది. వీటికి తోడు సంఘాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. సభ్యత్వం లేని మహిళలను చేర్పిస్తూ కొత్త సంఘాలను ఏర్పాటు చేస్తూ వాటిని పటిష‘ం చేసేలా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.

**సదస్సులతో అవగాహన**

ఇందుకు గతంలో సంఘం బాధ్యులుగా పనిచేసిన వారిని సీనియర్ పదాధికారులుగా ఎంపిక చేసి శిక్షణఇచ్చారు. వారు మండలానికి రెండు రోజుల చొప్పున సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులు ప్రతి సంఘం ఆర్థికంగా బలోపేతం కావడం, ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకోవడానికి దోహదపడతాయి. శిక్షణకు ముందుగా మండల సమాఖ్యతో పాటు ఆదర్శంగా నడుస్తున్న గ్రామైఖ్య సంఘాన్ని ఎంపిక చేశారు. మొదటి రోజు సంఘాల సమావేశాల నిర్వహణ తీరు, చర్చలు, సంఘంలో చేస్తున్న తీర్మానాలు, సభ్యులు మాట్లాడే విధానంపై పదాధికారులు పరిశీలిస్తున్నారు. రెండో రోజు లోపాలను వివరించి సవరణలు సూచిస్తున్నారు.

**సమావేశాలు ఇలా..**

ప్రతి జిల్లాకు ఎనిమిది మంది పదాధికారులతో కూడిన నాలుగు బృందాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తారు. ప్రతి నెల రెండు రోజుల చొప్పున ఆరు నెలల పాటు సమావేశాలు నిర్వహించి ప్రతి సంఘాన్ని బలోపేతం చేసేలా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, పుస్తకాల నిర్వహణ, కమిటీ ఏర్పాటుపై కార్యాచరణ చేపట్టారు.ఇప్పటికే కొన్ని మండల సమాఖ్యలకు అవగాహన సదస్సులు పూర్తి చేశారు. మండల సమాఖ్యలు పూర్తయిన తరువాత ఆయా సభ్యుల ద్వారా మిగిలిన సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

**పథకాల వినియోగానికి దోహదం**

అప్పారావు, డీఆర్డీవో, సూర్యాపేట

మహిళా సంఘాలు కేవలం రుణాలు తీసుకోవడానికే పరిమితం కాకుండా ప్రభుత్వ పథకాలను వినియోగించుకునేందుకు ఈ సదస్సులు దోహదపడతాయి. సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు వాటి నిర్వహణ, పనితీరుపై అవగాహన కల్పిస్తున్నారు.

# రివాబా.. ఇది సబబా? జడేజా భార్య వ్యాఖ్యలపై తీవ్ర దుమారం

టీమ్ ఇండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ బీజేపీ ప్రభుత్వంలోని మంత్రి రివాబా జడేజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. టీమ్ ఇండియా కల్చర్ నే అనుమానించేలా ఆమె మాట్లాడారు. 16 ఏళ్లుగా జాతీయ జట్టులో సభ్యుడిగా ఉన్న క్రికెటర్ కు భార్య అయి ఉండి, ఓ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగానూ కొనసాగుతున్న రివాబా అనవసర వివాదంలో చిక్కుకున్నారు. ఆమె ఏ ఉద్దేశంలో స్పందించారో కానీ.. సోషల్ మీడియా ట్రోలర్లకు దొరికారు.

ఇదే పనిగా నెటిజన్లు రివాబా నిబద్ధతను ప్రశ్నిస్తున్నారు. బాధ్యతాయుత పదవుల్లో, హెూదాలో ఉన్న మహిళగా ఇలా మాట్లాడడం సరికాదని తప్పుబడుతున్నారు. ఓవైపు తన భర్తకు టీమ్ ఇండియా టెస్టు వైస్ కెప్టెన్ హెూదా, వన్డేల్లో పునరాగమనం దక్కగా ఇలాంటి సమయంలో రివాబా ప్రవర్తించిన తీరు సరిగా లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, తన వ్యాఖ్యలు



ఇంతటి చర్చకు దారితీస్తాయని ఆమె ఊహించినట్లు లేదు. పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నా ఎలా స్పందించాలో తెలియక మిన్నకున్నారా? లేకపోతే విషయం తనవరకు చేరలేదా? అన్నది తెలియాల్సి ఉంది.

**ఎవరి ఇష్టం వారిది..** కొందరు టీమ్ ఇండియా ఆటగాళ్లు విదేశీ పర్యటనల సందర్భంగా చెడు వ్యసనాలకు లోనవుతారని రివాబా అన్నారు. తన భర్త జడేజా మాత్రం అలాంటివాడు కాదని పొగిడారు. ఎక్కడకు వెళ్లినా ఆయన బాధ్యతగా నడుచుకుంటారని వ్యాఖ్యానించారు. అయితే, తన భర్తను బంగారం అని పొగిడే క్రమంలో రివాబా కాస్త వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సహజంగా ఏ దేశ క్రికెటర్లయినా విదేశీ టూర్లకు వెళ్లిన సమయంలో అక్కడి నగరాలు, ప్రదేశాల సం దర్శకు వెళ్తారు. లాంట్ టూర్ అయితే ఇలాంటి మరీ సహజం. కొం దరు నైట్ లైఫ్ ఎంజాయ్ చేసేందుకు పబ్ లకు, మార్కెట్లను సందర్శి స్తారు. దీనికి మేనేజర్, కోచ్, కెప్టెన్ పర్మిషన్ కూడా తీసుకుంటారు. ఇక అక్కడ ఏం అలవాటు చేసుకున్నారు? అన్నది తర్వాతి విషయం. కానీ, రివాబా దానిని ప్రస్తావించడం సరైనది కాదని నెటిజన్లు అంటున్నారు.

**సంప్రదాయవాది రివాబా...** రవీంద్ర జడేజా భార్యగా రివాబాకు మంచి గుర్తింపే ఉంది. బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికకూ అది ఉపయోగపడింది. ఇటీవల మంత్రి కూడా అయ్యారు. ఇక రివాబా భారతీయ సంప్రదాయాలను బాగా ఆచరిస్తారు. గ్రౌండ్ లోనే భర్త జడేజా పాదాలకు నమస్కరిస్తున్న ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. మిగతా క్రికెటర్ల భార్యల్లా కాకుండా చీరకట్టులో గ్రౌండ్ కు వస్తుంటారు. అలాంటి రివాబా అనవసరంగా నోరు జారి విమర్శలకు గురవుతున్నారు. తన భర్త ప్రవర్తనను మెచ్చుకుని ఉంటే సరిపోయేది. కానీ, ఆ క్రమంలో మిగతా క్రికెటర్ల జీవన శైలిని కించపరిచేలా మాట్లాడాడం సరికాదని మర్చిపోయారు. మరి దీనిపై ఆమె ఎలాంటి స్పందన వ్యక్తం చేస్తారో చూడాలి.

# సూర్యఘర్ దిశగా అడుగులు

పరిగి : పరిగికి చెందిన ఉపాధ్యాయుడు సూర్యఘర్ బిజిలీ యోజనతో గతేడాది మూడు కిలోవాట్ల సౌర ప్లాంటును ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి రూ.78వేల రాయితీ అందింది. నెలకు 200 యూనిట్లను ప్రభుత్వానికి అందజేస్తున్నారు. నాలుగు ఫ్యాన్లు, వాషింగ్ మిషన్, బోరు, వాటర్ హీటర్, ఫ్రిజ్‌ను వినియోగిస్తున్నారు. జీరో బిల్లు వస్తోంది. విద్యుత్తు ఛార్జీల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించడంతో పాటు సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పేద, మధ్య తరగతి వర్గాల గృహ వినియోగ విద్యుత్తు ఛార్జీలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి 'సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని ప్రారంభించింది. పర్యావరణంపై అధికారులు చైతన్యం తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే కొందరు చక్కగా వినియోగించుకుంటున్నారు.

**జిల్లాలో ఏడు గ్రామాలు**రెడ్కో అధికారులు జిల్లాలో మర్పల్లి మండలం పట్లూరు, మర్పల్లికలాన్, తాండూరు మండలం కరణ్‌కోట్, కుల్కచర్ల,



మోమిన్‌పేట, బషీరాబాద్, దౌల్తాబాద్ గ్రామాలను ఎంపిక చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఐదువేల జనాభా పైబడి ఉన్న గ్రామాలను గుర్తించిన అధికారులు తొలి దశలో సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తున్నారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో రోజుకు 8,040 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది.

**ఆదర్శంగా మారితే..**

తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (రెడ్కో) ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామాలను ఎంపిక చేయనుంది. ఏ గ్రామంలో అయితే ఎక్కువగా సౌరప్లాంట్లను ఏర్పాటు చేసుకుని విద్యుత్తు వినియోగంలో పురోగతి సాధిస్తే రూ.కోటి ఆ గ్రామానికి కేంద్రం నజరానాగా అందించనుందని అధికారులు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై ఏర్పాటు చేసేందుకు డీపీఆర్‌ను తయారు చేసే పనిలో రెడ్కో అధికారులు నిమగ్నమయ్యారు.

**సద్వినియోగం చేసుకోవాలి–** శ్రీనివాసరావు, జిల్లా మేనేజర్, రెడ్కో

విద్యుత్తు ఛార్జీల నుంచి ఉపశమనంతో పాటు, కోతలు లేకుండా విద్యుత్తును సౌరప్లాంట్ల ద్వారా పొందవచ్చు. వీటి ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు అదనపు ఆదాయాన్ని ఆర్జించవచ్చు.

# పాత వస్తువులు ఆన్‌లైన్‌లో అమ్మేద్దామా!

హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు పలు నగరాల్లో ఆన్‌లైన్ స్క్రాప్ కలెక్టింగ్ సంస్థలు ఉన్నాయి. పాత న్యూస్ పేపర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, స్టీలు గిన్నెలు, ఇత్తడి సామగ్రి, ఇనుము, అల్యూమినియం పాత్రలు, టైర్లు, వైర్లు, పాత వస్త్రాలు, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు, పాడైపోయి



న రిఫ్రిజరేటర్లు, వాషింగ్ మెషిన్లు, ఇలా అదీ ఇదీ అని కాకుండా.. పనికిరాని వస్తువు ఏదైనా విక్రయించొచ్చు. ఇష్టమైతే ఉచితంగానూ ఇవ్వొచ్చు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నామంటే చాలు. వాళ్లే ఇంటికొస్తారు. వస్తువుల బరువు కొలిచి ఆన్‌లైన్ వేదికలో ఉంచిన ధరల ప్రకారం డబ్బు చెల్లిస్తారు. స్క్రాప్‌క్యూ, ఎంఎస్ స్క్రాప్ బయ్యర్స్, క్రాబ్బిన్, స్క్రాపిట్, రీయూజ్, స్క్రాప్ జోన్ వంటి సంస్థలు ఆన్‌లైన్ వేదికల ద్వారా, యాప్ రూపంలో అందుబాటులో ఉన్నాయి.

# ఆధార్ తరహాలో భూధార్

హైదరాబాద్: రైతులు.. పట్టాదారులకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం 'భూధార్' పేరుతో సంబంధిత యజమానులకు కార్డులివ్వనుంది. ఆధార్ తరహాలో 14 అంకెలున్న భూధార్ కార్డులను యూఎల్ పిన్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా జారీచేయనుంది. ఇందుకు పైలెట్ ప్రాజెక్ట్‌గా రంగారెడ్డి జిల్లాలోని 69 గ్రామాలను రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా



భూవివాదాలు, ఆక్రమణలున్న నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

**గ్రామ నక్షాలు.. రెవెన్యూ రికార్డులు**

భూధార్ కార్డుల జారీకి ముందు రెవెన్యూ అధికారులు ఒక సర్వే నంబర్‌కు సంబంధించిన వివరాల కోసం.. గ్రామనక్షాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తారు. సేత్వారు, ఆర్ఓఆర్ రికార్డులను ప్రామాణికంగా తీసుకుని.. క్షేత్రస్థాయిలో సర్వే చేస్తారు. దస్త్రాల పరిశీలన పూర్తయ్యాక భూధార్ కార్డులకు తెలంగాణ సర్వే, సరిహద్దు చట్టం సెక్షన్6(1) ప్రకారం చట్టబద్ధత కల్పించనున్నారు

# ఐదేళ్లూ.. గుర్తుకురాని జనాలు



హైదరాబాద్ : గుంతల రోడ్లు, వీధుల్లో మురుగు, వెలగని వీధిదీపాలు, చెత్తకుప్పలు.. నగర ప్రజలను నిత్యం వేధిస్తోన్న సమస్యలివి. ఆయా సమస్యలను పరిష్కరిస్తారనే ఉద్దేశంతో గెలిపించుకున్న కార్పొరేటర్లు సైతం పట్టించుకోలేదు. కొందరు అధికారులతో మాట్లాడి కనీస సౌకర్యాలను మెరుగుపరుస్తుంటే.. మెజార్టీ నేతలు రాజకీయాలు, వ్యాపారాలకు పరిమితమయ్యారు. ప్రస్తుత పాలకమండలిలో దాదాపు నాలుగో వంతు నేతలు గెలిచిన మూడేళ్లకే కండువాలు మార్చేశారు. 90శాతం పాలకమండలి సమావేశాలు రాజకీయ విమర్శలు, తోపులాటలు, ఆందోళనలతోనే ముగిశాయి. ఫిబ్రవరి 11, 2026తో ప్రస్తుత పాలకమండలి గడువు ముగియనుందని, కనీసం జరుగనున్న చివరి సాధారణ సర్వసభ్య సమావేశంలోనైనా దీర్ఘకాల సమస్యలపై చర్చ జరపాలని నగరవాసులు కోరుకుంటున్నారు.

**కండువాలు మార్చారు..**

గత బల్దియా ఎన్నికల్లో భారాస అత్యధిక స్థానాలు గెలుచుకోవడంతో.. మేయర్, ఉపమేయర్ పదవులు దక్కాయి. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఉపమేయర్ శ్రీలతారెడ్డితోపాటు.. భారాస, భాజపా నుంచి పలువురు కార్పొరేటర్లు హస్తం పార్టీలోకి మారారు. దాంతో కాంగ్రెస్ బలం ఇద్దరి నుంచి 24కు పెరిగింది. అందులో కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన వారు ముగ్గురున్నారు.

150 డివిజన్లలో ప్రస్తుతం 146 మంది కార్పొరేటర్లు మాత్రమే ఉన్నారు.

ఇద్దరు మరణించగా.. మరో ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలిచారు.

**రెండు మూడు మినహా**

ప్రతి మూడు నెలలకోసారి సాధారణ సర్వసభ్య సమావేశం జరగాలి. ఆ లెక్కన.. ఇప్పటివరకు సాధారణ, ప్రత్యేక కలిపి 22 నుంచి 24 సమావేశాలు జరిగాయి. అందులో రెండు, మూడు సమావేశాలు మినహా.. మిగిలినవన్నీ గొడవలు, ధర్నాలతో ముగిశాయి.

# నాణ్యతకు పాతర.. వసూళ్ల జాతర



హైదరాబాద్: విద్యుత్తు పనుల్లో కొందరు గుత్తేదారుల నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం విజిలెన్స్ విచారణలో బయటపడుతున్నాయి. వినియోగదారుల నుంచి అంచనాల పేరుతో పనుల కోసం అధికంగా డబ్బు వసూలు చేస్తున్నా.. నిబంధనల మేరకు నాణ్యతగా పనులు పూర్తి చేయకుండా గుత్తేదారులు కక్కుర్తి ప్రదర్శిస్తున్నారు. వీటి పర్యవేక్షణకు అధికారులు 10 శాతం సూపర్‌విజన్ ఛార్జీలు వసూలు చేస్తున్నా.. పనులు చేసేది వారి బినామీలే కావడంతో ఎలా జరుగుతున్నాయో పట్టించుకోవడం లేదు. వీరి నిర్లక్ష్యం విద్యుత్తు ప్రమాదాలకు కారణమవుతోంది. దీనిపై ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ముఖ్య విద్యుత్తు తనిఖీ అధికారి (సీఈఐజీ) కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

పర్యవేక్షణ మరిచి.. వినియోగదారులు విద్యుత్తు కనెక్షన్ కోసం దరఖాస్తు చేస్తే సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి టెస్ట్ రిపోర్ట్ ఇస్తారు. దాని ఆధారంగా సమీపంలోని విద్యుత్తు స్తంభం నుంచి కనెక్షన్ ఇవ్వొచ్చా? లోడ్‌ను బట్టి సొంతంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందా? అనేది పరిశీలించి నివేదిక ఇచ్చాక అంచనాలు రూపొందిస్తారు. ఈ పనులకు అయ్యే ఖర్చును వినియోగదారులే భరించాలి. పనులు మాత్రం డిస్కం ధ్రువీకరించిన గుత్తేదారులు చేపడతారు. సామగ్రిని డిస్కం తన స్టోర్‌ల నుంచి సరఫరా చేస్తుంది. పనులు ప్రమాణాల మేరకు చేశారా లేదా అనేది అధికారులు పరిశీలించాలి. వినియోగదారులకు అవగాహన లేకపోవడంతో అధికారులు, గుత్తేదారులు ఆడిందే ఆటగా మారింది. వీరి నిర్లక్ష్యం విద్యుదాఘాతాలకు దారితీస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. గచ్చిబౌలి సబ్ డివిజన్ నల్లగండ్ల సెక్షన్, ఓల్డ్ బోయిన్‌పల్లి సెక్షన్ పరిధిలో ఎర్తింగ్, కేబుల్ పనుల్లో నాణ్యత పాటించలేదని విజిలెన్స్/ డీపీఈ విభాగాల తనిఖీల్లో బయటపడ్డాయి. పెద్దఎత్తున ఈ తరహా లోపాలు బయటపడే అవకాశం ఉంది.

# కాచిగూడ.. ఆక్రమణల చీడ



కాచిగూడ : నగరం నడిబొడ్డున ఉన్న కాచిగూడలోని రైల్వే స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. చుట్టూ అనేక బస్తీలు, మురికివాడలు ఉండడంతో కొందరు క్రమేణా రైల్వే స్థలాల్లోకి చొచ్చుకొచ్చి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికే చాలా స్థలం కబ్జా కోరల్లోకి వెళ్లింది. కొత్తగా భారీ స్థాయిలో ఆక్రమణనకు కబ్జాదారులు తెరలేపారు.

నిజాం నవాబుల కాలంలో..: ఏడో నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ హయాంలో 1916లో కాచిగూడ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. నిజాం నవాబు రైల్వే అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో స్థలాన్ని కేటాయించారు. తర్వాత క్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటైంది. రైల్వే ఆస్తులు, స్థలాలను ఎస్టేట్ విభాగం వారు పర్యవేక్షిస్తారు. స్థానిక రైల్వే అధికారులు, రైల్వే రక్షక దళం (ఆర్పీఎఫ్)రైల్వే స్థలాలను పర్యవేక్షించాల్సి ఉంది.

కొన్ని నెలల క్రితమే బీజం..

నింబోలిఅడ్డ వైపున కొన్ని నెలల క్రితమే రైల్వే ప్రహరీని అక్రమార్కులు కూల్చివేశారు. చెట్లను తొలగించి స్థలాన్ని చదును చేశారు. నిర్మాణం కోసం సిమెంట్ ఇటుకలను తెచ్చి పెట్టారు. ఏ క్షణంలోనైనా నిర్మాణ పనులు చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

| | |
|---|---|
| కాచిగూడ రైల్వేస్టేషన్ విస్తీర్ణం (ఎకరాల్లో) స్థలాలు | 100 |
| స్టేషన్ భవనం, ప్లాట్‌ఫాంలు | 10 |
| రైల్వే క్వార్టర్స్ | 15 |
| అక్రమార్కులు చదును చేసిన స్థలం | 1000 చదరపు గజాలు |
| మార్కెట్ విలువ | రూ.10 కోట్లు |

# ఇది బరువైన మోసం గురూ..

నగరానికి చెందిన ఓంకార్ వాహిని అనే మహిళ ఓ సంస్థ కొత్తపేట బ్రాంచ్‌లో బరువు తగ్గించే ప్యాకేజీకి రూ.2,47,800 చెల్లించారు. ఐదు సెషన్ల తర్వాత తీవ్రమైన దురద, ఒళ్లు నొప్పులు, డీహైడ్రేషన్ సమస్యలు ఎదుర్కొన్నారు.సిబ్బంది పట్టించుకోకపోవడంతో శస్త్రచికిత్స అనివార్యమైంది. ఆమె వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించగా.. పూర్తి రీఫండ్‌తో పాటు పరిహారం, కేసు ఖర్చులు లభించాయి. బరువు తగ్గించే చికిత్సలు అందించే కేంద్రాలపై జిల్లా కమిషన్లకు పలు ఫిర్యాదులు అందుతున్నాయి. మోసపూరిత వాగ్దానాలు, చికిత్స వల్ల ఉత్పన్నమైన ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. రీఫండ్ అడిగితే మొహం చాటేస్తున్న సందర్భాలు ఉన్నాయి. హైదరాబాద్‌తో పాటు పలు నగరాల్లో నమోదవుతున్న ఈ తరహా కేసులు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.

మోసపూరిత ప్రకటనలు: సామాజిక మాధ్యమాల్లో, ప్రకటనల్లో 30 రోజుల్లో 5 కిలోలు తగ్గొచ్చు అంటూ ప్రచారం చేస్తున్నాయి. కానీ ఫలితాలు లేవు.

ఆరోగ్యానికి హాని: చికిత్సలో లోపాలతో తలనొప్పి, రక్తపోటు పెరగడం, చర్మ సమస్యలు తలెత్తుతున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య స్థితిని పరిగణనలోకి తీసుకోకపోవడంతో శస్త్రచికిత్సలు అనివార్యమవుతున్నాయి.

విచారణల్లో గుర్తించిన అంశాలివే..

సేవాలోపాలు: సెషన్లు పూర్తి చేయకపోవడం, రీఫండ్ తిరస్కరణ, దురుసు ప్రవర్తన వంటి ఫిర్యాదులు నమోదవుతున్నాయి.

లైసెన్స్ లేకుండానే: అనుమతులు లేకుండానే అనేక చికిత్స కేంద్రాలు నగరంలో నడుస్తున్నాయి.

# అక్రమాల కట్టడితోనే ఉపాధి!

కొత్తగూడెం: ఉపాధి హామీ పథకం పనులపై గతేడాది నిర్వహించిన సామాజిక తనిఖీల్లో భారీగా అక్రమాలు వెలుగుచూశాయి. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో ఉపాధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి సిబ్బందికి రూ.1,39,000 జరిమానా విధిస్తూ డీఆర్‌డీఓ ఆదేశాలు జారీ చేశారు. రూ.10,36,271 రికవరీ చేయాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగులు, బినామీల పేర్లపై మస్టర్లు వేసి సొమ్ము కాజేసినట్లు తనిఖీ బృందాలు గుర్తించాయి.

ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నడుంబిగించింది. సామాజిక తనిఖీ వ్యవస్థను బలోపేతం చేయటంపై దృష్టిసారించింది. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో కొన్నేళ్లుగా జరుగుతున్న అక్రమాలకు సంబంధించి రికవరీ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. ఈనేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం క్షేత్రస్థాయిలో అక్రమాలకు చెక్ పెడుతుందని అధికారులు భావిస్తున్నారు.

**కొండంత అక్రమం.. గోరంత స్వాధీనం**

ఉపాధి పనులపై గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి అక్రమాలను వెలికితీస్తారు. ఒక్కో మండలంలో ఎంతమొత్తం పక్కదారి పట్టిందో తనిఖీ బృందాలు ప్రాథమిక నివేదిక రూపొందిస్తాయి. కొన్ని మండలాల్లో ప్రాథమికంగా రూ.లక్షల్లో అక్రమాలను గుర్తించినా రికవరీకి వచ్చేసరికి రూ.వేలల్లో ఉండటం గమనార్హం. ఉన్నతాధికారులు పునఃపరిశీలన తర్వాత మొత్తం విలువను పూర్తిగా తగ్గించేస్తున్నారు. 2021 నుంచి 2024 (నవంబరు నాటికి) ఖమ్మం జిల్లాలో రూ.42,24,157 అక్రమాలను గుర్తిస్తే రూ.12,64,015 మాత్రమే రికవరీ చేశారు. భద్రాద్రి జిలాలో రూ.21,62,726 అక్రమాలు జరిగితే రూ.10,50,897 స్వాధీనపరచుకున్నారు.



'ఉపాధి హామీ పనుల రికార్డులను మండలాల వారీగా తీసుకున్నాం. వాటి ఆధారంగా తనిఖీలు జరుగుతున్నాయి' అని భద్రాద్రి కొత్తగూడెం డీఆర్‌డీఓ అదనపు పీడీ రవి 'కు తెలిపారు.

**ఆరు నెలలకోసారి తనిఖీలు**

ఉపాధిహామీ పనుల తీరుపై సాధారణంగా ఆరు నెలలకు ఒకసారి సామాజిక తనిఖీలు నిర్వహించాలి. కానీ ఏటా ఒక్కసారి మాత్రమే తనిఖీలు జరపటం వల్ల అవినీతి పెరిగిపోతోంది. కేంద్ర ప్రభుత్వ తాజా నిబంధనల ప్రకారం ఏటా రెండుసార్లు సామాజిక తనిఖీలు నిర్వహించాల్సిందే. గతంలో ఉపాధిహామీ పనుల రికార్డులను ఎప్పటికప్పుడు సమర్పించకపోయినా తనిఖీలు నిర్వహించారు. ఇకపై పనులు జరిగిన తీరుపై రూపొందించిన రికార్డులను అధికారులకు అందజేసిన తర్వాతే తనిఖీలు చేపడతారు.

గతంలో అవినీతి సొమ్ము రికవరీకి గడువు ఉండేది కాదు. ఇకపై నిర్ణీత సమయంలోపు చెల్లించాల్సి ఉంటుంది. ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు బాధ్యులైనవారు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే విధుల నుంచి తొలగించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలి. సామాజిక తనిఖీలపై గ్రామసభలు పక్కాగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశించింది.

# ఏళ్ల కల.. సాకారం దిశగా..

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్తు సంస్థ సర్కిల్ (ఎస్‌ఈ) కార్యాలయానికి సొంత భవనం సమకూరబోతోంది. 2016 అక్టోబర్ 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటైంది. అప్పటి నుంచి లక్ష్మీదేవిపల్లిలోని 33/11కేవీ ఉపకేంద్రం పక్కనే ఓ చిన్న రేకులషెడ్డు నిర్మించి ఎస్‌ఈ కార్యాలయం అని బోర్డు అమర్చారు. రాష్ట్రంలోనే అతిపెద్ద విస్తీర్ణం, అత్యధిక విద్యుత్తు కనెక్షన్లు కలిగిన ఈ జిల్లాలో సర్కిల్ కార్యాలయం లేకపోవటం ఇన్నాళ్లు వెలితిగా ఉండేది. ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యుత్తు సంస్థ అధికారులు అనేకమార్లు ప్రభుత్వానికి, ఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులకు దరఖాస్తులు సమర్పించారు. ఎట్టకేలకు కొత్తగూడెం సర్కిల్ కార్యాలయానికి సొంత భవనం నిర్మించేందుకు ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పచ్చజెండా ఊపారు.

**రూ.1.90 కోట్లు మంజూరు**

కొత్తగూడెం నడిబొడ్డున ఎస్‌ఈ, డీఈ కార్యాలయాల నిర్మాణానికి ఎన్‌పీడీసీఎల్ రూ.1.90 కోట్లు మంజూరు చేసింది. భజనమందిర్ రోడ్డు వెంట గల శ్రీరామచంద్ర బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న డీఈ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దీనిని తొలగించి స్థలాన్ని చదును చేశారు. ఇక్కడ జీం2 పద్ధతిలో ఎస్‌ఈ, డీఈ కార్యాల



య భవనాలు నిర్మించనున్నారు. కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం డివిజన్ల పరిధిలో తొమ్మిది సబ్ డివిజన్లు, 77 ఉపకేంద్రాలు ఉన్నాయి. జిల్లాలో 4,62,251 విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటిలో గృహ విద్యుత్తు కనెక్షన్లు (కేటగిరీ–1): 3,49,150, వాణిజ్య కనెక్షన్లు (కేటగిరీ–2): 42,926, వ్యవసాయ కనెక్షన్లు (కేటగిరీ–5): 58,357 ఉన్నాయని వెల్లడించారు. మిగిలినవి పరిశ్రమలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, వాటర్ వర్క్స్ కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 'జీం2 పద్ధతిలో భవనం నిర్మించబోతున్నాం. కిందిభాగాన్ని పార్కింగ్‌కు వదిలేస్తాం. మొదటి అంతస్తులో సర్కిల్ కార్యాలయం, రెండో అంతస్తులో డీఈ కార్యాలయం ఉంటాయి. తొమ్మిది నెలల్లో పనులు పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించాం' అని ఎస్‌ఈ జి.మహేందర్‌కు తెలిపారు.

## రైతుకు 'నిమ్మ'ళం కరవు

వెంకటగిరి: కనీస గిట్టుబాటు లేకపోవడంతో నిమ్మ రైతులు విలపిస్తున్నారు. కోత, మార్కెట్ రవాణా ఖర్చులు సైతం దక్కకపోవడంతో లబోదిబోమంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గూడూరు నిమ్మ మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ నుంచి వ్యాపారులు ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి చేస్తుంటారు.

**దిగజారిన ధరలు..**

గూడూరు మార్కెట్‌లో కిలో నిమ్మ రూ.7 నుంచి 12 మధ్య ఉంది. మూడు వారాలుగా ఇవే ధరలు. కోత, రవాణా ఖర్చులు కలిపి 50కిలోల కాయలను మార్కెట్‌కు చేర్చాలంటే రూ.320 నుంచి 400 వరకు అవుతోంది. కిలో రూ.10 చొప్పున అమ్మినా 500 వస్తోంది. దానిలో 10శాతం కమీషన్ ఇవ్వాలి. చివరకు రైతుకు ఏమీ మిగలడం లేదు.



కాయలు తెంచకుంటే తోటలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. ఇలాచేస్తే తిరిగి పూత రావడానికి ఎక్కువ కాలం పడుతుంది. నవంబరు, డిసెంబరులో పూతవస్తే మార్చి, ఏప్రిల్‌లో కోతకు వస్తాయి. అప్పుడు మంచి ధర ఉంటుంది. ఆ కారణంగా ఇప్పుడు ధర లేకున్నా కాయలు తెంచుతున్నామంటున్నారు రైతన్నలు.

**గల్లీ నుంచి.. దిల్లీ దాకా..** ఇక్కడ నుంచి.. పొరుగు రాష్ట్రాలతో పాటు దిల్లీ, జైపుర్, ఆగ్రా, గ్వాలియర్, పట్నా, కోల్‌కతా వంటి నగరాలకూ పంపిస్తుంటారు. రోజూ 600 నుంచి 700 టన్నుల సరకు రవాణా చేస్తారు. అక్కడా ధర లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు.

## కన్నీటి మేట

చిత్తూరు :చిత్రంలోని రైతు పేరు శ్రీనివాసులనాయుడు. కేవీబీపురం మండలం కళత్తూరు రెవెన్యూ పరిధిలో 14 ఎకరాల పొలంలో వరద సృష్టించిన బీభత్సానికి ఇసుక మేట వేసింది. ఎకరాకు రూ.లక్ష వెచ్చించి పొలాలు యథాస్థితికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పొలం చుట్టూ రూ.4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రాళ్ల కంచె, మూడు మోటార్లు, విద్యుత్తు నియంత్రికలు ఎక్కడ ఉన్నాయో ఇప్పటికీ జాడలేదు. ఇలాంటి కష్టాల కన్నీటిగాథలు కళత్తూరు, పాతపాళ్లెం, ఎస్ఎల్‌పురం, ఓళ్లూరు గ్రామాల్లో వందలసంఖ్యలో ఉన్నాయంటే అతిశయోక్తికాదు.

రాయలచెరువు గండి రైతుల కంట కన్నీటి ఇసుక మేటలు నింపింది. చెరువు కింద ఆయకట్టు 1200 ఎకరాలే అయినప్పటికీ అనధికారికంగా మరో 200 ఎకరాలు సాగు చేస్తున్నారు. గండిపడి 38 రోజులు పూర్తవుతున్నా సాధారణ స్థితికి చేరుకోక సుమారు 874 మంది రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పంటపొలాల్లో నిండిన ఇసుక, బండరాళ్లు, వ్యర్థాలను తొలిగించేందుకు కొంతమంది ఉపక్రమించే



ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదు. రెండు నుంచి నాలుగు అడుగుల మేర పేరుకుపోవడంతో జీవనం దుర్భరంగా మారనుంది. బతుకుదెరువుకు వలసలు తప్పవని కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వమే ఇసుక, రాళ్లు, వ్యర్థాలను తొలిగిస్తే తమకు బాసటగా నిలిచినట్లు ఉంటుందని కర్షకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**త్వరలో చేయూత?**

రైతులకు నెలరోజుల్లో ప్రభుత్వం చేయూతనిస్తుందని ఇటీవల కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు పశువులు, ఇళ్ల మరమ్మతులకు ప్రభుత్వం అందించిన సాయాన్ని పంపిణీ చేశామన్నారు. పంటనష్టంపై సర్వేలు పూర్తయిన వెంటనే బాధితులను సాయం అందుతుందన్నారు.

## ఆలూరులో ఖద్దరు పవర్

కర్నూలు: ఆలూరు నియోజకవర్గ పరిధిలో పవన విద్యుత్తు సంస్థల పనుల్లో 'ఖద్దరు' జోక్యంతో ఆయా సంస్థల యాజమాన్యాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. తెదేపాకు చెందిన కొందరు స్థానిక నేతలు జోక్యం చేసుకొని దందా చేయడం వివాదాస్పదంగా మారింది. సంస్థ చేపట్టే సివిల్ పనులు తమతోనే చేయించుకోవాలని ఓ వైపు తెదేపా నేతలు, మరోవైపు వైకాపా నేతలు తీవ్రమైన ఒత్తిళ్లు తెస్తున్నారు. ఆస్పరి, చిన్నహొతూరు గ్రామాల పరిధిలో చేస్తున్న పనులను అడ్డగించడంతో వివాదం తలెత్తింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వివాదం రాత్రి వరకు కొనసాగింది.

పవన విద్యుత్తు సంస్థల్లో కీలకమైన నిర్మాణ పనులను వైకాపాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే దక్కించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయన ఆ పార్టీకి చెందినవారినే పనుల్లో నియమించుకోవడం, వారికే ప్రాధాన్యం ఇస్తుండటంతో వివాదాలకు ఆజ్యం పోసినట్లైంది. ఇప్పటికే పలు ఒప్పందాలు కుదుర్చుకోవడంతో పాటు పనులు ప్రారంభించారు. ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా వైకాపాకు చెందిన విరూపాక్షి ఉండగా... తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వైకుంఠం జ్యోతి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. తాము స్థానిక ఎమ్మెల్యే మనుషులమని చెప్పి పలువురు వైకాపా నాయకులు సంస్థలో చేయాల్సిన పనులు ఇప్పటికే దక్కించుకున్నారు. సదరు సంస్థ అద్దె ప్రాతిపదికన తీసుకునే వాహనాలు వైకాపా వారే ఏర్పాటు చేసినట్లు సమాచారం.

పనులన్నీ వైకాపా వారికే ఎలా కట్టబెడతారని ఆయా సంస్థల యాజమాన్యాలపై స్థానిక తెదేపా నేతలు తిరగబడటం ఉద్రిక్తంగా మారింది. ఇరుపార్టీల వారికి సమాన అవకాశాలు కల్పించాలి.. తొలి ప్రాధాన్యం తెదేపా వారికే ఇవ్వాలని పట్టుబట్టారు. ఆ మేరకు దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే పనులు చేయనివ్వమని హుకుం జారీ చేశారు.

విషయాన్ని ఆస్పరికి చెందిన తెదేపా నేతలు సోమవారం రాత్రి ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి జ్యోతి దృష్టికి తీసుకెళ్లారు. వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కరించుకొనేందుకు వీలుగా సంస్థ ప్రతినిధులు ఇరు పార్టీల నాయకులతోనూ చర్చలు జరుపుతున్నట్లు

# ఎరువులున్నా ఎదురీత



చిత్తూరు : యూరియా పంపిణీపై ఖరీఫ్‌లో ఎదురైన ఉదంతాలతోనూ అధికారులు కళ్లు తెరవలేదు. ఫలితంగానే ఇప్పుడు పొలాల చుట్టూ తిరగాల్సిన కర్షకులు దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రైతులకు ఫోన్లు చేసి వారి అభిప్రాయాలు తెలుసుకోగా ఎరువుల లభ్యతలో తిరుపతి 18వ, చిత్తూరు 26వ స్థానంలో నిలిచింది.

**కృత్రిమ కొరత సృష్టిస్తూ**

జిల్లాలోని హోల్‌సేల్ ఎరువుల వ్యాపారుల వద్ద సరిపడా నిల్వలున్నా వారు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మరోసారి వస్తుందో రాదో అని చెబుతూ రిటైల్‌గా కొద్ది మొత్తంలోనే అమ్ముతున్నారు. దాంతో వారు రైతులకు ఇదే విషయం చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అన్నదాతలు ఆలస్యం చేస్తే మళ్లీ దొరుకుతుందో లేదోనని భావించి మూడు–నాలుగు బస్తాలు ఇంట్లో ఉంచుకుంటున్నారు. చిత్తూరు జిల్లాలో జనవరి నుంచి రబీ ఊపందుకుంటుంది. ఇప్పుడు పెద్దగా డిమాండ్ లేకపోయినా ముందు జాగ్రత్తగా కొందరు నిల్వ చేసుకుంటున్నారు. అదేబాటలో మిగతా రైతులూ వెళ్తున్నారు. ఫలితంగా ఎరువుల లభ్యతలో చిత్తూరు చిట్టచివరి స్థానంలో ఉంది. తిరుపతిలోనూ ఇదే పరిస్థితి.

**ఆర్ఎస్‌కేలలో ఇవ్వకుండా** ఏ మండలానికి ఎంత యూరియా అవసరమో ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలనే విషయాన్ని అధికారులు పట్టించుకోవడంలేదు.

క్షేత్రస్థాయిలోని ఆర్ఎస్‌కేల్లో పంపిణీ సక్రమంగా లేదు. కొందరు సిబ్బంది నిల్వలున్నా లేవని తిప్పిస్తున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాలకు సమీపంలో ఇలాంటి దుస్థితి నెలకొంది.

ఉదాహరణకు యాదమరి మండలంలోని అన్నదాతలను ఆర్ఎస్‌కేల సిబ్బంది చిత్తూరుకు పంపిస్తున్నారు.

**అధిక ధరకు విక్రయిస్తే చర్యలు**

చిత్తూరు జిల్లాలో యూరియా కొరత లేదని, రబీ సీజన్‌కు అన్ని పంటలకు 20,183 టన్నుల యూరియా అవసరమని ప్రణాళిక సిద్ధం చేశామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష? తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో తగినంత యూరియా అందుబాటులో ఉందని, ఈ నెలాఖరుకు 600 టన్నులు జిల్లాకు రానున్నదని చెప్పారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి కృత్రిమ కొరత సృష్టించినా.. అధిక ధరకు విక్రయించినా లైసెన్సు రద్దు చేసి, చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చిత్తూరు జిల్లాలో అక్టోబరు– డిసెంబరు వరకు

అవసరం (టన్నుల్లో) : 5,747అందుబాటులో ఉన్నది : 6,617

అక్టోబరు నుంచి డిసెంబరు 15 వరకు విక్రయించింది 4,217

# నాణ్యత దారి తప్పింది



నంద్యాల : మండలం బిల్లలాపురంలో ఉపాధిహామీ నిధులు వెచ్చించి రహదారి నిర్మించారు. పనుల్లో నాణ్యత లేనట్లు అధికారులు గుర్తించారు. రూ.20,991 రికవరీ చేయాలని ఆదేశించారు.

జిల్లాలో రహదారులు, భవన నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు పనులు చేపట్టారు. చాలా ప్రాంతాల్లో నాణ్యత తేలిపోయింది. కమీషన్లకు కక్కుర్తి పడిన కొందరు గుత్తేదారులతో కుమ్మక్కయ్యారు. ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారు. జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో ఏడాది కాలంలో జరిగిన పనులపై నాణ్యత విభాగం అధికారులు తనిఖీలు జరపగా అక్రమాలు బయటపడ్డాయి.

**పల్లె పండగలోనూ నిధుల స్వాహా**

జిల్లాలో పల్లె పండగ కింద ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాలు, శ్రీశైలం నియోజకవర్గంలో ఐదు, బనగానపల్లి ఐదు, నంద్యాల రెండు, పాణ్యం రెండు, నందికొట్కూరు ఐదు, డోన్ నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో గతేడాది డిసెంబరు నుంచి ఇప్పటి వరకు చేసిన వివిధ పనులను పరిశీలించారు. 28 మండలాల్లో 503 పనులకు సంబంధించి సుమారు రూ.5 కోట్ల విలువైన పనులను తనిఖీ చేశారు. అందులో 38 పనులు సరిగా జరగలేదని.. రూ.1.77 కోట్ల విలువ చేసే పనుల్లో నాణ్యత కరవైందని గుర్తించి రికవరీకి ఆదేశాలు జారీ చేశారు.

**463 చోట్ల పరిశీలన**

జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో జడ్పీ, పీఐయూ విభాగం, ఎంపీ ల్యాడ్స్‌కు సంబంధించి వివిధ పనులు జరిగాయి. వివిధ మండలాల్లోని గ్రామాల్లో 463 చోట్ల నాణ్యత విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రత్యేకంగా గ్రామాల్లో నిర్మించిన 312 రహదారులను తనిఖీ చేశారు.

రహదారులు నాసిరకంగా నిర్మించారని.. భవనాల నిర్మాణానికి సంబంధించి నాలుగుచోట్ల అంతర్గత పనులు తూతూమంత్రంగా సాగినట్లు నివేదికలో పొందుపరిచారు. 25 పనులు క్షేత్రస్థాయిలో సరిగా జరగలేదని పేర్కొన్నారు.

**రికవరీ ఎక్కడెక్కడంటే..**

నంద్యాలలో నూతనంగా నిర్మించిన తహసీల్దారు భవనంలో ఫ్లోరింగ్ పనులు సరిగా లేనట్లు గుర్తించారు. బనగానపల్లి నియోజకవర్గ పరిధిలోని కోవెలకుంట్ల, సంజామల మండలాల పరిధిలో రూ.3.50 లక్షల విలువ చేసే నాలుగు పనులు, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని చాగలమర్రి, రుద్రవరం మండలాల్లో రెండు పనులు, ఆత్మకూరు మండలంలో ఒక పని సరిగా లేదని నివేదించారు.

# ఆసామి కాని భూస్వామి



భీమవరం : కళ్లెదుటే ఇనామ్ భూములు.. కానీ అవసరాలకు అమ్ముకోలేక.. సాగుకు రుణాలు అందక ఎన్నో ఇబ్బందులు పడ్డారు అన్నదాతలు. అయినా గత ప్రభుత్వానికి వారి బాధలు పట్టలేదు. కూటమి ప్రభుత్వం ఆ భూములున్న రైతుల సమస్యల పరిష్కారానికి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తోంది. నలుగురు సంతానం. పాతపాడులో రెండున్నర ఎకరాల భూములు ఉన్నాయి. వాటిని విక్రయించి పిల్లలకు వివాహాలు చేద్దామంటే కొనేవారు లేరు. గ్రామంలో పనులు కూడా లేవు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. – కొప్పాడ పుల్లయ్య, పాతపాడు అమ్మాయి పెళ్లి చేసేందుకు ఉన్న ఎకరం భూమిని అమ్మేందుకు ప్రయత్నించగా నిషిద్ధ జాబితాలో ఉండటంతో తక్కువకు అడిగారు. బ్యాంకు రుణం కోసం ప్రయత్నించినా ఫలితం లేదు. అధిక వడ్డీకి అప్పు తెచ్చి వివాహం చేశా. జిల్లాలోని పెంటపాడు, ఉమామహేశ్వరం, కాళీపట్నం గ్రామాల్లో సుమారు 8500 ఎకరాల ఇనామ్ భూములు ఉన్నాయి. వాటికి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో భూమదింపు లేక కుటుంబ అవసరాల కోసం మార్కెట్ ధర కంటే తక్కువకే విక్రయిస్తున్నారు. మొగల్తూరు, పేరుపాలెం తదితర ప్రాంతాల్లో ఎకరం రూ.50 లక్షల నుంచి రూ.కోటి ధర పలుకుతుండగా పక్కనే ఉన్న ముత్యాలపల్లి, కాళీపట్నంలో ఇనామ్ భూములను ఎకరం రూ.30 నుంచి 35 లక్షలకు విక్రయించాల్సి వస్తోంది. అవసరాన్ని సాకుగా చూపించి ఒక్కోసారి అనుకున్న ధర కూడా చెల్లించడం లేదని, ఆడపిల్లలకు పసుపు కుంకుమలుగా ఇచ్చిన భూములకు రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో భార్యాభర్తల మధ్య తగాదాలు వస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో చేసిన చట్టంలో తప్పు దొర్లడంతో 1956 నుంచి 2013 వరకు జారీ చేసిన రైత్వారీ పట్టా భూములు నిషిద్ధ జాబితాలోకి చేరాయి. 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఇనామ్స్ చట్టం తీసుకురాగా.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం ఆదేశాలతో జిల్లాలో సమస్య ఉన్న ప్రాంతాల్లో 11 బృందాలు రైతుల వివరాలు సేకరిస్తున్నాయని డీఆర్వో శివన్నారాయణరెడ్డి తెలిపారు. మొగల్తూరు మండలం కాళీపట్నంలో సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాస్‌బుక్, టైటిల్ డీడ్ లేక ఇబ్బందులు పడుతున్నాం. పిల్లల చదువులకు, కుటుంబ అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తోంది.

– సుమారు 3500 మంది రైతుల ఆవేదన

# కోళ్లు కూస్తున్నాయ్.. ఊళ్లు పిలుస్తున్నాయ్!

పాలకొల్లు : సంక్రాంతి అంటే ముందుగా గుర్తొచ్చేది గోదావరి జిల్లాలే. పండగ రోజుల్లో చేసే ఏర్పాట్లకు ఉమ్మడి పశ్చిమ పెట్టింది పేరు. ఏటా మాదిరిగానే వైభవంగా పల్లె పండగను జరుపుకోవడానికి ఎక్కడికక్కడ ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో నిర్వాహకులు ఓ అడుగు ముందుకేసి ఏ ఈ ఏడాది భారీ కార్యక్రమాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. విదేశాలతో పాటు దేశంలో ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి జిల్లాకు వచ్చే అతిథులందరూ కొత్త అనుభూతికి లోనయ్యేలా కొందరు ఈవెంట్స్ నిర్వాహకులు సైతం ఆకర్షణీయ కార్యక్రమాలతో సిద్ధమవుతున్నారు.

**ఆత్మీయ ఆతిథ్యం**

సంక్రాంతికి వచ్చే అతిథులంతా ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఆయా గ్రామాల్లోనే రోజంతా గడిపేలా నిర్వాహకులు ప్రణాళికలు రూపొందించారు. ఉదయం భోగిమంట నుంచి జిల్లాలో పేరుగాంచిన వంటకాలతో అల్పాహారం, భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రికి విందు పూర్తి ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాలకొల్లు మండలం పూలపల్లిలో నిర్వాహకులు సంక్రాంతి అతిథుల కోసం దూపుడుపోతు బిర్యానీ, పండుగప్ప బిర్యానీవంటి ఐదారు రకాల వంటకాలను మూడురోజులూ అందుబాటులో ఉంచాలని నిర?యించారు. ఈ మేరకు ఇప్పటికే వంట మేస్త్రీలకు ఆర్డర్లు ఇచ్చేశారు.



**ప్రత్యేక ప్యాకేజీలు**

అతిథిగృహాలు, హోటళ్ల నిర్వాహకులు కొందరు సంక్రాంతి ప్యాకేజీలు ప్రకటించారు. రూ.10 వేలు చెల్లిస్తే మూడు రోజుల బస, విందు, వినోదాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి విలేజ్ ఫెస్ట్ పేరిట భోగి రోజున గ్రామీణ ప్రాంతంలో ఫొటో షూట్, పతంగులు ఎగరేయడం, కొబ్బరి తోటల్లో స్టేజ్ షోలు ఉంటాయి. సంక్రాంతి నాడు మండువా లోగిళ్ల సందర్శన, కోడి పందేలు, గోదావరి నది అందాల సందర్శన, ట్రాక్టర్లపై గ్రామంలో సరదా రైడ్, రాత్రికి క్యాంప్ ఫైర్, కనుమ రోజున బీచ్‌తో పాటు ప్రసిద్ధ దేవాలయాల సందర్శన, నది లేదా సముద్రం ఒడ్డున ఆత్మీయ సమావేశం వంటి కార్యక్రమాలను అతిథుల కోసం రూపొందించారు. వీటికి సంబంధించిన టారిఫ్‌లన్నీ సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# ఎన్నేళ్లైనా రానీ.. కన్నీళ్లైనా రాలనీ!

ఏలూరు : ఈ చిత్రంలో కనిపిస్తోంది రామసింగారం రెవెన్యూ పరిధిలోని 10 ఎకరాల భూమి. దీన్ని 30 ఏళ్ల కిందట ప్రభుత్వం సైనికుల కోటాలో ఓ సైనికుడికి కేటాయించింది. అతను దాన్ని విక్రయించగా తహసీల్దార్ ధ్రువీకరణతో వెంకట్రావు అనే వ్యక్తి కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో 17 ఏళ్లుగా కోకో, ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్నారు. ఈ భూమిపై బ్యాంకు నుంచి పంట రుణాలు కూడా పొందారు. 'ఐదేళ్ల కిందట 22ఏ జాబితాలో చేర్చారు. తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు అందరికీ అన్ని పత్రాలు అందజేశా. తీరా సైనికులకు కేటాయించినట్లు సైనిక పుస్తక రిజిస్టర్ నకలు తీసుకురావాలని ఇబ్బంది పెడుతున్నారు. వారి వద్ద ఉండే పత్రాన్ని ఎక్కడి నుంచి తేవాలని' వెంకట్రావు వాపోతున్నారు.

జిల్లాలో ఫ్రీహోల్డ్, 22ఏ, చుక్కలు, అసైన్డ్‌మెంట్ భూముల యజమానులు, వాటిలో ఇళ్లు నిర్మించుకున్న వారి ఇబ్బందులు వర?నాతీతం. ఈ సమస్య పరిష్కరించాలని, లేకపోతే ప్రజల్లోకి



వెళ్లలేకపోతున్నామని గత నెలలో జరిగిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో మంత్రి పార్థసారథి సహా ఏలూరు, దెందులూరు ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్ ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పూర్తిగా ఒక రోజు ఈ సమస్యలపై గ్రీవెన్స్ తీసుకుని సాధ్యమైనంత వరకు ఆ రోజు లేదా నెలలోపు పరిష్కరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆ మేరకు మంగళవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నా బాధితులకు తెలిసేలా ప్రచారం చేయలేదు. ఎమ్మెల్యేలకు సోమవారం ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. బాధితులు లేకుండా సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు.

ఈ భవనాలు ఏలూరు శాంతినగర్ ఏడో లైనులో ఉన్నవి. ఎన్టీఆర్ హయాంలో ఇక్కడ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించగా బ్యాంకు రుణాలు పొంది నిర్మించుకున్నారు. తీరా ఆ భూములు జలవనరుల శాఖకు చెందినవి అని ఏడేళ్ల క్రితం 22ఏ జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్ జరగడం లేదు. ఈ ఇళ్లను కొందరు ఆడపిల్లలకు కట్నకానుకలుగా ఇచ్చారు. ఏలూరు రామకృష్ణాపురంలో సర్వే నంబరు 6–77లో ఉన్న ఐదెకరాల భూమిని 1989లో కౌన్సిల్‌లో తీర్మానం చేసి విక్రయించగా దాన్ని కొనుగోలు చేసి చాలా మంది ఇళ్లు నిర్మించుకున్నారు. వాటికి రిజిస్ట్రేషన్ చేశారు. ఇప్పుడు వాటిని ఫ్రీహోల్డ్ జాబితాలో చేర్చి తొలగించకుండా ఇబ్బంది పెడుతున్నారని బాధితురాలు ఉండి కోమలి తెలిపారు. 22ఏ కేసుల పరిష్కార వేదిక నేడుస్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో 22ఏ కేసుల పరిష్కారానికి మంగళవారం ప్రత్యేక వేదిక నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వితెలిపారు. ప్రభుత్వ, అటవీ పరిధిలోకి రానివి: 10 వేల ఎకరాలు జిల్లాలో ఫ్రీహోల్డ్ భూములు: 8912 ఎకరాలు

చురకలు



## కీలక మార్గాలు.. ఎన్నో అడ్డంకులు!

విశాఖపట్నం : భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి నగరం, సమీప ప్రాంతాల నుంచి సులభంగా చేరుకోవటానికి విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ప్రతిపాదించిన ఏడు రోడ్ల పనుల్లో అనుకున్నంత వేగం కనిపించడం లేదు. అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్నట్లుంది. కొన్ని సమస్యలను పరిష్కరించడంలో అధికారులు వేగంగా స్పందించటం లేదు. ముఖ్యంగా టీడీఆర్‌ల మంజూరులో జాప్యమే అవరోధంగా ఉంది.

**ఆటంకాలు తొలగితే..**

అడవివరం– గండిగుండం రోడ్డును మాస్టర్‌ప్లాన్‌లో 200 అడుగులుగా ప్రతిపాదిస్తే ప్రస్తుతం వంద అడుగుల్లో నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో అటవీశాఖ భూములున్నాయి. ఆ శాఖ నుంచి అభ్యంతరా లొస్తున్నాయి. దీనిపై వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఇటీవల కలెక్టర్‌తోనూ సమావేశమయ్యారు. సుమారు 400 విద్యుత్తు స్తంభాలను మార్చాల్సి ఉంది. బోయపాలెం–మంగమారిపేట రోడ్డులో 39 ఆస్తులకు టీడీఆర్లు



మంజూరు చేయాల్సి ఉంది. పరదేశిపాలెం– గంభీరం మార్గానికి 600 మీటర్లలోని స్థలాలకు టీడీఆర్లు మంజూరు చేయాలి. నేరెళ్లవలస– తాళ్లవలస రోడ్డులో 40 ప్రయివేటు ఆస్తులతో పాటు ఒక ఎంపీపీ స్కూల్ ఉంది. దాన్ని అక్కడి నుంచి తరలించడం క్లిష్టంగా ఉంది. చిప్పాడ– పోలుపల్లి రోడ్డుకు ఇంకా ఆర్‌డీపీ, ఎలైన్‌మెంట్ తయారు చేయాలి. శివశక్తినగర్– హరితా ప్రాజెక్టు మార్గంలో ప్రైవేటు స్థలాలు ఇవ్వటానికి కొందరు ముందుకు రాలేదు. 'ప్రతి వారం పనుల ప్రగతిపై నివేదిక తెప్పించుకొని పరిశీలిస్తున్నాం. సమస్యలున్న చోట క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తయ్యేలా చూస్తున్నాం' అని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పేర్కొన్నారు. మొత్తం రోడ్లు: 7
వ్యయం (అంచనా): రూ. 174.64 కోట్లు

## అర్ధాకలితో పది విద్యార్థులు!!

మాధవధార : పదో తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా ప్రభుత్వం పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా డిసెంబరు ఒకటి నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో తరగతులను నిర్వహించినా మధ్యాహ్న భోజనం అందించ నున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. సాయంత్రం అల్పాహారం లేక విద్యార్థులు ఖాళీ కడుపుతో ప్రత్యేక తరగతుల్లో ఉంటున్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పిల్లలను చదివిస్తున్నారు. ఉదయం ఇంటి దగ్గర ఆహారం తీసుకుని, మధ్యాహ్నం పాఠశాలలో భోజనం చేస్తున్నారు. సాయంత్రం పాఠశాల విడిచిన తరువాత పది నిమిషాలు విరామం ఇచ్చి మళ్లీ వారికి రాత్రి 7 వరకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సమయంలో ఆకలిగా ఉండటంతో తరగతుల పట్ల ఏకాగ్రత చూపలేకపోతున్నారు. అల్పాహారం అందిస్తే ఉత్సాహంగా హాజరవుతారని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

**మూడేళ్లుగా లేదు..:** గతంలో జీవీఎంసీలో ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు... మధ్యాహ్న భోజనం సరఫరా చేసే అక్షయపాత్రకే నిధులు కేటాయించి, సాయంత్రం పూట ప్రత్యేక తరగతుల విద్యార్థులకు అల్పాహారం అందించేవారు. మూడేళ్ల క్రితం వైకాపా ప్రభుత్వం



జీవీఎంసీ పరిధిలోని పాఠశాలలన్నీ జిల్లా విద్యాశాఖ పరిధిలోకి తీసుకు రావడంతో అప్పటి నుంచి జీవీఎంసీ నిధులు కేటాయింపు నిలిపివేసింది. దీంతో విద్యార్థులకు అల్పాహారం అందడం లేదు. జీవీఎంసీలోని 21 ఉన్నత పాఠశాలలకు మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు స్పందించి అల్పాహారం అందించేలా తగు చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

**చాలా మంది పరిస్థితింతే..:** ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు చాలా మంది ఏమీ తినకుండా వస్తున్నారని, కొన్ని చోట్ల ఉపాధ్యాయులు బిస్కెట్లు, అరటి పండ్లు వంటివి ఇస్తున్నారు. గతంలో స్వఛ్ఛంద సంస్థలు, దాతలు, నాయకులు, సహకరించి అల్పాహారం అందించేవారు. దాతలు, పాలకులు ఈ అంశంపై దృష్టిసారించాల్సి ఉంది. 21 పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులు: 2,283 మంది
బాలురు: 1,144 బాలికలు 1,139

## రొయ్య 'ధర'హాసం

పాయకరావుపేట : రొయ్య మీసం మెలేస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలతో దెబ్బతిన్న ఆక్వా రైతులకు ధరల పెరుగుదలతో ఊరట లభిస్తోంది. అక్టోబరు వరకు ఒడుదొడుకులతో ఇబ్బంది పడగా.. ప్రస్తుతం ఎగుమతులు ఆశాజనకంగానే ఉండటంతో పరిస్థితులు కుదురుకుంటున్నాయి. రొయ్యల కౌంట్ ధరల్లో రూ. 20 నుంచి 40 వరకు వ్యత్యాసం ఉండటం, క్రిస్మస్ నేపథ్యంలో ఎగుమతులకు డిమాండ్ నెలకొనడంతో సాగుదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. జిల్లాలో పాయకరావుపేట, నక్కపల్లి, అచ్యుతాపురం, ఎస్.రాయవరం, ఎలమంచిలి మండలాల పరిధిలో రెండు వేల ఎకరాలకుపైగా రొయ్యల చెరువులున్నాయి. ఇక్కడి నుంచి వియత్నాం, చైనా, జపాన్, అమెరికా దేశాలకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ఆంక్షల నేపథ్యంలో 20 శాతం వరకు ఆక్వా రైతులు పంట వేయలేదు. వేసవిలో వైట్ గట్, విబ్రియో, ఈహెచ్‌పీ వ్యాధుల ప్రభావంతో రొయ్యల దిగుబడి తగ్గింది. ప్రస్తుతం చలిగాలులు వీస్తుండటంతో వైట్‌స్పాట్ వ్యాప్తి చెందుతోంది. దీంతో రొయ్యలకు డిమాండుతో పాటు ధర పెరుగుతూ వస్తోంది. సీడ్‌లో నాణ్యత లేకపోవడంతో రొయ్యలు వ్యాధుల బారిన పడుతున్నాయని, పెట్టుబడి వ్యయం తగ్గించుకునేందుకు తక్కువ విస్తీర?లో ఎక్కువ సీడ్ వేస్తున్నారని పాయకరావుపేటకు చెందిన ఆక్వా రైతు యజ్జల చంద్రశేఖర్ చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల సాగుదారులు నష్టపోతున్నారన్నారు. తాజాగా ఊహించిన దానికన్నా ధర పెరగడంతో కష్టాల నుంచి ఒడ్డున పడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏకోపాధ్యాయ బడుల్లో సర్దుబాటు సమస్య



గోరంట్ల : జిల్లా వ్యాప్తంగా ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలల్లో డిసెంబరు మాసంలో సర్దుబాటు సమస్య తీవ్రంగా ఉన్నట్లు ఉపాధ్యాయులే అంటున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు నవంబరు, డిసెంబరు నెలల్లో ఆ ఏడాదికి సంబంధించి మిగిలిన ఉన్న అన్నిరకాల సెలవులను వినియోగించుకుంటారు. ఈక్రమంలో ఆయా మండలాల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం ఎంఈవోలకు తలకుమించిన భారంగా ఉన్నట్లు తెలుస్తోంది. దేశంలోనే ఏకోపాధ్యాయ పాఠశాలలున్న ముందు వరుసలో ఏపీ ఉన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో శ్రీసత్యసాయి జిల్లాలో 733 ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. అలాంటి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు సెలవు పెడితే సీఆర్‌ఎంటీలు, ఎంటీఎస్‌లు, లేదా పక్కమండలాల ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నారు. అయితే మారుమూల గ్రామాల పాఠశాలలకు వెళ్లడానికి చాలామంది ఇష్టపడడం లేదు. కొన్నిచోట్ల బతిమాలాడాల్సిన పరిస్థితి కొనసాగుతున్నట్లు సమాచారం. ఎక్కువ పాఠశాలలున్న మండలాల్లో పరిస్థితి మరీ ఇబ్బందిగా ఉందని అంటున్నారు. జిల్లాలో ప్రథమ స్థానంలో గోరంట్ల: మండలంలో 85 ప్రాథమిక పాఠశాలలుండగా 45 ఏకోపాధ్యాయ బడులున్నాయి. ఇక్కడ సర్దుబాటు చేయడం తలకుమించిన భారం. త్వరలో మండలానికి అయిదుగురు అకడమిక్ ఇన్‌స్పెక్టర్లు రానున్నారు. గతంలో ఇక్కడ 11 మంది సీఆర్‌ఎంటీలు ఉండగా ఆసంఖ్య ప్రస్తుతం తగ్గినట్లు తెలుస్తోంది.

జిల్లా: శ్రీసత్యసాయి
మండలాలు: 32 ప్రాథమిక పాఠశాలలు: 1611
ఏకోపాధ్యాయులున్నవి : 733
అత్యధికంగా ఉన్న మండలాలు: గోరంట్ల, తనకల్లు, కదిరి (ఒక్కో మండలంలో 40కి పైగా)పలు చోట్ల సర్దుబాటు చేస్తున్నాం: జాన్‌రెడ్డెప్ప, డీవైఈవో, పెనుకొండ సమస్య వాస్తవమే.. అయితే ఎక్కడా సమస్య ఎదురవకుండా సర్దుబాటు చేస్తున్నాం. నిబంధనల ప్రకారం పది లోపు విద్యార్థులున్నచోట ఒక ఉపాధ్యాయుడే ఉంటారు. మినిమం టైం స్కేల్, సీఆర్‌ఎంటీ, ఇద్దరు ఉన్నచోట్ల నుంచి సర్దుబాటు చేస్తున్నాం. త్వరలో జిల్లాకు 68 మంది అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు రానున్నారు. అప్పుడు ఈసమస్య ఇంకా తగ్గుతుంది.

## మునగ.. తినాలి బాగా!



రాయదుర్గం : ప్రణాళిక : స్వయం సహాయక, రైతు సంఘాల సభ్యులను గుర్తించి మునగ సాగు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే అనంత జిల్లాలో రాయదుర్గం, రాప్తాడు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు.

**ఏం చేస్తారు :** సాగు విస్తీర?ం పెంచడం, రైతులకు ఆదాయ వనరుగా మారుస్తారు. సెర్ప్ అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన పెంచుతున్నారు. రైతుల ఎంపిక, మొక్కలు నాటే బాధ్యతను డీఆర్‌డీఏ అధికారులు పర్యవేక్షించనున్నారు. విత్తడం, నీరు పెట్టడం, ఎరువులు, పర్యవేక్షణకుగాను ఉపాధి హామీ పథకం కింద (పనికి తగిన వేతనం) రెండేళ్ల వ్యవధిలో ఎకరాకు రూ. 1.32 లక్షలు మంజూరు చేస్తారు. రైతులే విత్తనాలు కొనుగోలు చేసి ఎకరా విస్తీర?ంలో 4 వేల విత్తనాలు నాటితే మూడు నెలలకే పంట చేతికి వస్తుంది.

**ఏర్పాట్లు ఎలా?**

డ్వాక్రా సంఘాల్లోని సభ్యుల కుటుంబాలను యూనిట్‌గా తీసుకుని ఆకును పొడిగా మార్చేందుకు అవసరమైన యంత్రాలు, ఆయా ప్రాంతాల్లో శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు.
దిగుబడి ఒకేసారి వస్తే అందుకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేపడతారు. ఇప్పటికే తమిళనాడులో పంట సాగుపై పరిశీలించి, ఇక్కడ అమలు చేస్తున్నారు. కార్యాచరణ ఇలా: పంట సంరక్షణ, ఆకు శుద్ధి చేయడం, మార్కెట్ సదుపాయం కల్పించడం వంటి బాధ్యతలు నిర్వహిస్తూనే.. రైతులకు అండగా నిలిచేందుకు క్షేత్ర స్థాయిలో కార్యాచరణ చేపట్టారు. ఏడాదికి 4 పంటల ద్వారా వచ్చే దిగుబడిని పొడిగా మార్చేందుకు కావాల్సిన యంత్రాలు, సామగ్రిని సైతం ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.
లాభాలు ఎన్నో..: రామ్మోహన్, ఆయుర్వేద వైద్యులు, రాయదుర్గం
పలు వ్యాధులకు చికిత్సల్లో మునగ పొడి వాడుతున్నారు.
రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.
ఆకులు వినియోగంతో కీళ్లనొప్పులు తగ్గిపోతాయి.
ఐరన్ విరివిగా లభించడంతో రక్తహీనత దరిచేరదు.
కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.
జిల్లాలో 200 ఎకరాల్లో సాగు: సలీమ్‌బాషా, డ్వామా పీడీ
జిల్లాలో రెండు మండలాలకు కలిపి మొదటి విడతలో 200 ఎకరాల్లో మునగ సాగు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. డీఆర్‌డీఏ అధికారులు రైతులను ఎంపిక చేస్తున్నారు.
మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నాం
గంగాధర, డీపీఎం, జీవనోపాధుల కల్పన విభాగం, సెర్ప్
క్షేత్ర స్థాయిలో మహిళలు, రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే 40 మంది రైతులను ఎంపిక చేయగా.. ఒక్కొక్కరు ఒక ఎకరా సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డిలో నలుగురు రైతులతో విత్తనాలు నాటించాం. మూడు నెలల్లో పంట చేతికి వస్తుంది. మార్కెటింగ్ సదుపాయానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం.

## కండలు పీకుతున్నాయ్

ధర్మవరం : జిల్లాలో వీధికుక్కలు, పందుల సంతతి విపరీతంగా పెరుగుతోంది. ఏ ఊరికెళ్లినా.. ఏ వీధిలో చూసినా అవి గుంపులుగా సంచరిస్తూ హడలెత్తిస్తున్నాయి. చిన్నారులు, పెద్దలపై దాడులకు తెగబడుతూ కండలు పీకుతున్నాయి. జనం బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. ఇటీవల కదిరిలో ఓ బాలుడిపై కుక్కలు విచక్షణ రహితంగా దాడి చేయడంతో కొంత భాగం చెవి తెగిపోయింది. ధర్మవరంలో పంది దాడిలో ఓ మహిళకు చెందిన రెండు చేతివేళ్లు తెగిపడ్డాయి. ఇలా.. గత ఆరు నెలల్లో వందల మంది క్షతగాత్రులుగా మారారు. మున్సిపాలిటీల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కుక్కలు, పందుల నివారణలో ఆశాఖ అధికారులు ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.



**శునకాలకు శస్త్రచికిత్సలేవీ?**

ధర్మవరం, కదిరి, హిందుపూరం మున్సిపాలిటీల్లో కుక్కల కు.ని శస్త్రచికిత్సలకు ఏటా రూ. కోటి దాకా ఖర్చు చేస్తున్నారు. ధర్మవరంలో 2,996, కదిరి 1,790, హిందూపురం 2,000 వీధికుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆరు నెలల్లోపు, వయసుమీరిన కుక్కలను లెక్కించలేదు. ధర్మవరం, హిందూపురంలో ఒక్కో కుక్కకు కు.ని శస్త్రచికిత్సకు రూ. 1,600 ఖర్చుపెడితే, కదిరిలో రూ. 1,370 వ్యయం చేస్తున్నారు. కుక్కల కేంద్రం నిర్వహణకు ప్రతి మున్సిపాలిటి నుంచి ఏటా రూ. 15 లక్షలకు పైగానే నిధులను బడ్జెట్‌లో కేటాయించి వినియోగిస్తున్నారు. కానీ ఆ కేంద్రాల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రోజూ 10 నుంచి 14 కుక్కలకు శస్త్రచికిత్సలు చేయాల్సి ఉండగా కేవలం ఐదారింటితోనే సరిపెడుతున్నారు. ఫలితంగా వాటి సంతతి వేగంగా పెరుగుతుందని గణాంకాలు చెబుతున్నాయి. చర్యలు తీసుకుంటాం: సాయికృష?, ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌పందులను వారంలోపు తరలించాలని వాటి యజమానులకు నోటీసులిచ్చాం. స్పందించని పక్షంలో తగిన చర్యలు చేపడతాం. కుక్కల శస్త్రచికిత్సలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

## ఈ-శ్రమ్‌తో భరోసా

చీడికాడ : భవన నిర్మాణ కార్మికులా.. ఉపాధి శ్రామికులా.. ఏదైనా గార్మెంట్స్ దుకాణాలు, సంస్థల్లో పని చేస్తున్నారా..? అయితే 'ఈ-శ్రమ్'లో పేర్లు నమోదు చేసుకోండి. ఇప్పటికే నమోదైతే సర్వే.. లేదంటే త్వరపడండి. దీంతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. జిల్లాలో నమోదు ప్రక్రియ జరుగుతోందని కార్మిక శాఖ చోడవరం సహాయ అధికారి సూర్యనారాయణ తెలిపారు.

**ఉపయోగాలివీ..:** సభ్యత్వం పొందిన ప్రతి సభ్యుడికి రూ. రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా వర్తిస్తుంది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే రూ. రెండు లక్షలు, అంగవైకల్యం బారిన పడితే ఆర్థికసాయం అందుతుంది. ఈ కార్డుతో దేశంలో ఎక్కడైనా రేషన్ సరకులు తీసుకోవచ్చు.
ఎలా చేయాలంటే.. : 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న వారు ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కార్మిక శాఖ



కార్యాలయం, మీసేవా కేంద్రాలు, ఆధార్ లింక్ కలిగిన చరవాణి ద్వారా నమోదు చేసుకోవచ్చు. గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ ఈ సేవలు పొందవచ్చు.

**అవసరమైన పత్రాలు :** ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబరు, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్, చరవాణి నంబరు.
వీరంతా అర్హులే.. వ్యవసాయం, ఉపాధి హామీ పథకం శ్రామికులు, ఆశా కార్యకర్తలు, ఇళ్లు, దుకాణాల్లో పని చేసేవారు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారులు, అన్నిరకాల చేతి వృత్తుల వారు, భవన నిర్మాణ కార్మికులు, మత్స్యకారులతోపాటు ఈఎస్‌ఐ, ఈపీఎఫ్‌లో సభ్యత్వం లేనివారు అర్హులు. వివరాలకు సమీపంలోని కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

## అగడ్త ఆక్రమణకు అడుగులు

నాగలాపురం : 'అగడ్త' భూముల చుట్టూ నెలకొన్న వివాదాలు వీడటం లేదు. నాగలాపురంలోని రూ. 10 కోట్ల విలువైన ఈ భూముల్లో గతంలో కొంతవరకు విక్రయాలు జరగ్గా.. ప్రస్తుతం మిగిలిన వాటికోసం పావులు కదుపుతున్నారు. గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ఆలయాభివృద్ధికి ఉపయోగపడాల్సిన భూములు కాస్తా అన్యాక్రాంతమవుతున్నాయి. గ్రామంలోని సుప్రసిద్ధ వేదనారాయణ స్వామి ఆలయం 1967లో తితిదేలో విలీనంకాగా.. ఆలయం విస్తరించిన 4.17 ఎకరాలతోపాటు 3.09 ఎకరాల్లోని సన్నిధివీధి, పుష్కరిణిల దస్తావేజులను రెవెన్యూ అధికారులు తితిదేకు అప్పగించారు. ఆలయ చరిత్రతో ముడిపడిన మొసళ్లకుంటగా పిలిచే అగడ్తకు సంబంధించిన రెండెకరాలకు పైగా భూములను నాడు అధికారులు విస్మరించారు. ఆలయం చుట్టూ నివాసాలున్న 23 కుటుంబాలు ఖాళీ చేయించాలన్న ఉద్దేశంతో అప్పటి ఈవో పీవీఆర్‌కే ప్రసాద్ చొరవతో రెవెన్యూ అధికారులు అగడ్త భూముల్లో పట్టాలు ఇచ్చారు. సదరు



భూమి మురుగునీటిలో ఉండటంతో నిర్వాసితులు నగదు పరిహారం సైతం కోరారు. 1982లో ఈవో బదిలీ కావటంతో కథ కంచికి చేరింది. ఇటీవల భూముల ధరలు విపరీతంగా పెరగటంతో ప్లాట్లు వేయడానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు తరతరాలుగా వస్తోందని విన్నవిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ, తితిదే అధికారులు స్పందించాల్సి ఉంది.

**హక్కులు పంచాయతీవే..** అవి పూర్తిగా గ్రామకంఠం భూములే. గతంలో కొందరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఖాళీగా ఉన్న భూములపై పంచాయతీకి తప్ప మరెవరికీ హక్కులు లేవు. వాటికి అనుభవ పట్టాలు ఇవ్వలేం. హనుమాన్‌నాయక్, తహసీల్దారు

## తోడేళ్లు.. తెగబడుతున్నాయి

పుత్తూరు : మట్టి దందా ఎంతకూ ఆగడంలేదు. రాత్రికిరాత్రి కొండలు, గుట్టలు తవ్వి అమ్మేస్తున్నారు. నిన్న పుత్తూరు మండలంలో దందా సాగగా.. నేడు ఈ అక్రమాలకు తిరుపతి–చెన్నై హైవేలోని వడమాలపేట మండలం అంజేరమ్మ కనుమ తూర్పు ప్రాంతం వేదికైంది. ఎస్వీపురం రెవెన్యూ పరిధిలో తిరుపతికి చెందిన ఓ రియల్టర్ (వైకాపా నేత) కొంత భూమి కొనుగోలు చేశాడు. అందులో ప్లాట్లు వేసేందుకు సమీప కొండను దర్జాగా తవ్వేసి మట్టి తరలిస్తున్నాడు. గత ప్రభుత్వ హయాంలో రూ. లక్షలు ఆర్జించిన వైకాపా నేత.. ఇప్పటికీ అక్రమాలు సాగిస్తున్నా అధికారులు 'మౌనం' దాల్చడం గమనార్హం. మరో కూటమి నేత రాత్రికిరాత్రి టిప్పర్లలో తరలిస్తున్నారు.



**నిద్రపోతున్న అటవీశాఖ..**

వాస్తవానికి ఇక్కడ అటవీశాఖ సరిహద్దు ఉంది. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు నిర?యించాలి. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం.. అవన్నీ అటవీ అధికారులు చూసుకోవాలని, తమకేమీ సంబంధం లేదని బుకాయిస్తున్నారు.

**సర్వే చేయించాం..** ఎస్వీపురం రెవెన్యూ లెక్క దాఖలాలోని భూమిని సర్వే చేయించాం. పట్టా ఉంది. రాత్రివేళ గ్రావెల్ తరలిపోతున్న విషయం తెలియదు. అటవీ అధికారులు హద్దులు నిర?యించుకోవాలి. జరీనా, తహసీల్దార్

## ముంపు నుంచి గట్టెక్కేనా..?

రాజమహేంద్రవరం : రానున్న పుష్కరాల నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేసే దిశగా యంత్రాంగం అడుగులేస్తోంది. ముందుగా ముంపు సమస్యపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు నగరం నీట మునిగే పరిస్థితులు ఉన్నాయి. పురపాలిక శాఖ మంత్రి నారాయణ ఇటీవల నిర్వహించిన సమీక్షలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు. పుష్కరాలు జులై, ఆగస్టు నెలలో నిర్వహిస్తారు. ఆ సమయంలో వర్షాలు జోరుగా కురుస్తాయి. కాలువలు ఆధునికీకరించకపోతే భక్తులకు ఇక్కట్లు తప్పవు.

నగరంలో కాలువల విస్తీర్ణం 862 కి.మీ

వ్యయం (అంచనా) రూ.80 కోట్లు

విస్తరించాల్సింది 335 కి.మీ

పునః నిర్మించింది 527 కి.మీ

ఇదీ పరిస్థితి

బొమ్మూరు జాతీయ రహదారి నుంచి దిగువకు ఆవఛానల్‌లో కలిసే



విధంగా ప్రధాన కాలువ విస్తరిస్తే.. వీఎల్‌పురం, మోరంపూడి, తాడితోట, ఆవ ప్రాంతాల్లో ముంపు సమస్య తగ్గుతుంది. కాతేరు నుంచి పేపరుమిల్లు, సీతంపేట, నల్లాఛానల్‌లో కలిసే విధంగా కాలువలు నిర్మించాలి. ఎగువ కోటగుమ్మం, మెయిన్ రోడ్డు, డీలక్స్ సెంటర్, కోటిపల్లి బస్టాండ్ మీదుగా ఆవ ఛానల్‌కు తలపెట్టిన పనులు ప్రారంభించాల్సి ఉంది. ఆల్కట్‌గార్డెన్స్, రైల్వే స్టేషన్ మీదుగా నిర్మించాల్సిన ముఖ్య కాలువ పనులు పూర్తి చేయడం ద్వారా మెట్టపక్కల నాలుగైదు డివిజన్లలో ముంపు సమస్య పరిష్కారం అవుతుంది.

నల్లాఛానల్ నుంచి మురుగునీరు గోదావరిలో కలవకుండా గోరక్షణపేట మీదుగా ఆవ ప్రాంతంలో ప్రారంభమైన ఎస్‌టీపీ ప్లాంటు నిర్మాణ పనులు కూడా పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సి ఉంది.

## నిధులడిగితే కస్సుబుస్సు..
## పనులేమో తుస్సు

అమలాపురం : అయిదు గ్రామాల ప్రజలకు ఆధారమైన చింతలమోరి-గుడిమెల్లంక పంచాయతీ రహదారి అధ్వానంగా ఉంది. మామిడికుదురు హైవే-గోన్నమఠం వెళ్లే పీఆర్ రోడ్డుపై 12 గ్రామాల ప్రజలు కష్టాలు పడుతున్నారు. మామిడికుదురు ఆర్‌అండ్‌బి మార్గం-ఎర్రవెరువు వెళ్లే రోడ్డూ దుర్భరమే.

రామరాజులంక-సఖినేటిపల్లికి అనుసంధానంగా ఉన్న రహదారి నరకం చూపిస్తోంది.

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రోడ్లను ఏఐఐబీ(ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు) నిధులతో బాగుచేసేందుకు 2018లో తెదేపా ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. మంజూరైన సమయానికి వైకాపా ప్రభుత్వం రావడం, తనవంతు నిధులివ్వక వీటికి అతీగతి లేకపోయింది.

**కూటమి ప్రభుత్వంపై ఆశలు**

ఈనెల 26న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజోలు నియోజకవర్గ



పర్యటన నేపథ్యంలో ఈ రహదారుల అభివృద్ధిపై ఆశలు పెరుగుతున్నాయి. మళ్లీ ఏఐఐబీ బ్యాంకు ద్వారా నిధులొచ్చేలా చూడాలని కోరుతున్నారు. పీఆర్ ఎస్‌ఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశిస్తే సవరించిన అంచనాల మేరకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.


**నిర్లక్ష్యపు జాడలు**

అమలాపురం, ముమ్మిడివరం, పి.గన్నవరం, రాజోలు, రామచంద్రపురం నియోజకవర్గాల్లో 96.84 కి.మీ. మేర పీఆర్ రహదారుల ఆధునికీకరణకు రూ.68.82 కోట్లతో అయిదేళ్ల క్రితం ప్రణాళికలు వెళ్లాయి. ఏఐఐబీ రూ.41.29 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.27.52 కోట్లు ఇవ్వాలి. వైకాపా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక ఏఐఐబీ సైతం ముందుకురాలేదు. గుత్తేదారులను ఒప్పించి అమలాపురంలో 32 కి.మీ. రోడ్ల పనులను గత ప్రభుత్వంలో రూ.19.97 కోట్లతో చేయించారు. బిల్లులడిగితే ఆగ్రహం వ్యక్తంచేసిందే తప్ప విదల్చలేదు. కూటమి ప్రభుత్వమే విడుదల చేసింది.ఇంకా నాలుగు నియోజకవర్గాల్లో 64.84 కి.మీ. మేర రహదారులు ఆధునికీకరణకు నోచుకోలేదు.

## వెలిగొండ నిర్వాసితుల్లో ఆశల వెలుగు!

పెద్దారవీడు : ఇదిగో వెలిగొండ, అవిగో నీళ్లు అంటూ ఐదేళ్లూ కాలయాపన చేసి కీలకమైన కాలువల నిర్మాణం పూర్తి చేయకుండా గద్దె దిగిపోయే ముందు ప్రాజెక్టు పూర్తయిందని, జాతికి అంకితం చేస్తున్నామని జగన్నాటకమాడిన గత ప్రభుత్వ గాయాలను పూడ్చే పనిలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాధాన్య ప్రాజెక్టుల్లో వెలి గొండను చేర్చి పనులు పరుగులు పెట్టిస్తోంది. కీలకమైన ఫీడరు కాలువ నిర్మాణం, నిర్వాసితులకు పునరావాసం, నష్టపరిహారం చెల్లింపు షయంలో ముందడుగు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల రెండు సార్లు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు సందర్శనకు పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. వచ్చే ఏడాదికి వెలిగొండకు నీళ్లు ఇవ్వాలని, ఆ దిశగా పనులు సాగాలని ముఖ్యమంత్రి ఆదేశించిన నేపథ్యంలో నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, పునరావాస కాలనీల్లో పట్టాలు కేటాయిస్తారనే ఆశలు చిగురించాయి.పట్టాల పంపిణీపై...: వెలిగొండ ప్రాజెక్టు కింద మొత్తం 11 ముంపు గ్రామాలుండగా, 7,319 మంది నిర్వాసితులు ఉన్నారు. ముంపు గ్రామాలు కలనూతల, చింతలముడిపికి ఇడుపూర్ సమీపంలో ఇడుపూర్-1, ఇడుపూర్-2 పేరిట పునరావాస కాలనీలు అభివృద్ధి చేశారు. గుండంచర్ల, కాటమరాజుతండాలకు దేవరాజుగట్టు వద్ద, మార్కాపురం మండలం గొట్టిపడియ, అక్కచెరువుతండాలకు వేములకోట వద్ద పునరావాస కాలనీలు ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించారు. నేటికీ ఆయా గ్రామాల్లోని నిర్వాసితులకు పట్టాలు పంపిణీ జరగలేదు. గత పదేళ్లుగా ఇంటి పట్టాల కోసం ఎదురుచూస్తున్నామని, కూటమి ప్రభుత్వం పంపిణీకి చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు.

## కార్యదర్శుల కాసుల 'రాత'లు




కర్నూలు : పురపాలికల్లో వార్డు ప్లానింగ్ కార్యదర్శులు 'కాసు'క్కూర్చున్నారు. గత వైకాపా సర్కారు హయాంలో వార్డు ప్లానింగ్ కార్యదర్శులను నియమించారు. వీరు ఆయా వార్డుల్లో కొత్త ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇప్పించడం, ప్రజా ఫిర్యాదులు, దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి. కొందరు వార్డుల ప్రగతి పర్యవేక్షణను పక్కనపెట్టి వసూళ్ల బాట పడుతున్నారు. ఇతరుల లాగిన్ ఐడీలతో సొంత ప్రణాళిక (ప్లాన్) అమలు చేస్తున్నారు. ఆదోని పురపాలక సంఘం పరిధిలో కొందరు వార్డు ప్లానింగ్ కార్యదర్శులపై వచ్చిన ఫిర్యాదే ఇందుకు నిదర్శనం.

**ఎల్టీపీల అవతారమెత్తారు**

పురపాలికల్లో లైసెన్సుడు టెక్నికల్ పర్సన్ (ఎల్టీపీ)లు ఉంటారు. వీరు మున్సిపాలిటీ, కుడా నుంచి లైసెన్సు తీసుకొంటారు. ఇళ్ల నిర్మాణ ప్రణాళిక రూపొందించడం.. ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయడం వంటివి చేస్తుంటారు. వీరికి ఏ మున్సిపాలిటీలోనైనా ప్లాన్లు గీసే అవకాశం ఉంది.

భవన నిర్మాణాన్ని బట్టి రూ.5 వేలు మొదలు రూ.20 వేల వరకు రుసుం తీసుకుంటారు. వీరు అంతర్జాలంలో నమోదు చేసిన దరఖాస్తులు ఆయా వార్డు సచివాలయాలకు చేరుతాయి. వాటిని ప్లానింగ్ కార్యదర్శులు డౌన్‌లోడ్ చేసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ప్లానింగ్ కార్యదర్శులే ఎల్టీపీల అవతారం ఎత్తారు. ఇతరుల వ్యక్తిగత లాగిన్, పాస్‌వర్డ్‌లు తీసుకొని వాటి ద్వారా సొంతంగా ప్లాన్లు వేసి పైఅధికారుల ఆమోదానికి సిఫార్సు చేస్తున్నారు. బినామీ పేర్లతో ఎల్టీపీల అవతారమెత్తి దందా చేస్తున్నారు. వారూ కళ్లు మూసుకొని ఆమోదించేస్తున్నారు.

**ప్యాకేజీలుగా ఒప్పందం**

ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతోపాటు ఎనిమిది పురపాలక సంఘాలు, నగర పంచాయతీలున్నాయి. ఆయా పట్టణాల్లో భవన అనుమతులకు సంబంధించి పక్కాగా పత్రాలు సమర్పించి అందుకనుగుణంగా నిర్మాణాలు జరిగేలా వార్డు ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షించాలి.నిర్మాణ ప్లానింగ్ మొదలు అనుమతుల వరకు అన్నీ తామే చూసుకొంటాం.. ఎవరికి ఇవ్వాల్సిన వాటాలు వారికిచ్చి మీ పనులు చేస్తామని ప్యాకేజీలుగా ఒప్పందాలు చేసుకొంటున్నారు. వీఎల్‌టీ, ప్లాన్ అనుమతులు, ఇంటి పన్ను, నీటి పన్ను వేసేంతవరకు ఒక ప్యాకేజీగా రూపొందించి ఇంటి యజమానుల వద్ద భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. భవనాలకు రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు, బహుళ అంతస్తులకు రూ.4-5 లక్షలు డిమాండ్ చేస్తున్నారు.

బీపీఎస్ పథకంలో భాగంగా గడువు దాటిన ఇళ్లను పాత తేదీలో చూపి ఆమోదించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

గతంలో 300 చ.మీ. లోపు నిర్మాణాలకు మాత్రమే పురపాలికలకు అనుమతిచ్చేందుకు అర్హతలుండేవి. ఈ నిబంధనను 'కూటమి' సర్కారు సవరించింది. ఎంత విస్తీర్ణంలో నిర్మించిన భవనమైనా స్థానికంగానే అనుమతులివ్వొచ్చని 'కూటమి' సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. ఇది వీరికి మరింత కలిసొచ్చింది.

## ఆసుపత్రికి సమస్యల క్యాన్సర్




కర్నూలు : కర్నూలు సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా ఏర్పాటైన స్టేట్ క్యాన్సర్ యూనిట్ అరకొర సేవలకే పరిమితమైంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నెలకు 300 పైగా క్యాన్సర్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఏడాదికి 4 వేల మంది వరకు క్యాన్సర్ బారినపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రస్తుతం 175 మంది చికిత్సలు పొందుతున్నారు. ప్రతినెలా సుమారు 340 మంది కీమో థెరపీ, 40 మంది రేడియోథెరపీ చేయించుకుంటున్నారు. ఇక్కడ నామమాత్రం వైద్యసేవలు అందుతున్నాయి. చేసేది లేక రోగులు ప్రైవేటుకు వెళ్తున్నారు. స్టేట్ క్యాన్సర్ యూనిట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే బాధితులపై భారం తగ్గుతుంది.

**ఊసేలేని వైద్య పరీక్షలు**

స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో పెథాలజీ ప్రొఫెసర్ 1, అసోసియేట్ 1, అసిస్టెంట్ 3, రేడియేషన్ అంకాలజీ ప్రొఫెసర్ 1, అసోసియేట్ ప్రొఫెసర్లు 4, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 14 మంది ఉన్నారు. నర్సింగ్ సిబ్బంది 40 మందికి 25 మంది వరకు అందుబాటులో ఉన్నారు. క్యాన్సర్ నిర్ధారణలో కీలకమైన ఎమ్మారై, సీటీ స్కాన్, ఎక్స్‌రే యంత్రాలు, అల్ట్రాసౌండ్ మిషన్, మామోగ్రామ్, పెథాలజీ ల్యాబ్‌లు, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లు లేవు. అబ్డామిన్ స్కానింగ్, ఎక్స్‌రే చేయడానికి రేడియాలజిస్టు లేరు. దీంతో వైద్య పరీక్షలన్నీ సర్వజన వైద్యశాలలోని న్యూడయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు రాసిస్తున్నారు. పెటీ స్కాన్ యంత్రం కూడా లేకపోవడంతో బయటికి రాసిస్తున్నారు. దీంతో రోగులు వైద్య పరీక్షల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఆపరేషన్ థియేటర్ల కొరత**

2018లో రూ.120 కోట్లతో పనులు ప్రారంభించింది.

మూడు ఆపరేషన్ థియేటర్లకు గాను ఒక్కటి మాత్రమే అందుబాటులోకి వచ్చింది. శస్త్రచికిత్సలన్నీ అందులోనే నిర్వహించాల్సి వస్తోంది. దీంతో రోగులు తమవంతు కోసం నిరీక్షించాల్సి వస్తోంది.

ప్రధానంగా ఐసీయూ వార్డు లేదు. వెంటిలేటర్లు, మానిటర్స్ కొరత ఉంది. అత్యవసర విభాగం పూర్తిస్థాయిలో లేదు. దీంతో వైద్యులు అందుబాటులో ఉన్నా అత్యవసర కేసులు చూడలేని పరిస్థితి.

ఇబ్బందులు ఉన్నాయి- డాక్టర్ ప్రకాష్, డైరెక్టర్, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, కర్నూలు

స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రధానంగా వైద్య పరీక్షలకు కావాల్సిన మామోగ్రామ్, సీటీ, ఎమ్మారై, పెటీస్కాన్ ల్యాబ్‌లు లేవు. ఇది రోగులకు సమస్యగా మారింది. ఐసీయూ, వెంటిలేటర్లు, మానిటర్లు లేవు. ఓటీలు అందుబాటులో లేవు. రేడియాలజిస్ట్, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ ల్యాబ్‌లు అందుబాటులోకొస్తే పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించగలం.

## రైతుకు 'కట్ట'కట

నంద్యాల : బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్ద నీటి నియంత్రణ అస్తవ్యస్తంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో కుందూ నదిలో వరద ఉద్ధృతి చూపి ఆ మేరకు నిధులు మంజూరు చేసుకునే ప్రణాళికలు రూపొందించారు. బనకచర్ల క్రాస్ వద్ద మూడు రెగ్యులేటర్లు ఉన్నాయి. గతంలో 11 వేల క్యూసెక్కుల నీటిని తీసుకునేందుకు వీలుగా దీని నిర్మాణం జరిగింది. ఇందులో ఆరు వేల క్యూసెక్కులు తెలుగుగంగకు, 5 వేల క్యూసెక్కుల నీటిని ఎస్సార్బీసీకి తీసుకెళ్లేవారు. ఆ తర్వాత పోతిరెడ్డిపాడు నుంచి 44 వేల క్యూసెక్కుల నీటిని తీసుకునే అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో ఎస్సార్బీసీ నుంచి 22 వేల క్యూసెక్కులు తీసుకొనేలా పాత రెగ్యులేటర్ స్థానంలో కొత్తది నిర్మించారు. ఆఘమేఘాలపై ఎలాంటి జీవో లేకుండానే కాల్వ పూడ్చేశారు. రైతులను ముంచేశారు.

**గుట్టుచప్పుడు కాకుండా..**

పాత రెగ్యులేటర్ నుంచి కొత్త రెగ్యులేటర్ మధ్యనున్న 250 మీటర్ల కాల్వను గుట్టుచప్పుడు కాకుండా 2022లో పూడ్చేశారు. ఇక్కడే కేసీ (కర్నూలు కడప) కాలువ కూడా పారుతుంది. లాక్‌ఇన్‌సాల దగ్గరే కేసీ కాలువకు నీళ్లు ఇస్తూ మిగతా దానిని నిప్పుల వాగులోకి పోస్తారు. సంతజూటూరు దగ్గర కూడా కొంత నీరిచ్చి.. మిగతా నీటిని కుందూలోకి పంపుతారు. ఇక్కడే గాలేరు నది నుంచి వచ్చిన నీరు కూడా కలిసి కుందూలో కలుస్తుంది. లాక్‌ఇన్‌సాల దగ్గర నీళ్లు పారే ప్రాంతంలో గతంలో కట్టిన ఎస్సార్బీసీ అక్విడేట్‌ను దిగువ ప్రాంతంలో పూడ్చేశారు. నీటి నియంత్రణ అనేది లేకుండా వచ్చిన నీటిని వచ్చినట్లే నిప్పుల వాగుకు తరలించారు. ఇదంతా గత మూడేళ్లుగా జరుగుతోంది. ఈ కాల్వను పూడ్చేందుకు ప్రత్యేకంగా నిధులు విడుదల కాలేదు. అంతా అనధికారికంగానే జరిగింది. గతంలో జలవనరుల శాఖలో కీలకంగా వ్యవహరించిన ఒకరి కనుసన్నల్లోనే జరిగిందన్న ప్రచారం జరుగుతోంది.

**కుందూలో వరద చూపాలనే..**

కుందూ నది ద్వారా వరద నీటిని తీసుకుపోయేలా నాటి ప్రభుత్వ



హయాంలో ఆధునికీకరణకు చర్యలు తీసుకున్నారు. పోతిరెడ్డిపాడు నుంచి 80 వేల క్యూసెక్కుల నీటిని తరలించేలా ప్రణాళిక చేశారు. కానీ 44 వేల క్యూసెక్కులు తీసుకెళ్లడమే కనాకష్టంగా మారింది. ఇలాంటి సమయంలో కుందూ ఆధునికీకరణ పనులు చేపట్టారు. ఈ క్రమంలోనే కుందూకు పెద్దఎత్తున వరద వస్తుందనే భావన తెప్పించేందుకు ఒకవైపు పూడ్చివేత, మరోవైపు పెద్దఎత్తున వరదను మళ్లించే ప్రయత్నాలు చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. కొందరు అస్మదీయ గుత్తేదారులకు లబ్ధి చేకూర్చేందుకే ఇలా చేశారన్న ఆరోపణలున్నాయి.

**పంటల మునక**

లాక్‌ఇన్‌సాల నుంచి నిప్పుల వాగుకు ఒక్కసారిగా నీళ్లు వచ్చి పడుతుండటంతో కుందూ పరివాహక ప్రాంతంలో తరచూ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వేల్పనూరు, వాడాల, బండిఆత్మకూరు, నంద్యాల, కోవెలకుంట్ల, మద్దూరు, తొగర్చేడు తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున పంటలు కుందూ వరదలో మునిగిపోతున్నాయి. ఆగస్టు నుంచి అక్టోబరు వరకు ఈ వరద గత మూడేళ్లుగా ఉంటోంది. ఫలితంగా రైతులు సాగు చేసిన వరి, మిరప పంటలు దెబ్బతింటున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

## నడవలేం.. నడపలేం..!

కాకినాడ : ప్లాన్డ్ సిటీగా పేరొందిన కాకినాడలో ట్రాఫిక్ గాడి తప్పుతోంది. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యకు అనుగుణంగా రహదారుల విస్తరణ లేకపోవడం, పార్కింగ్ సదుపాయం సైతం లేకుండా వాణిజ్య సముదాయాలు నిర్మిస్తుండటం, రహదారుల ఆక్రమణలతో ట్రాఫిక్ చిక్కులు ఎదురవుతున్నాయి. చాలా కూడళ్లలో సిగ్నళ్లు లేవు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలున్న చోట రోడ్డు దాటాలంటే భయపడే పరిస్థితి.

**నిత్యం రద్దీ**

టూటౌన్ పోలీస్ స్టేషన్ నుంచి జగన్నాథపురం వంతెన వరకు మూడు కి.మీ ప్రధాన రహదారిలో వన్ వే అమలు చేస్తున్నారు. షాపింగ్‌మాళ్లు, పలు దుకాణాలు ఉండటంతో అన్నివేళల్లో రద్దీగా ఉంటోంది. రెండు మూడు వరుసల్లో వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో రోడ్డు కుంచించుకుపోతోంది. సినిమారోడ్డు, దేవాలయం వీధి నుంచి వచ్చే వాహనాలు మెయిన్ రోడ్డు మీదుగా అటు, ఇటు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ వాహనాలు దాటే కూడళ్లలో సిగ్నళ్లు లేవు.

**సిగ్నళ్లు నామమాత్రమే**

భానుగుడి, నాగమల్లితోట, సర్పవరం జంక్షన్ ప్రాంతాల్లోనే ట్రాఫిక్



సిగ్నళ్లు ఉన్నాయి. భానుగుడి, సర్పవరం కూడళ్లలో కొంత కాలంగా పనిచేయడం లేదు. 'ట్రాఫిక్ సమస్య ఎప్పటికప్పుడు చక్కదిద్దుతున్నాం. కొన్ని కూడళ్లలో సిగ్నళ్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాటిపైనే దృష్టిసారించాం.' అని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు.

**విద్యాలయాల సమీపంలో..**

వెంకట్‌నగర్, శాంతినగర్, లక్ష్మీనారాయణనగర్, సాంబమూర్తినగర్‌లలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఉదయం, సాయంత్రం సమయాల్లో విద్యార్థులను తరలించే ఆటోలు, బస్సులు, సొంత వాహనాలతో రహదారులు రద్దీగా ఉంటున్నాయి. రంగరాయ కళాశాల ఎదుట మార్గంపై వాహనాలు రయ్ మంటూ దూసుకెళుతుంటాయి.

**నగరంలో వాహనాలు ఇలా..** గూడ్స్ వాహనాలు: 1,924 స్కూల్ బస్సులు: 1,134 ట్రాక్టర్లు: 924 కార్లు 11,245 ద్విచక్ర వాహనాలు 96,360 ఆటోలు: 8,276 లారీలు: 670

## కొరమీనుతోనూ ఉపాధేనూ!

ఒంగోలు : స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి చూపించడంతోపాటు వారి ఆర్థిక బలోపేతానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వ్యవసాయానికి అనుబంధ రంగమైన కొరమీను చేపల పెంపకాన్ని మరింత ప్రోత్సహించాలని డీఆర్‌డీఏ అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే మద్దిపాడు మండలం అన్నంగి, తాళ్లూరు మండలం విఠలాపురంలో ఒక్కో చెరువును సాగు చేశారు.

**మండలానికి రెండేసి చొప్పున..**

2025-26 ఆర్థిక సంవత్సరానికి మండలానికి రెండు యూనిట్ల చొప్పున జిల్లాలోని 38 మండలాల్లో కొరమీను చేపల పెంపకం కింద 76 యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎంపికైన మహిళలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి కింద రుణం మంజూరు తోపాటు 35 నుంచి 50 శాతం వరకు రాయితీ



ఇవ్వనున్నారు. సర్కులేటరీ విధానంలో మంచినీటిలో చేపలు పెంచనున్నారు. తక్కువ ఖర్చుతో ఏడాదికి రూ.3 లక్షలకుపైగా ఆదాయం వచ్చేవిధంగా ప్రణాళిక చేస్తున్నారు.

**పెంపకం ఇలా..**

ఒక్కో చెరువులో విడతకు వెయ్యి పిల్లలను సాగు చేయనున్నారు. 10 నుంచి 30 గ్రాముల పిల్లలను ముందుగా చిన్నపాటి చెరువులో నాలుగు నెలల పెంచుతారు. అనంతరం పెద్ద చెరువులో వేసి మరో నాలుగు నెలలు పెంచుతారు. ఈ సమయానికి ఒక్కో చేప కిలో వరకు బరువు పెరుగుతుంది. పిల్లలకు రూ.15 వేలు, మేత ఖర్చు రూ.1.12 లక్షలు పెట్టుబడి అవుతుంది. చేపలు పట్టే సమయానికి 1,000 కిలోల మేర దిగుబడి రానుండగాబీ మార్కెట్‌లో కిలో సరాసరి ధర రూ.280 వరకు పలుకుతుంది. చేపల విక్రయం ద్వారా రూ.2.80 లక్షల మేర ఆదాయం రానుంది. పెట్టుబడి పోనూ నికర ఆదాయం రూ.1.53 లక్షలు వస్తుంది. ఇలా తొలి ఏడాది రెండు, తర్వాత ఏడాది నుంచి మూడు పంటలు సాగు చేయొచ్చు. ఇప్పటివరకు 18 మంది దరఖాస్తు చేసుకోగా, వీరితో సాగు చేయించేందుకు అధికారులు ప్రణాళిక చేస్తున్నారు. కొరమీను చేపల పెంపకంపై మహిళలకు అవగాహన కల్పించేందుకు సాగు వైపు ప్రోత్సహిస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ నారాయణ తెలిపారు.అవసరమైన స్థలం: 10 సెంట్లు

పెద్ద చెరువు: 7.5 సెంట్లు

చిన్న చెరువు: 2.50 సెంట్లు

యూనిట్ ఖర్చు: రూ.4.40 లక్షలు

రాయితీ : 35 నుంచి 50 శాతం

లక్ష్యం : 76 యూనిట్లు

## కన్నుపడితే.. కబ్జానే

బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం, నార్పల మేజర్ పంచాయతీల్లోని ఖాళీ స్థలాలను కబ్జాదారులు ఆక్రమిస్తున్నారు. అరికట్టాల్సిన పంచాయతీ, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తుండడంతో వారు మరింత రెచ్చిపోతున్నారు. బుక్కరాయసముద్రం అనంతపురం జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉండటంతో ఇక్కడ భూములు ధరలు అమాంతం పెరిగాయి. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్కులు మారుతి హోటల్ నుంచి గాంధీనగర్ వైపు వెళ్లే మార్గంలో రోడ్డు స్థలాన్ని దర్జాగా కబ్జా చేశారు. ఆ స్థలాల్లో బండలు, కట్టెల వ్యాపారాలు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అంతటితో ఆగని అక్రమార్కులు పోలీస్‌స్టేషన్ దగ్గర అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన



స్థలంలోనూ పాగా వేసి దుకాణాలు, హోటళ్లు నడుపుతున్నారు. నార్పల మేజర్ పంచాయతీ ప్రధాన వాణిజ్య కేంద్రంగా మారడంతో ఇళ్ల స్థలాల ధరలకు రెక్కలొచ్చాయి. సెంటు స్థలం రూ. 5లక్షలకుపైనే పలుకుతోంది. ఇదే అదునుగా నార్పల బస్టాండు సమీపంలోని కూతలేరు వాగులో కబ్జాదారులు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. పంచాయతీ కార్యాలయం దగ్గర, దుగుమర్రి రోడ్డులోనూ ఆక్రమణలు వెలిశాయి. దుకాణాలను అద్దెకు ఇస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఆక్రమణలపై న్యూస్‌టుడే బుక్కరాయసముద్రం తహసీల్దారు శ్రీధరమూర్తిని వివరణ కోరగా స్పందించారు. రహదారుల స్థలాల ఆక్రమణలపై ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కార్డులు వెనక్కే.. బియ్యం హుళక్కే..!

చిత్తూరు : జిల్లాలో కార్డుదారులకు స్మార్ట్ బియ్యం కార్డులు ఇంకెప్పుడు అందజేస్తారో తెలియడం లేదు.. అధికారులు స్మార్ట్ కార్డుల పంపిణీపై దృష్టి సారించలేదనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.. కూటమి ప్రభుత్వం కొత్తగా ఈ కార్డులను రెండు నెలల క్రితం అందుబాటులోకి తీసుకొచ్చింది.. వీటి పంపిణీ బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి, చౌక దుకాణాల డీలర్లకు అప్పగించారు. రెండు నెలలు గడిచినా వేల సంఖ్య లో వాటిని అందజేయలేదు.. కార్డులు పొందేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపలేదా..? వలస వెళ్లారా..? అధికారులు ఇవ్వలేదా..? అసలు లబ్ధిదారులు ఉన్నారా..? లేదా తదితర వివరాలను తెలియజేసి పంపిణీకి నోచుకోని కార్డులను ఈ నెల 30 తర్వాత వెనక్కి ఇవ్వాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ.. జిల్లా అధికారులను ఆదేశించింది.

**చిత్తూరు మండలంలోనే ఎక్కువగా..**

చిత్తూరు అర్బన్, గ్రామీణ మండలాల పరిధిలోనే ఎక్కువగా 4,009 స్మార్ట్ కార్డులు పంపిణీకి నోచుకోలేదు. ఆపై పుంగనూరులో 3.542, వి.కోట 2187, గంగాధరనెల్లూరు 1,849, పలమనేరు 1,811, రామకుప్పం 1,776, కుప్పం 1,686, పెనుమూరు 1,538, బంగారుపాళ్యం 1,363, వెదురుకుప్పం 1,267, శాంతిపురం 1,237, ఐరాల 1,154, కార్వేటినగరం 1,084, బైరెడ్డిపల్లె 1,091,




పూతలపట్టు 1,045, సోమల 979, చౌడేపల్లె 936, నగరి 866, గంగవరం 813, పెద్దపంజాణి 811, తవణంపల్లె 751, ఎస్ఆర్‌పురం 739, గుడిపాల 714, పులిచెర్ల 713, సదుం 694, యాదమరి 615, పాలసముద్రం 590, గుడుపల్లె 547, నింద్ర 456, రొంపిచెర్ల 415, విజయపురం 381 మంది నేటికి పొందలేదు. అసలు వీటిని కార్డుదారులకు పంపిణీ చేయకపోవడం వెనక వారొచ్చి తీసుకోలేదా.. లేక వీటిని అధికారులు చొరవ చూపి పంపిణీ చేయలేదా అనేది పౌరసరఫరాల శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది.

**తీసుకోకుంటే వెనక్కి పంపుతాం..**

ఈ నెలాఖరులోగా స్మార్ట్ కార్డులు పొందకపోతే వెనక్కు పంపేస్తాం. త్వరపడి వాటినీ తీసుకోవాలి.

–శంకరన్, డీఎస్వో

## నగర పాలికలో కమీషన్ల రగడ

తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థలో గుత్తేదారుల కమీషన్ వ్యవహారం రచ్చకెక్కింది. కూటమి నేతల్లోని అంతర్గత విభేదాలతో సమస్య ఏర్పడింది. సంస్థలో చేపట్టే అభివృద్ధి పనుల టెండర్లు, నామినేషన్ కోసం తెదేపా, జనసేన నేతలు పోటీ పడుతున్న క్రమంలో ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది.

**కమీషన్ చెల్లించేలా ఒప్పందం..**

నగర పరిధిలో అభివృద్ధి పనులకు టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు 10 శాతం కమీషన్‌ను నేతలు, అధికారులకు చెల్లించాలని గత ప్రభుత్వ హయాంలో ఒప్పందం జరిగింది. ఎలాంటి పనులు జరిగినా టెండరు దక్కించుకునేందుకు 60 మందికి పైగా గుత్తేదారులు అంతర్గతంగా మాట్లాడుకున్నారు. జనసేన, తెదేపాతో పాటు కొన్నింటిని భాజపా పేరుతో పనులు సొంతం చేసుకుంటున్నారు.

**పాత బకాయిలకే ప్రాధాన్యం..**

2019–24 మధ్య వైకాపా ప్రభుత్వం అక్రమంగా గుత్తేదారులకు పనులు అప్పగించింది. నగరపాలక సంస్థ ఆదాయం రూ. 110 కోట్లు కాగా వార్షిక వ్యయం రూ. 60 కోట్ల పైమాటే. బడ్జెట్‌తో సంబంధం లేకుండా వందల పనులను గుత్తేదారులకు అప్పగించేశారు.

అప్పట్లో 10 శాతం కమీషన్ వసూలు చేసి వర్క్ ఆర్డర్లు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక లోటు బడ్జెట్‌ను పరిగణనలోకి తీసుకొని వందలాది అభివృద్ధి పనులను రద్దు చేసింది. కానీ రూ. 70 కోట్ల నుంచి రూ. 80 కోట్ల బకాయిలు గుత్తేదారులకు చెల్లించాల్సి ఉంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. దీంతో కమీషన్ల కోసం మూడు పార్టీల మధ్య విభేదాలు తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో టెండర్ల వ్యవహారానికి సంబంధించి ఒకే నాయకుడి పర్యవేక్షణలో గుట్టుగా సాగిన వ్యవహారం ఇప్పుడు బయటపడింది. దీంతో అప్పట్లో పనులు చేయకుండా బిల్లులు పొందిన గుత్తేదారులు సైతం రంగంలోకి దిగుతున్నారు.

## ఓవైపు పునరుద్ధరణ.. మరోవైపు ఆక్రమణ



పరిగి : జిల్లాలోనే పెద్ద చెరువుల్లో ఒకటిగా గుర్తింపు పొందిన పరిగి చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 1.80కోట్లు కేటాయించింది. ఆ నిధులతో పునరుద్ధరణ పనులు చేస్తున్నారు. ఇదిలా ఉంటే చెరువు ఒడ్డును కొందరు స్వార్థపరులు ఆక్రమించుకుని నిర్మాణాలను చేపడుతున్నారు. దీంతో చెరువు స్వరూపమే కోల్పోతోంది.

**ఇష్టారాజ్యంగా..** కొన్నేళ్లుగా అక్రమార్కులు పరిగి చెరువును చెరబడుతూనే ఉన్నారు. కొందరు ఇటుకల బట్టీలు ఏర్పాటు చేసుకున్నారు. మరో వైపు సీతారామపురం కాలనీ నుంచి మరవ వరకు ఉన్న చెరువు ఒడ్డున అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ముంపు ప్రాంతాన్ని మట్టితో నింపి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. మరి కొందరు పక్కాగృహాలు నిర్మించుకున్నారు. దీంతో చెరువు విస్తీర్ణం నానాటికీ తగ్గిపోతోంది.

**సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు**

సాగునీటి చెరువుల్లో అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ బుట్టదాఖలు అయ్యాయి. నీటిపారుదల, రెవెన్యూ అధికారులు హడాహుడి చేసి అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకొంటున్నారు.

**నిర్మాణాల తొలగింపునకు చర్యలు**

రమణారెడ్డి, ఇరిగేషన్ డీఈ, పెనుకొండ, హసీనాసుల్తానా, తహసీల్దార్, పరిగి. సాగునీటి చెరువుల్లో అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాం. అక్రమంగా గృహాలు, దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారో వారందరికీ నోటీసులు జారీ చేస్తున్నా. అక్రమ కట్టడాలను తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటాం.

## ‘దారి’ చూపు గోవిందా..!



పుత్తూరు : సుదూర ప్రాంతాల నుంచి తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం పుణ్యక్షేత్రాలకు తరలివచ్చే భక్తులకు జాతీయ రహదారుల పనుల్లో జాప్యం నిత్యం అగ్నిపరీక్ష పెడుతోంది. రోడ్డు పనులు జరుగుతున్నాయని కనీసం సూచికలు ఉంచకపోవడంతో ప్రయాణాన్ని గండాలమయం చేస్తోంది. కొన్ని ఘటనల్లో వాహన చోదకులు మృత్యువాత పడుతున్నా జాతీయ రహదారుల సంస్థ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు– నాయుడుపేట, తిరుపతి – చెన్నై జాతీయ రహదారుల అసంపూర్తి పనులను పరిశీలిస్తే ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు నిత్యం ఆందోళన చెందుతున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడంతో తిరుపతి నగర పరిధిలో పూతలపట్టు–నాయుడుపేట ‘యాక్సెస్ కంట్రోల్డ్ హైవే’ పనులకు నిధులు విడుదలయ్యాయి. ఈ మేరకు పది నెలల కిందట పనులు ప్రారంభించారు. ఇప్పటి వరకు 20 శాతం కూడా కాలేదు.

**అడ్డంకులివీ..**

సి.మల్లవరం వద్ద నాలుగు నెలల కిందట పనులు ప్రారంభించారు. ఇక్కడ వంతెన నిర్మాణంలో భాగంగా పిల్లర్లు వేసి వదిలేయడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఉప్పరపల్లి క్రాస్ వద్ద పనులు నత్తనడకన సాగుతున్నాయి. అక్కడ కూడా ఇదే పరిస్థితి.

తిరుచానూరు నుంచి కేఎల్ఎం జంక్షన్ వరకు పనులు సక్రమంగా జరగక నిత్యం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.

జాతీయ రహదారి: పూతలపట్టు – నాయుడుపేట

పెండింగ్ పనులు: 17.40 కి.మీ.

(సి.మల్లవరం నుంచి కేఎల్ఎం సర్కిల్ వరకు)

గడువు: 13.12.2026

**చేయాల్సిన నిర్మాణాలు:**

ఐదు కింద వంతెనలు

మూడు భారీ ఫ్లైఓవర్లు

ఐదు అండర్‌పాస్‌లు

అడ్డంకులివీ..

పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం ఆదిఆంధ్రవాడ వద్ద భూసేకరణ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఆ గ్రామం వద్ద పనులు ప్రారంభించలేదు. ఇక్కడ రెండు వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఈ ప్రాంతంలో సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో ఇటీవల ఓ ద్విచక్ర వాహన చోదకుడు కల్వర్టు గొయ్యిలో పడి గుండె సమీపంలో ఇనుప కమ్మీ గుచ్చుకుంది.

పుత్తూరు మండలం వేపగుంట క్రాస్ వద్ద వంతెన పనులు ఓ పక్క చేపట్టారు. మరో పక్క ప్రారంభించకపోవడంతో రోడ్డు ఇరుగ్గా మారింది.

పుత్తూరు మండలం మిద్దిగుంట క్రాస్ రోడ్డు వద్ద తవ్వేసి వదిలేయడంతో ఐదు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

కొన్ని గ్రామాల వద్ద పనులు అసంపూర్తిగా ఉండటంతో రాత్రిళ్లు వాహన చోదకులు ఇబ్బందులుపడుతున్నారు.

పుత్తూరు మరాఠీగేటు నుంచి పరమేశ్వరమంగళం వరకు పూర్తి స్థాయిలో రోడ్డు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను వదిలేయవచ్చు.

జాతీయ రహదారి: తిరుపతి – చెన్నై

పెండింగ్ పనులు: 20.03 కి.మీ.(పుత్తూరు మరాఠీగేటు నుంచి తడుకుపేట వరకు)

ఇప్పటి వరకు జరిగింది: 20 శాతం

గడువు: 13.12.2026 చేయాల్సిన నిర్మాణాలు: నాలుగు పై వంతెనలు

## కమీషన్ ఆశచూపుతున్న సైబర్ నేరగాళ్లు




తిరుపతి : బ్యాంకు ఖాతా వివరాలు ఇస్తావా.. అందులో జమయ్యే నా డబ్బులకు కమీషన్ ఇస్తాను.. పేరుతో కరెంటు ఖాతా ఓపెన్ చేసి వివరాలు ఇవ్వు.. నీకు నెలనెలా జీతంలా కొత్త మొత్తం చెల్లిస్తాను.. ఈ మాటలు నమ్మి బ్యాంకు ఖాతా వివరాలు ఇచ్చావో.. ఎప్పుడో ఒకప్పుడు కటకటాలు లెక్కించాల్సిందే. సైబర్ నేరగాళ్లు అమాయకులకు కమీషన్ ఆశ చూపి వారి ఖాతాలను వాడుకుంటూ నేరాల ఉచ్చులోకి లాగుతున్నారు. ఇటీవల తిరుపతి పోలీసుల దర్యాప్తులో ఈ విషయాలు వెల్లడయ్యాయి. **మ్యూల్ ఖాతా అంటే..?** మోసగాళ్లు వేరొకరి ఖాతాల్లోకి అక్రమంగా సొమ్ములు మళ్లిస్తారు. ఖాతా ఇచ్చినందుకు కొత్త మొత్తం కమీషన్‌గా ఇస్తారు. దీన్నే మ్యూల్ ఖాతా అంటారు.

**బ్యాంకు సిబ్బందిపై అనుమానం**

బ్యాంకు ఖాతా తెరిచే వ్యక్తి.. సిఫార్సు చేసే వ్యక్తి బ్యాంకుకు సరైన పత్రాలతో వెళ్తే కానీ ఖాతా తెరవరు. అలాంటిది చనిపోయిన వారు.. తప్పుడు పత్రాలు సమర్పించినా.. ఖాతా తెరుస్తుండటంతో బ్యాంకు సిబ్బందిపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**మన ఖాతాలతో వాళ్ల ‘గేమింగ్’**

సాఫ్ట్‌వేర్, కాల్‌సెంటర్లలో ఉద్యోగాల పేరుతో తెలుగు యువతను కాంబోడియాకు రప్పించుకొని రెండు రాష్ట్రాల్లోని ప్రజలను మోసం చేసేలా బెదిరిస్తున్నారు. చివరికి వారికి భారీగా సహకరిస్తూ ప్రతి లావాదేవీపై కమీషన్ పొందుతున్నారు. ఇటీవల పోలీసులకు పట్టుబడ్డ హైదరాబాద్‌కు చెందిన కోటిబాబు ఇలాగే చేశారు. మోసం చేసిన సొమ్ము మ్యూల్ ఖాతాల్లో జమ చేసి తరువాత ఆన్‌లైన్ గేమింగ్‌లో డబ్బులు వచ్చిన వారి ఖాతాలకు జమ చేస్తారు.

**బతికి చెడిన వారిపైనే గురి** గతంలో కరెంట్ బ్యాంకు ఖాతాల ద్వారా భారీగా లావాదేవీలు జరిపి ప్రస్తుతం స్తబ్దుగా ఉంచిన వారిపైనే సైబర్ నేరగాళ్లు దృష్టి పెడుతున్నారు. ‘మీ ఖాతాకు మా కంపెనీ నుంచి డబ్బు వస్తుంది. దాన్ని మా సిబ్బంది ఖాతాల్లో జమ చేసుకునేందుకు’ సహకరిస్తే కమీషన్ ఇస్తామని నమ్మిస్తారు. ఇలా సైబర్ వలలో పడిన వారి నుంచి ఈ ఖాతాలకు జమ చేసుకుని.. అక్కడి నుంచి వివిధ ఖాతాలకు బదిలీ చేస్తున్నారు. నా కమీషన్ నాకు వచ్చేస్తోంది అని మిన్నకుండిపోతే ఇబ్బందులు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఆవాసయోగం

కర్నూలు : పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 అమలుకు చర్యలు ప్రారంభించింది. ఇంటి స్థలం లేకపోయినా.. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునేందుకు ముందుకు వచ్చేవారి వివరాలు సేకరించేందుకు ఆవాస్ ప్లస్–2024 సర్వే నిర్వహిస్తోంది.. దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గుర్తించిన అర్హులకు గృహాలను ప్రభుత్వం మంజూరు చేయనున్నారు.

**నెలాఖరు వరకు గడువు**

ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 69,759 కుటుంబాలకు సొంతిల్లు లేనట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఆవాస్ ప్లస్–2024 సర్వే ప్రకారం పీఎంఏవై గ్రామీణ్ 2.0 కింద కర్నూలు 9,432, నంద్యాల జిల్లా పరిధిలో




12,630 కలిపి మొత్తం 22,062 మంది దరఖాస్తు చేసుకున్నారు. మిగిలినవారు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెలాఖరు వరకు గడువు ఉంది. ఆలోగా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు.

**ఒక ఇంటికి రూ. 1.80 లక్షలు**

పీఎంఏవై గ్రామీణ్ 2.0 కింద ఇల్లు మంజూరైన ఒక్కో లబ్ధిదారుడికి కేంద్రం రూ. 72 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 48 వేలు, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 12 వేలు, ఉపాధి హామీ పథకం ద్వారా 90 పని దినాలకు రూ. 27 వేలు కలిపి మొత్తం రూ. 1.59 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 21 వేలు కలిపి మొత్తం రూ. 1.80 లక్షల ఇస్తారు.

**అర్హులు ఎవరంటే..**

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలం లేకపోతే పీఎంఏవై గ్రామీణ్ 2.0 కింద గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటి స్థలం ఉన్నవారూ అర్జీ పెట్టుకోవచ్చు.

2014–19లో ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇల్లు మంజూరై ఇప్పటివరకు నిర్మించుకోనివారికి ఈ పథకం వర్తిస్తుంది.

ప్రస్తుతం ఇంటి పునాదులు, బేస్‌మెంట్, లెంటల్ లెవల్ వరకు నిర్మించుకున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే 2029 వరకు ఇదే జాబితా వర్తిస్తుంది.

## క్రిమినాశకాలు.. యమపాశాలు

ఆళ్లగడ్డ : ప్రస్తుతం పశువులు, కోళ్లలో వచ్చే పలు రకాల వ్యాధులు నియంత్రించేందుకు క్రిమినాశకాలు (యాంటి బయోటిక్స్) వాడకం చాలా ఎక్కువైందని ఆళ్లగడ్డ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు వరప్రసాద్ తెలిపారు. పశువుల్లో పొదుగు వాపు వ్యాధులు రావడం సర్వసాధారణమైంది. తగ్గించేందుకు రోగ క్రిమినాశకాలను పొదుగు వద్ద చను మొనలతో ఎక్కువ మోతాదులో ఇస్తుంటారు. వ్యాధి తగ్గిన తర్వాత కూడా రోగ క్రిమినాశకాల అవశేషాలు పొదుగు నుంచి పాల ద్వారా సుమారు 10– 15 రోజులు నెమ్మదిగా సుమారు 92% విసర్జితం కాగా.. ఇతర వ్యాధులకు సంబంధించి 0.3% మాత్రమే ఉంటాయి.

**కోళ్లలో అధికం :** పెరటి కోళ్లలో కొంత మంది రైతులు అవసరం లేకపోయినా పరిమితికి మించి యాంటి బయాటిక్స్ వాడుతున్నారు. దీంతో రోగనిరోధక వ్యవస్థ, జీర్ణ వ్యవస్థ దెబ్బతింటాయి. వ్యాధి సోకినపుడు మందులు సరిగా పనిచేయడం లేదు. క్రిమినాశకాల అవశేషాలు మాంసంలో ఉండటం వల్ల మానవాళికి హాని జరుగుతుం ది. గొర్రెలు, మేకల పెంపకంలో అధిక మోతాదులో యాంటి బయోటిక్స్ వాడటంతో పశువులతో పాటు మనుషులకూ నష్టం వాటిల్లుతుంది.

**వాటి ప్రభావాలు :** పశువుల్లో చికిత్సకు పెన్సిలిన్, టెట్రైసెక్లిన్, క్లోరాంఫినికాల్, అంపిసిలిన్, స్ట్రెప్టోమైసిస్ వంటి రోగ క్రిమినాశకాలను వినియోగిస్తారు. దీర్ఘకాలికంగా వాడటం ద్వారా పాలల్లో అవశేషాలు అధికమై నిరోధకత ఏర్పడుతోంది. సూక్ష్మజీవులు పాలు, పాల ఉత్పత్తుల ద్వారా మానవుల్లోకి ప్రవేశించి వ్యాధులను కలగజేస్తున్నాయి. ఫలితంగా మనుషుల్లో వ్యాధి నిరోధకత ఏర్పడి కొన్ని రోజుల వరకు యాంటి బయాటిక్స్ పనిచేయవు. నైట్రోఫ్యురజోన్, సల్ఫామిథజోన్ వంటి రోగ క్రిమినాశకాలు నిరంతరం వాడటం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అవశేషాలు ఉన్న పాలు, పాల ఉత్పత్తులు తీసుకుంటే మనుషుల్లో రక్తహీనత, ఎముకల బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. పాలను వేడి చేస్తే ఇవేమీ తగ్గవు.

**నివారణ మార్గాలు...**

చికిత్స చేసిన పశువు పాలను 60–84 గంటల తర్వాత మాత్రమే వేరే పాలతో కలపాలి లేదా ఉపయోగించాలి.

పాలిచ్చే ఆవులు, పశువుల్లో వ్యాధి నివారణ చర్యలు చేపట్టి, మందుల వాడకం తగ్గించాలి. పశువైద్యుడు సూచించిన మందులను తగిన మోతాదులో నిర్దేశించిన రోజులు మాత్రమే ఇవ్వాలి.

పశువులు, కోళ్ల షెడ్లను శుభ్రంగా గాలి, వెలుతురు వచ్చేలా ఉంచడంతో రోగాల వ్యాప్తి తగ్గించవచ్చు.

## వనరులున్నా.. అభివృద్ధి సున్నా

అంతర్వేది : అంతర్వేది.. పురాతన లక్ష్మీనరసింహస్వామి, అశ్వరూఢాంబిక, వశిష్ఠ దేవాలయాలు.. విశాలమైన సముద్ర తీరం, బోటింగ్‌కు అనుకూలించే సాగరసంగమం, దీప స్తంభం, జలచరాలు, చుట్టూ మడఅడవుల అందాలకు నెలవు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ప్రాముఖ్యం ఉంది. సందర్శకులకు సరైన సౌకర్యాలు లేవు. అందుబాటులో ఉన్న వనరులను సక్రమంగా వినియోగించుకుంటే పర్యాటకంగా అభివృద్ధి కావడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు.

వివిధ ప్రాంతాల నుంచి..భక్తులు లక్ష్మీనరసింహుడిని దర్శించుకుని స్థానిక బీచ్ చూడడానికి వెళ్తుంటారు. సందర్శకుల తాకిడీ ఎక్కువే. సేద తీరడానికి షెల్టర్లు లేవు. ఎండకు, వానకు ఉండలేక వెనుదిరుగుతున్నారు. తాగునీరు లేదు. స్నానం చేసేందుకు ప్రైవేట్ వ్యక్తులు విక్రయించే బకెట్ నీటిని రూ. 50 కొనుగోలు చేసుకునే పరిస్థితి. సాగరసంగమానికి వెళ్లే దారి ముళ్లచెట్లతో నిండిపోయింది. రోడ్డు ఛిద్రంగా మారింది. దేవస్థానానికి తక్కువ వసతి గదులు ఉండటంతో ప్రైవేటును ఆశ్రయించాల్సి వస్తోంది. రోజుకు రూ. 1500 నుంచి రూ. 2000 వరకు అద్దె తీసుకోవడంతో ఆర్థికభారం అవుతోంది. ఇవీ అవసరంభక్తులు, పర్యాటకులు ఒకటి రెండు రోజులు ఉండేలా దేవాదాయశాఖ తక్కువ రుసుముతో తగినన్ని వసతిగదులు ఏర్పాటు చేయాలి. దేవస్థానం రాత్రిపూట అన్నప్రసాదం ఏర్పాటు చేయాలి. బీచ్‌లో సేదతీరడానికి షెల్టర్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. నిత్యం వచ్చేవారి వివరాలుసాధారణ రోజుల్లో 3 నుంచి 4 వేల మంది వస్తుంటారు. వారాంతం, పర్వదినాలు, పండగల సమయాల్లో 10 వేల నుంచి 15 వేల మంది వరకు ఉంటారు. ఉత్సవాలు, తీర్థాల సమయాల్లో ఈ సంఖ్య లక్షల్లో ఉంటుంది.

## అందాలతో ఆకట్టుకుంటున్న చికిరి.. రాత్రి వేళల్లో!

ఈమధ్య కాలంలో హీరోయిన్లు గ్లామర్ తో అభిమానులను కట్టిపడేయడమే కాకుండా తమ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా పలు విషయాలను అభిమానులతో పంచుకుంటూ ఆకట్టుకుంటున్నారు. అంతేకాదు అప్పుడప్పుడు తమ పాత్రలను ఇలా సోషల్ మీడియా ద్వారానే రివీల్ చేస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా అందాల తార అతిలోకసుందరి కూతురు నయా అతిలోక సుందరి జాన్వీ కపూర్ సోషల్ మీడియాను ఏ రేంజ్ లో ఉపయోగిస్తోందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా గ్లామర్ తో ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషనల్ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకోవడానికి సోషల్ మీడియాను అధికంగా ఉపయోగిస్తోంది. మొన్నటి వరకు పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకి తులసి కుమారి వంటి చిత్రాలను సోషల్ మీడియా ద్వారా జోరుగా ప్రమోట్ చేసిన ఈమె.. అప్పుడే పెద్ది సినిమాని కూడా ప్రమోట్ చేయడం మొదలుపెట్టింది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. విషయంలోకి వెళ్తే.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తున్న చిత్రం పెద్ది. వచ్చే ఏడాది రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇకపోతే భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి మేకర్స్ ఇప్పటి నుంచే అప్డేట్స్ వదులుతున్న విషయం తెలిసిందే .



అందులో భాగంగానే జాన్వి కపూర్ పై రాసిన "చికిరి చికిరి" అనే పాటను విడుదల చేశారు.. నిజానికి లిరికల్ సాంగ్ విడుదల చేస్తారన్నారు కానీ ఏకంగా వీడియో సాంగ్ ని రిలీజ్ చేసేసరికి అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇందులో తన అందాలతో ఆకట్టుకుంది జాన్వి కపూర్..ఇదిలా ఉండగా ఇప్పుడు తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ.." మీ చికిరి" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోల విషయానికి వస్తే.. గోల్డెన్ గ్లిట్టర్ కలిగిన వన్ స్లీవ్ లెస్ హ్యాండ్ కలిగిన లెహంగా ధరించిన ఈమె రాత్రి వేళల్లో ఈ గ్లిట్టర్ వెలుగుల్లో తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంది. అంతేకాదు మరికొన్ని ఫోటోలలో రెడ్ అండ్ క్రీం కలర్ కాంబినేషన్ లో ఉన్న హెవీ ఎంబ్రాయిడరీ శారీ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా బ్లౌజ్ ను ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్న జాన్వీ.. అందమైన ఆభరణాలు ధరించి మరీ తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. ప్రస్తుతం జాన్వీ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. ఏది ఏమైనా తన అందంతో ఆకట్టుకుంటున్న జాన్వీ కపూర్ పెద్ది సినిమాతో సక్సెస్ అందుకోవాలని అభిమానులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

## టైమ్ వచ్చింది.. అలా చేయక తప్పదు!

ఇండస్ట్రీలో రాణించటం అనేది అంత సులువైన పని కాదు. ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిన తర్వాత చాలామంది తమ టాలెంట్ బయట పెడుతూ సినిమాల్లో అవకాశం అందుకుంటున్నారు. సినిమాల్లో సక్సెస్ అయితేనే ఎక్కువ శాతం నిలబడగలం. సక్సెస్ అవ్వాలి అంటే ముందు ఎంచుకునే కథల విధానంలోనే సరైన క్లారిటీ ఉండాలి. ఏ పాత్ర పడితే.. ఆ పాత్ర చేయకుండా ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేస్తే ఎక్కువ కాలం ఇండస్ట్రీలో నిలబడవచ్చు. ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ అయిన వాళ్ళు కూడా చాలామంది ఉన్నారు. అయితే వారసత్వం నుంచి వచ్చిన కొంతమంది మాత్రం విపరీతంగా సక్సెస్ అవ్వాల్సిందే. ఎందుకంటే వాళ్ల మీద విపరీతమైన అంచనాలు ఉంటాయి. గతంలో ఒక ఇంటర్వ్యూలో రామ్ పోతినేని మాట్లాడుతూ దేవదాస్ సినిమా నేను చిరంజీవి, గారు, రామ్ చరణ్ కలిసి చూసాము. రామ్ చరణ్ చాలా టెన్షన్ పడుతున్నాడు ఆ సినిమా చూసినప్పుడు. నేను చాలా ఫ్రీగా కూర్చున్నాను అప్పుడు అర్థమైంది అంచనాలు అనేది ఉంటే ఎలా ఉంటుందో నాకు ఆరోజు తెలుసొచ్చింది అంటూ క్లారిటీగా చెప్పాడు. అయితే ఇప్పుడు జాన్వీ



కపూర్ గురించి చెప్పుకోవాలి. ముందుగా నటి శ్రీదేవి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలనటిగానే సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి ఎన్నో అద్భుతమైన సినిమాలు తెలుగులో చేసింది. కేవలం తెలుగులో మాత్రమే కాకుండా బాలీవుడ్ లో కూడా ఆమె సినిమాలు మంచి సక్సెస్ సాధించాయి. ఆ తర్వాత బోని కపూర్ ను పెళ్లి చేసుకుంది శ్రీదేవి. శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ కూడా ఇప్పుడు సినిమాల్లో నటిస్తున్నారు. జాన్వి కపూర్ హిందీ లో కొన్ని సినిమాలు చేశారు. అవి ఊహించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసినా కూడా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే తెలుగులో ఎన్టీఆర్ సరసన నటించిన దేవర సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయింది. దేవర సినిమా సక్సెస్ అయ్యింది అటువంటి దాంట్లో ఎటువంటి సందేహం లేదు. కానీ జాన్వి కపూర్ కి రావాల్సినంత పేరు రాలేదు. ప్రస్తుతం రామ్ చరణ్ తేజ్ సరసన పెద్ది అనే సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. బుచ్చిబాబు దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. అయితే గతంలో జాన్వీ కపూర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో నా పాత్ర ప్రత్యేకంగా ఉంటుంది అని చెప్పారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత ఎంత ప్రత్యేకమో తెలుస్తుంది. జాన్వి కపూర్ కి సపరేట్ ఫ్యాన్ బేస్ పెద్ది సినిమా తీసుకొస్తుందా అంటే అది డౌటే, ఎందుకంటే మరోవైపు చరణ్ క్యారెక్టరైజేషన్ అదిరిపోయింది. అయితే ఎవరైనా కూడా తండ్రిని మించిన తనయుడు అని అనిపించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. కొంతమేరకు మెగాస్టార్ చిరంజీవి పేరును నిలబెట్టారు రామ్ చరణ్.




## టాప్ స్టార్స్.. టాలీవుడ్ లో ఫెయిల్యూర్స్..



ఇండస్ట్రీకి ఎక్కువ శాతం మంది ఎంట్రీ ఇచ్చేదే సరైన గుర్తింపు కోసం. డబ్బులు వచ్చే పనులు ఎన్ని ఉన్నా కూడా ఇండస్ట్రీ వైపు ఆసక్తి చూపుతున్నారు అంటే ఖచ్చితంగా ఫేమ్ గురించి ఆలోచిస్తున్నారు అని ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అలానే యాక్టింగ్ మీద విపరీతమైన ప్యాషన్ తో కూడా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చే వాళ్ళు ఉన్నారు. అయితే వాళ్లలో కొంతమంది సక్సెస్ అవుతారు. ఇంకొంతమంది సక్సెస్ కోసం ట్రై చేస్తూనే ఉంటారు. కేవలం ఒక లాంగ్వేజ్ లోనే సినిమాలు చేయడం కాకుండా మిగతా లాంగ్వేజ్ లో కూడా రాణించిన హీరోయిన్లు ఉన్నారు.అలా తెలుగులో ' ఈ రోజుల్లో' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఆనంది. ఆ తరువాత తమిళ్ సినిమాల్లోనే మంచి గుర్తింపు సాధించుకుంది. వెట్రి మారన్, మారి సెల్వరాజ్ వంటి దర్శకుల తో కూడా పనిచేసింది తెలుగు హీరోయిన్ ఆనంది. అలానే చాలామంది బాలీవుడ్ ఇండస్ట్రీలో పరిచయం అవుతూ తెలుగులో తమను తాము ప్రూవ్ చేసుకోవాలి అనే ఉద్దేశంతో తెలుగు సినిమాలు కూడా చేస్తారు.కానీ అన్నిసార్లు అది వర్కౌట్ కాదు. బాలీవుడ్ లో కంగనా రనౌత్ కు ఏ రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అయితే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగులో కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా తెలుగులో అప్పుడు ఊహించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అందుకనే తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ఎక్కువగా నిలబడలేకపోయారు కంగనా. ఇక ప్రస్తుతం మాత్రం ఏ లాంగ్వేజ్ లో సినిమా చేసినా అన్ని భాషలకి రీచ్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఎన్నో అద్భుతమైన సినిమాలతో విపరీతమైన గుర్తింపు సాధించుకున్న బిపాసా బసు. జయంత్ సి దర్శకత్వంలో వచ్చిన టక్కరి దొంగ సినిమాలో మహేష్ బాబు సరసన కనిపించింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఆ సినిమా ఊహించిన సక్సెస్ సాధించలేకపోయింది. మల్లీశ్వరి సినిమాలో వెంకటేష్ సరసన కత్రినా కైఫ్ నటించారు. బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా మంచి సక్సెస్ కూడా సాధించింది. కానీ ఆ తర్వాత తెలుగులో అల్లరి పిడుగు సినిమా చేసింది కానీ డిజాస్టర్ గా నిలిచింది. దీంతో ఆమె మళ్ళీ తెలుగులో సినిమాలు చేయలేదు కత్రినా. బాలీవుడ్ లో మంచి గుర్తింపు సాధించుకుంది స్నేహ ఉల్లాల్. తెలుగులో కరుణాకర్ దర్శకత్వంలో వచ్చిన ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఆ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద సక్సెస్ అయింది ఆ తర్వాత వచ్చిన సినిమాలేవి పెద్దగా ఆకట్టుకోలేదు. బాలీవుడ్ లో గుర్తింపు తెచ్చుకొని తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ప్రస్తుతం సినిమాలు చేస్తుంది నిధి అగర్వాల్. ఇస్మార్ట్ శంకర్ సినిమా మినహాయిస్తే తెలుగులో ఈమెకు కూడా ఊహించిన రేంజ్ లో సక్సెస్ రాలేదు. ప్రస్తుతం రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందో వేచి చూడాలి. సోనాక్షి సిన్హా గురించి ప్రత్యేకించి పరిచయాలు అవసరం లేదు. కాస్ట్యూమ్ డిజైనర్ గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె దబాంగ్ సినిమాతో విపరీతమైన గుర్తింపు సాధించుకుంది. ఇదే సినిమాను తెలుగులో గబ్బర్ సింగ్ పేరుతో కూడా రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. అయితే సోనాక్షి జటాధర సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఈ సినిమా కంప్లీట్ డిజాస్టర్ గా మారిపోయింది. నవంబర్ 7న విడుదలైన ఈ సినిమా గురించి ఎక్కడా కూడా పాజిటివ్ టాక్ వినిపించడం లేదు. ఇక మళ్లీ తెలుగులో మరోసారి తను ప్రయత్నిస్తుందా, లేకపోతే వదిలేస్తుందా అనేది చూడాలి.

## రజనీ - కమల్.. మరోసారి హారరా? ఆరుణాచాలమా?



ఇండియన్ సినిమా ఫ్యాన్స్ దశాబ్దాలుగా వెయిట్ చేస్తున్న ఒక మూమెంట్ ఇది. ఇండస్ట్రీని ఏలిన ఇద్దరు లెజెండ్స్.. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్.. మళ్లీ ఒకే సినిమా కోసం చేతులు కలిపారు. అయితే, ఫ్యాన్స్ ఊహించినట్టుగా ఇద్దరూ స్క్రీన్ షేర్ చేసుకోవడం లేదు, దానికి మించిన ఒక మైండ్ బ్లోయింగ్ ట్విస్ట్తో ఈ అనౌన్స్మెంట్ వచ్చింది. రజనీకాంత్ హీరోగా, కమల్ హాసన్ ప్రొడ్యూసర్గా సినిమా రాబోతోంది. ఈ హిస్టారిక్ కొలాబరేషన్ను అఫీషియల్గా అనౌన్స్ చేస్తూ, కమల్ హాసన్ ప్రొడక్షన్ బ్యానర్ 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' (RKFI) ఒక స్పెషల్ వీడియోను డ్రాప్ చేసింది. "తలైవర్ 173" వర్కింగ్ టైటిల్తో వస్తున్న ఈ ప్రాజెక్ట్ అనౌన్స్మెంట్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ వీడియోలో రజనీకాంత్, కమల్ హాసన్, డైరెక్టర్ సుందర్ సి. ముగ్గురూ 'రాజ్ కమల్' ఆఫీస్లో చాలా హ్యాపీగా కనిపించారు. ఈ కాంబోలో మూడో పేరు కూడా ఫ్యాన్స్కు పూనకాలు తెప్పిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్కు డైరెక్టర్ సుందర్ సి. ఫిక్స్ అయ్యారు. రజనీకాంత్, సుందర్ సి. కాంబినేషన్ అంటే ఫ్యాన్స్కు 'అరుణాచలం' లాంటి ఆల్-టైమ్ క్లాసిక్ ఎంటర్టైనర్ గుర్తొస్తుంది. సుమారు 28 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ కలుస్తుండటంతో, రజనీ మార్క్ కామెడీ టైమింగ్, స్టైల్ను సుందర్ సి. ఏ రేంజ్లో చూపిస్తాడో అని ఫ్యాన్స్ ఈగర్గా వెయిట్ చేస్తున్నారు. అయితే సుందర్ ఇటీవల కాలంలో హారర్ కామెడీ కథలతోనే ఎక్కువగా క్లిక్కయ్యాడు. చంద్రకళ, కళావతి అంటూ ఒక సీరీస్ తో వరుసగా కమర్షియల్ హిట్స్ కొట్టాడు. అలాంటిది సూపర్ స్టార్ తో ఎలాంటి సినిమా చేస్తాడా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇక రజినీకాంత్ చంద్రముఖి తరువాత మళ్ళీ హారర్ కథలను టచ్ చేయలేదు. కాబట్టి అలాంటి కాన్సెప్ట్ టచ్ చేస్తే చూడాలని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇక "తమిళ సినిమాకు బ్లాక్ అండ్ వైట్ రోజుల నుంచి గోల్డెన్ ఎరా వరకు రెండు పిల్లర్స్లా నిలిచారు" అంటూ రాజ్ కమల్ ఫిల్మ్స్ వదిలిన ట్వీట్.. ఈ కాంబో రేంజ్ ఏంటో చెప్తోంది. ఒక లెజెండ్ (కమల్) తన సొంత బ్యానర్పై, మరో లెజెండ్ (రజనీ)తో సినిమా తీస్తుండటం ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇది ఫస్ట్ టైమ్. ఈ కలయికపై ఇద్దరు హీరోలు ఫుల్ ఎగ్జయిటింగ్గా ఉన్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ను 2027 పొంగల్ కానుకగా రెడ్ జెయింట్ మూవీస్ ద్వారా రిలీజ్ చేయనున్నట్లు అఫీషియల్గా ప్రకటించారు.

## స్టైలిష్ ఫోజులతో ఆకట్టుకుంటున్న రకుల్!

ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో తెలుగు ఆడియన్స్ హృదయాలను దోచుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బాలీవుడ్లో దేదే ప్యార్ దే 2 సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్లో జోరుగా పాల్గొంటున్న ఈమె అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్గా ఉంటూ పలు గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా వైట్ కలర్ లేటెస్ట్ ట్రెండీ అవుట్ ఫిట్ ధరించిన ఈమె అందులో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ వాటిని అభిమానులతో పంచుకుంది. కుర్చీలో కూర్చొని స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈమె మరొకవైపు అందాలు ఆరబోస్తూ తన అందంతో ప్రేక్షకులను మెప్పించింది. ఈ ఫోటోలను షేర్ చేస్తూ దేదే ప్యార్ దే 2 మూవీ ప్రమోషన్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ప్రస్తుతం రకుల్ షేర్ చేసిన ఈ ఫోటోలు



సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. రకుల్ నటిస్తున్న దేదే ప్యార్ దే 2 మూవీ విషయానికి వస్తే.. అజయ్ దేవగన్, రకుల్ ప్రీత్ సింగ్ 2019లో నటించిన దేదే ప్యార్ దే సినిమా సీక్వెల్ గా దేదే ప్యార్ దే 2 రాబోతోంది ఇటీవల ఈ ట్రైలర్ విడుదల అవ్వగా ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాని టీ సిరీస్, లవ్ ఫిలిమ్స్ సంయుక్తంగా నిర్మించాయి. అన్షుల్ శర్మ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్ మాధవన్ ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ కి తండ్రి పాత్రలో కనిపిస్తున్నారు. నవంబర్ 14వ తేదీన ఈ సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలోనే వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టిన చిత్ర బృందం అటు రకుల్ కూడా గ్లామర్ తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రముఖ తెలుగు చలనచిత్ర నటిగా పేరు సొంతం చేసుకున్న ఈమె.. తమిళ్, కన్నడ , హిందీ భాషలలో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఈమె ఒక పంజాబీ కుటుంబంలో జన్మించినప్పటికీ.. తెలుగు ప్రేక్షకులు ఈమెను ఓన్ చేసుకోవడంతో ఇక్కడే సినిమాలు చేస్తూ కొంతకాలం హైదరాబాదులో కూడా నివసించింది. ఇక్కడ అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కి వెళ్ళిపోయిన ఈమె.. అక్కడే ప్రముఖ నటుడు , నిర్మాత అయిన జాకీ భగ్నానీతో ఏడు అడుగులు వేసింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తోందని చెప్పవచ్చు. మరి ఈసారైనా ఈ చిత్రంతో రకుల్ కి సక్సెస్ లభిస్తుందో లేదో చూడాలి.

## గర్ల్ ఫ్రెండ్.. రష్మిక అంత తక్కువ తీసుకుందా?

స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం నార్త్ టు సౌత్ వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా తెలుగుతోపాటు హిందీలో భారీ విజయాలు అందుకుంటున్న రష్మిక.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. రీసెంట్ గా థామా మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ ను అందుకున్నారు. తాజాగా ది గర్ల్ ఫ్రెండ్ మూవీతో థియేటర్స్ లోకి వచ్చిన అమ్మడు.. తన యాక్టింగ్ తో అందరినీ అలరిస్తున్నారు. విమర్శకుల నుంచి ప్రశంసలు కూడా అందుకుంటున్నారు. ముఖ్యంగా సినిమాలోని ప్రతీ ఫ్రేమ్ లో రష్మిక తన నటనతో ఫిదా చేశారని అంతా కొనియాడుతున్నారు. అదే సమయంలో ఇప్పుడు ఆమె పారితోషికం కోసం డిస్కస్ చేసుకుంటున్నారు. ఎందుకంటే స్టార్ హీరోయిన్ గా ఇండస్ట్రీని ఏలుతున్న రష్మిక.. ఇప్పుడు రెమ్యునరేషన్ ను కూడా భారీగా తీసుకుంటున్నారు. రూ.5- రూ.10 కోట్ల రేంజ్ లో అందుకుంటున్నట్లు తెలుస్తోంది. అలా ది గర్ల్ ఫ్రెండ్ సినిమాకు కూడా రష్మికకు పెద్ద



ఎత్తున డబ్బులు అందుకుని ఉంటారని కొందరు నెటిజన్లు అంచనా వేశారు. కానీ అది నిజం కాదని సమాచారం. గర్ల్ ఫ్రెండ్ మూవీ కథ నచ్చి రెమ్యునరేషన్ ఏమి వద్దని.. సినిమా చేశాక చూసుకుందామని రష్మిక షూటింగ్ కు ముందే మేకర్స్ కు చెప్పారట. ఆ విషయాన్ని మేకర్స్ ప్రమోషన్స్ టైమ్ లోనే వెల్లడించారు. కానీ పారితోషికం ఇవ్వడం తమ బాధ్యత అని తెలిపారు. ఆమెకు తాము డబుల్ రెమ్యునరేషన్ ఇస్తామని కూడా చెప్పారు. అయితే ఇప్పుడు రష్మిక తనకు రూ.3 కోట్ల రెమ్యునరేషన్ చాలు అని చెప్పినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. సినిమా కోసం 50 రోజులకు పైగా కేటాయించినప్పటికీ అంత మొత్తం సరిపోతుందని అన్నట్లు తెలుస్తోంది. లేడీ ఓరియెంటెడ్ మూవీ స్టోరీలపై ఉన్న మక్కువ కారణంగా తక్కువ పారితోషికం తీసుకున్నట్లు టాలీవుడ్ ఇండస్ట్రీలో వినికిడి. ఏదేమైనా రష్మిక తక్కువ రెమ్యూనరేషన్ తీసుకున్నారని చెప్పాలి. ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న ఆమె.. తెలుగు సినిమాలకు రూ.5-6 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నట్లు టాక్. బాలీవుడ్ చిత్రాలకు మాత్రం రూ.8-10 కోట్ల వరకు రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కానీ ఇప్పుడు ది గర్ల్ ఫ్రెండ్ సినిమాకు గాను.. తెలుగు మూవీస్ కు తీసుకునే మొత్తంలో సగం మాత్రమే అందుకున్నట్లు ఉన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY MOHAMMED IMRAN, PRINTED AT RIMSHA PRINTERS & WEB OFFSET PRINTING PRESS, Alugunur (V), Timmapur(M),DIST. KARIMNAGAR. TELANGANA.
PUBLISHED FROM H.NO. 10-2-324/B, VIDHYANAGAR, KARIMNAGAR - 505001. EDITOR : MOHAMMED IMRAN, RNI. NO. TELTEL/2006/16536